epaper.vaartha.com
WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
7-2-2023 మంగళవారం
సంపుటి : 29 సంచిక : 7,
పేజీలు : 10+4 వెల : 6.50
మహబూబ్‌నగర్
: fb.com/vaartha
PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM



# సంక్షేమ పద్దు

## పట్టణ, గ్రామ ప్రాంతాలకు సమప్రాధాన్యం



**శాఖలవారీగా కేటాయింపులు** (రూ.కోట్లలో)

| | |
|---|---|
| వ్యవసాయశాఖ | రూ.26,831 |
| అయిల్ ఫాం సాగు | రూ.1,000 |
| నీటి పారుదల శాఖ | రూ.26,885 |
| విద్యుత్ శాఖ | రూ.12,727 |
| ప్రజాపంపిణీ కోసం | రూ.3117 |
| ఆసరా పెన్షన్లు | రూ.12000 |
| దళిత బంధు | రూ.17,700 |
| గిరిజన సంక్షేమం | రూ.15,233 |
| బిసి సంక్షేమం | రూ.6229 |
| కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ | రూ.3210 |
| మహిళా శిశు సంక్షేమం | రూ.2131 |
| మైనార్టీల కోసం | రూ.2200 |
| హరితహారం | రూ.1471 |
| విద్యాశాఖ | రూ.19093 |
| వైద్య ఆరోగ్యశాఖ | రూ.12,161 |
| పంచాయతీరాజ్ | రూ.31,426 |
| పురపాలక శాఖ | రూ.11,372 |

### సంక్షోభాల మధ్యలో సంపూర్ణ ఆర్థిక శక్తిగా తెలంగాణ

కీలక రంగాలకు కేటాయింపులు పెంచుతూ 23-24 బడ్జెట్ సమర్పించిన ఆర్థిక మంత్రి హారీష్‌రావు

## మొత్తం బడ్జెట్ రూ. 2,90,396 కోట్లు

**రెవెన్యూ వ్యయం రూ.2,11,685 కోట్లు, మూలధన వ్యయం రూ.35,525 కోట్లు**

**ఏప్రిల్ నుంచి కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, సెర్ప్ ఉద్యోగులకు పేస్కేలు సవరణ**

పేదలకు సొంత స్థలంలో ఇళ్లనిర్మాణం కోసం రూ.3లక్షల సాయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి6:** తెలంగాణ ప్రభుత్వం ఈ సారి భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. శాసనసభలో రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి హారీష్‌రావు సోమవారం ఉదయం 10-30 గంటలకు ప్రవేశపెట్టారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబధించి రూ.2,90,396 కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా, మూలధన వ్యయం రూ. 2,11, 685కోట్లు, పెట్టుబడి వ్యయం రూ.37,525 కోట్లను ప్రతిపాదిస్తున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. ≫2

### కేంద్రం ఆంక్షలు విధిస్తున్నా ముందుకే

-ఆర్థికమంత్రి హారీష్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి6:** ఒక వైపు రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుంటే, కేంద్ర ప్రభుత్వం అడ్డంకుల మీద అడ్డంకులు సృష్టిస్తున్నదని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హారీశ్‌రావు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఫెడరల్ స్పూర్తికి విరుద్ధంగా ≫7



### టర్కీ, సిరియాలో 2000 మందిపైనే మృతి

# భూ విలయం

రోజంతా భూకంపాలే.. వణికిపోతున్న ప్రజలు

రెండువేలుపైగా ఇళ్లు నేలమట్టం


రిక్టర్‌స్కేలుపై 7.8గా నమోదు

ఏ క్షణంలో ఏభవనం కూలుతుందోనని

కాలి సత్తువ కొద్దీ పరిగెడుతున్న ప్రజలు

**అంకారా, ఫిబ్రవరి 6:** టర్కీతోపాటు సిరియాలో ప్రకృతి బీభత్సం సృష్టించింది. సోమవారం తెల్లవారుజామున భారీ భూకంపం సంభవించి పలు నగరాల్లో వందలాది భవనాలు కుప్పకూలాయి. ఈ విలయం కారణంగా రెండు దేశాల్లో ఇప్పటి వరకు కనీసం 2300 మంది మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. వరుసగా సంభవించిన భారీ ప్రకంపనలతో మరికొన్ని వేలమంది గాయపడ్డారు. స్థానిక కాలమానం ప్రకారం సోమవారం తెల్లవారుజామున 4.17 గంటలకు ఈ ≫2

# సిబిఐకి పచ్చజెండా



### ఎమ్మెల్యేల ఎర కేసులో సర్కార్‌కు ఎదురు దెబ్బ

### సింగిల్ బెంచ్ తీర్పును సమర్థించిన హైకోర్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎంఎల్‌ఎల కొనుగోలు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు విచారణను సిబిఐకి ఇ స్తూ హైకోర్టు సింగిల్ బెంచ్ గతంలో ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ సోమవారం నాడు సమర్థించింది. ఈ విషయంలో సర్కారు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు డి స్మిస్ చేసింది. ఇదే సమయంలో ఈ కేసులో తాము సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామని, అప్పటి వరకు తీర్పును సస్పెన్స్‌లో వుంచమని అడ్వకేట్ జనరల్ కోరగా దీనినికూడా సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. దీంతో ఫాం హౌస్ కుట్ర కేసుగా పిలవబడుతున్న ఎంఎల్‌ఎలకు ఎర కేసును సిబిఐ విచారించేందుకు మార్గం సుగమమయి య్యింది. హైకోర్టు ఆదేశాలతో ఒకటి రెండు రోజుల్లో ఈ కేసును హైదరాబాద్ సిబిఐ విభాగం విచారణ చేబట్టే వీలుంది. రాష్ట్రంలో ఫాం హౌస్ కుట్ర కేసుగా పిలువబడుతున్న ఎంఎల్‌ఎల కొనుగోలు కేసు నాలుగు నెలలుగా అనేక మలుపులు తిరిగి చివరకు సిబిఐ అధికారుల వద్దకు చేరిం ది. గత ఏడాది అక్టోబర్ 26వ తేదీన శివార్లలోని మొయినాబాద్‌లో గల తాండూరు ఎంఎల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్‌లో ఈ కుట్ర కేసు వెలుగు చూడడం వి దితమే. ఈ సందర్భంగా అధికార పార్టీ ఎంఎల్‌ఎలను కొనుగోలు చేసేందుకు రోహిత్ రెడ్డితో బేరసారాలు ఆడిన రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్ అనే వ్యక్తులు రెడ్‌హ్యాండ్‌గా దొరికిపోగా వీరిని మొయినాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. వీరు దాదాపు రెండు నెలల పాటు చంచల్‌గూడ జైల్లో వు న్న తరువాత బెయిలుపై విడుదలయ్యారు. ఇందులో రామచంద్ర భారతి, నందకుమార్‌లపై మరో నాలుగు కేసులు కూడా నమోదవడంతో వీరిని రెండవసారి అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఈ కేసును మరింత లోతుగా విచారించేందుకు సర్కారు సిటీ కొత్వాల్ ఆనంద్ నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటు చేయగా ఇందులో కొందరు ఐ పిఎస్, ఇంకొందరు నాన్ ఐపిఎస్ అధికారులు వున్నారు. దీని తరువాత సిట్ అధికారులు ఈ కేసు విచారణలో భాగంగా రామచంద్ర భారతి, సింహయాజులు, నంద కుమార్‌ల సెల్‌ఫోన్‌లలోని నంబర్ల ఆధారంగా బిజెపి సీనియర్ నాయకుడు బిఎల్ సంతోష్, కేరళకు చెందిన జగ్గుస్వామి, తుషార్‌తో పాటు మరికొందరికి నోటీసులు జా రీ చేసి విచారణకు పిలిచారు. ఇందులో హైదరాబాద్‌కు చెందిన న్యాయవాదులు శ్రీనివాస్, ప్రతాప్ గౌడ్, నందకుమార్ సతీమణి సహా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఒకరు ≫2

## 1200 ఎకరాల్లో ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీలు

### మొబిలిటీ వ్యాలీ నమూనా బిల్డింగ్‌ను ప్రారంభించిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి6:** యంగెస్ట్ సేట్ ఇన్ ఇండియాగా తెలంగాణ అభివృద్ధి చెందుతోందని ఐటి,పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. సోమవారం హెచ్‌ఐసిసిలో మొబిలిటీ నెక్ట్స్ హైదరాబాద్ సమ్మిట్ 2023 కార్యక్రమంలో పాల్గొన్న కెటిఆర్.మంత్రి నిరంజన్‌రెడ్డి, డెలిగేట్స్‌తో కలిసి ఈ మొబిలిటీ వ్యాలీ నమూనా బిల్డింగ్‌ను ప్రారంభించారు. ఈ ఈవెంట్‌లో ఎంపీ రంజిత్‌రెడ్డి,ఐటీ పరిశ్రమల ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్ పాల్గొన్నారు. ఇండియాలోన బెస్ట్ సిటీ అయిన హైదరాబాద్‌లో ఈ మొబిలిటీ వీక్ ఈవెంట్ జరగడం సంతోషమని మంత్రి కెటిఆర్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్ వేదికగా ఈ ఈ-మొబిలిటీ వీక్ ఘనంగా ప్రారంభమైందని చెప్పారు.దేశంలో మొదటి ≫6



మేడారంలో సోమవారం పాదయాత్ర ప్రారంభించిన పిసిసి చీఫ్ రేవంత్

## కుటుంబ పాలనలో అంతా దోపిడీయే

### బూటకపు వాగ్దానాలతో పబ్బంగడుపుతున్న కెసిఆర్

### మేడారంలో పాదయాత్ర ప్రారంభించిన రేవంత్

**తాడ్వాయి, ప్రభాతవార్త:** కేసిఆర్ పాలనను తరిమికొట్టేది ప్రజలేనని, ఆ సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ ఛీఫ్ రేవంత్‌రెడ్డి అన్నారు. పాదయాత్రలో భాగంగా తాడ్వాయి నుండి మేడారం సందర్శించారు. తాడ్వాయిలో మేడారం అర్చి గేటు దగ్గర సర్పంచ్ ఇర్ప సునీల్‌దొర, సీనియర్ నాయకుడు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో పూలమాల ఇచ్చి ఘనస్వాగతం పలికారు. కామారం ≫6





సోమవారం అసెంబ్లీలో సిఎ కెసిఆర్ ఆశీర్వాదం తీసుకుంటున్న మంత్రి హరీష్



స్పీకర్ పోచారంతో మంత్రులు హరీష్, నిరంజన్‌రెడ్డి తదితరులు

# సంక్షేమ పద్దు

>> ప్రగతిశీల రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి చెందుతోందని, తెలంగాణ ఆచరిస్తుంది. దేశం అనుసరిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ఆర్థిక మాంద్యం, కరోనా వంటి సంక్షోభాలు ఎదురైనప్పటకీ తట్టుకుని తెలంగాణ బలీయమైన ఆర్థిక శక్తిగా నిలబడగలిగిందని అన్నారు. సంక్షోభ సమాయాలలోనూ సమర్ధవంతమైన ఆర్థిక నిర్వహణ చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను భారీ ఎత్తున నిరాటకంగా అమలు చేయగలగటం తెలంగాణ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమైందన్నారు. రాష్ట్రంలోని అన్ని సామాజికవర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు సమప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివృద్ధిని సాధిస్తూ ముందకు సాగుతున్నామన్నారు. అప్రతిహతంగా కొనసాగుతున్న తెలంగాణ ప్రగతి ప్రస్థానంలో భాగంగా ఈ వార్షిక బడ్జెట్ అన్నారు. కొత్తగా నియమించబడే ఉద్యోగుల జీతభత్యాల కోసం ఈ బడ్జెట్‌లో వెయ్యి కోట్లు అదనంగా ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్ నెల నుంచి కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసుల క్రమబద్ధీకరణ, సెర్ప్ ఉద్యోగుల సేస్కేల్ సవరణ చేయబోతున్నట్లు తెలిపారు.

తెలంగాణ ఏర్పడే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉండేదని, రాష్ట్ర ఏర్పాటుకు ముందు రెండేళ్లలో జిఎస్‌డిపి వార్షిక వృద్ధి రేటు 12శాతమేనన్నారు. ఇది జాతీయ వృద్ధి రేటు 13.4శాతం కంటే తక్కువ అన్నారు. రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ పటుతరమైన ఆర్థిక క్రమశిక్షనతో, పటిష్టమైన కార్యాచరణ చేపట్టడం వల్ల జిఎస్‌డిపి క్రమేణా పెరుగుతూ వచ్చిందని, ప్రభుత్వ ఆదాయాన్ని అత్యధికంగా పెట్టుబడి వ్యయానికి వినియోగించడం, అభివృద్ధికి, సంక్షేమానికి సమ ప్రాధాన్యతమివ్వడంతో సమ్మిళిత అభివృద్ధి సాకారమవుతుందన్నారు. ఈ అభివృద్ధి మోడల్ గురించి ఊరువాడ, ప్రతి రాష్ట్రంలోనూ విశేషంగా చర్చ జరుగుతుందన్నారు. తెలంగాణ మోడల్ అభివృద్ధి యావత్ దేశంలోనూ రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

2014-11 నుంచి 2019-20 వరకు రాష్ట్ర వార్షిక జిఎస్‌డిపి వృద్ధి రేటు 13.2శాతానికి పెరిగిందన్నారు. ఇదే సమయంలో దేశ జిడిపి 10.2శాతానికి తగ్గిందన్నారు. కరోనా సంక్షోభ సమయంలో కూడా తెలంగాణ ఆర్థిక వ్యవస్థ అనతి కాలంలోనే బయటపడి, సుస్థిరంగా ముందుకు సాగుతుందన్నారు. 2017-18నుంచి 2021-2022 సంవత్సరాల మద్య దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ అత్యధిక తలసరి ఆదాయ వృద్ధి రేటు 11.8శాతం నమోదు చేసి రికార్డు సృష్టించిందని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ప్రతి సంత్సరం రాష్ట్ర జిఎస్‌డిపిపి వృద్ధి రేటు, దేశ వృద్ధి రేటు కంటే ఎక్కువ నమోదు అవుతుందన్నారు. 2014-15లో దేశ జిడిపిలో రాష్ట్ర వాటా 4.1శాతం ఉండగా, 2020-21 నాటికి 4.9శాతానికి పెరిగిందన్నారు. దేశ జనాభాలో కేవలం 2.9శాతం మాత్రమే తెలంగాణలో ఉండగా, జిడిపిలో మాత్రం 4.9శాతం కావడం గమనార్హం. 18 రాష్ట్రాలతో పోలిస్తే, తెలంగాణ మెరుగైన వృద్ధి రేటు సాధిస్తుంది. 2015-16 నుంచి 2021-22 వరకు 12.6శాతం జిఎస్‌డిపి సగటు వార్షిక వృద్ధి రేటుతో తెలంగాణ మూడవ స్థానంలో ఉందన్నారు.



అసెంబ్లీలో మంత్రి కెటిఆర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రధాన రంగాల్లోనూ, ఉప రంగాల్లోనూ గణనీయమైన వృద్ధి రేటు సాధిస్తున్నదని తెలిపారు. ఉదాహరణకు వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో వచ్చిన అభివృద్ధితో మత్స్య సంపద, పశు సంపద భారీగా పెరిగిందన్నారు. చేపల ఉత్పత్తి ప్రతికూల వృద్ధిరేటు నుంచి రెండంకెల వృద్ధిరేటుకు చేరుకుందన్నారు. ఇది రాష్ట్రం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టుల వల్ల సాధ్యమైందన్నారు. ఇదే విధంగా ద్వితీయ, తృతీయ రంగంలోని ఐటీ, వాణిజ్యం, విద్యుత్, రవాణా, హోటళ్లు తదితర సేవా రంగాల్లో అధిక వృద్ధిరేటు నమోదువుతున్నదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఏర్పడినా, దాని ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై అంతగా లేదన్నారు. రాష్ట్రంలో వినియోగంతో పాటు, అన్ని రంగాల్లో పెట్టుబడులు పెరగడం వల్లనే ఇది సాధ్యమవుతుందన్నారు.

**తలసరి ఆదాయం**

రాష్ట్రం సాధించిన ఆర్థికాభివృద్ధికి మరో కొలమానం తలసరి ఆదాయం అన్నారు. 2013-14 సంవత్సరంలో 1,12,162 రూపాయలు ఉన్న తలసరి ఆదాయం 2022-23లో 3,17,115 రూపాయలకు ఉండవచ్చునని అంచనా అన్నారు. ఇది జాతీయ సగటు ఆదాయం రూ.1,70,620 కంటే 86శాతం ఎక్కువ. జాతీయ తలసరి ఆదాయం కన్నా, తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,46,495లు ఎక్కువగా ఉందన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రం సాధించిన అపూర్వమైన ప్రగతికి నిదర్శనమన్నారు. పేదలకు సొంత స్థలంలో ఇళ్ల నిర్మాణం కోసం రూ.3 లక్షల సాయం అందిస్తామన్నారు.

**వ్యవసాయ రంగం-రూ.26,831 కోట్లు**

నిలువెల్లా రైతు స్వభావాన్ని నింపుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రైతుల కళ్లలో దీనత్వం తొలిగి ధీరత్వం తొణికసలాడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు పదేండ్లలో వ్యవసాయానికి అప్పటి ప్రభుత్వ కేవలం రూ.7.994 కోట్ల నిధులు ఖర్చు చేయగా, రాష్ట్రం ఆవిర్భావించినప్పటి నుంచి 2023 జనవరి వరకు తెలంగాణ ప్రభుత్వం 1 లక్షా 91వేల 612 కోట్ల రూపాయలు, అంటే 20 రెట్లు నిధులు అధికంగా ఖర్చు చేసిందని వివరించారు. రైతన్నలకు చార్జీలు లేకుండా కరెంటును, పన్నులు లేకుండా సాగునీటిని అందిస్తున్న ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ అని, దేశ వ్యవసాయ వృద్ధి రేటు కంటే తెలంగాణ వ్యవసాయ వృద్ధి రేటు దాదాపు రెండు రెట్లు అధికంగా ఉందన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు బడ్జెట్‌లో రూ.1000 కోట్లు ప్రతిపాదించామని, మొత్తంగా వ్యవసాయ శాఖకు కొత్త బడ్జెట్‌లో రూ.26,831 కోట్లు ప్రతిపాదించినట్లు తెలిపారు.

**నీటిపారుదల రంగం-రూ.26,885 కోట్లు**

తెలంగాణ ప్రభుత్వం తదేక దీక్షతో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని జరిపిస్తున్నదని, కేంద్ర ప్రభుత్వం ఎలాంటి తోడ్పాటును అందించకపోగా సకాలంలో అనుమతులు ఇవ్వకుండా అడ్డంకులు సృష్టిస్తున్నదని పేర్కొన్నారు. ఎవరు కలిసి వచ్చినా రాకున్నా 1 కోటీ 25లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యాన్ని అతి త్వరలోనే చేరుకునేందుకు కృత నిశ్చయంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. నీటిపారుదల రంగానికి బడ్జెట్‌లో రూ.26.885 కోట్లు ప్రతిపాదించడమైందన్నారు.

**విద్యుత్ రంగం-రూ.12,727 కోట్లు**

తెలంగాణ ఆవిర్భవించిన నాడు రాష్ట్రంలో స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 7,778 మెగావాట్లు మాత్రమే, సిఎం కెసిఆర్ నేతృత్వంలో జరిగిన అద్భుతమైన కృషి వల్ల నేడు తెలంగాణ స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 18,453 మెగావాట్లకు పెరిగిందని వివరించారు. 2014-15లో తెలంగాణలో తలసరి విద్యుత్ వినియోగం 1356 యూనిట్లు మాత్రమే ఉండేదని, 2021-22 నాటికి అది 2,126 యూనిట్లకు పెరిగిందని తెలిపారు. తెలంగాణ తలసరి విద్యుత్ వినియోగం, జాతీయ తలసరి వినియోగం కన్నా 69శాతం ఎక్కువగా నమోదవడం గర్వకారణమన్నారు. విద్యుత్ శాఖకు ఈ బడ్జెట్‌లో రూ.12,727 కోట్లు ప్రతిపాదించినట్లు తెలిపారు.

**ప్రజాపంపిణీ వ్యవస్థ-రూ.3,117 కోట్లు**

పేదలకు రేషన్ బియ్యం పంపిణీపై గత ప్రభుత్వాలు విధించిన పరిమితులను ఎత్తివేసి కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి ఆరు కిలోల చొప్పున రేషన్ బియ్యం అందజేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 20,638 కోట్లు ఖర్చు చేసిందని, కరోనా సమయంలో కూడా4,072 కోట్లు ఖర్చు పెట్టి ప్రజలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసిందన్నారు. ఈ సంవత్సరం ప్రజా పంపిణీ వ్యవస్థకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.3117 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు.

**ఆసరా పింఛన్లు-రూ.12,000 కోట్లు**

గత బడ్జెట్‌లో చెప్పిన విధంగా 57 ఏళ్లు నిండిన వారికి పింఛన్ ఇస్తున్నామని, ఈ మేరకు 2022లో కొత్తగా 8,96,592 మందికి ఆసరా పింఛన్లు మంజూరు చేశామన్నారు. ఆసరా పింఛన్ల కోసం ఈ బడ్జెట్‌లో రూ.12,000 కోట్లు ప్రతిపాదించామన్నారు.

**దళితబంధు-రూ.17,700 కోట్లు**

చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి దళిత కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నదని తెలిపారు. దళిత సోదరులు వ్యాపార రంగంలోనూ ఎదగాలనే సంకల్పంతో ప్రభుత్వ లైసెన్సుల ద్వారా చేసుకునే లాభదాయక వ్యాపారాల్లో రిజర్వేషన్లను అమలు చేస్తున్నదని తెలిపారు. దళితబంధు పథకం కోసం ఈ బడ్జెట్‌లో రూ.17,700కోట్లు ప్రతిపాదించామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 1100 మందికి దళితబంధు ఇస్తామన్నారు.

**షెడ్యూల్ కులాల ప్రగతి నిధి-రూ.36,750 కోట్లు**

ఈసారి బడ్జెట్‌లో షెడ్యూల్ కులాల ప్రత్యేక ప్రగతి నిధి కింద రూ.36,750 కోట్లు ప్రతిపాదించామన్నారు. దళిత విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ కింద రూ. 20 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని ఇప్పటి వరకు 953 మందికి అందించామని తెలిపారు.

## వారం - వర్జ్యం

**7-2-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం

మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ

విదియ రా.02-55; మఖ సా.04-45

వర్జ్యం రా.01-26 ల 03-10

రా.కా. మ.3-00 ల 4-30 వ

యమగండం ఉ.9-00 ల 10-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ప్రయాణ సూచనలున్నాయి. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

**వృషభం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. కుటుంబంలో మనస్పర్థలుంటాయి.

**మిథునం:** చిరు వ్యాపారులకు సామాన్యం. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**కర్కాటకం:** అకారణంగా మానసిక వేదనకు లోనవుతారు. ధన లాభం.

**సింహం:** ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా. ప్రముఖులతో పరిచయం.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. శుభ వార్తలు వింటారు. కళాకారులకు సన్మానం.

**తుల:** ఆలోచనలు ఫలించే సూచనలున్నాయి. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు.

**వృశ్చికం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. దేశాంతర ప్రయాణ సూచన.

**ధనుస్సు:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యం.

**మకరం:** క్రీడాకారులకు సన్మానం. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**కుంభం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. ఆదాయానికి తగిన ఖర్చులు.

**మీనం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:06/02/23

| DAY - SINGAM SERIES Dr No:173 | DAY - KUIL SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.100000/- 348462 | 1st Prize Rs.100000/- 826249 |
| 2nd Prize Rs.7000/- 63082 | 2nd Prize Rs.7000/- 73427 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01283 28568 38177 42409 56778 | 13438 24064 54205 54429 59201 |
| 58364 75459 87009 87428 87511 | 61433 69128 77214 91314 98016 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1954 2530 2768 3388 3422 4134 5389 | 0111 0462 1074 1958 2317 5441 5668 |
| 5906 6380 8204 | 5986 6150 8399 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0096 0409 1068 3962 4103 5481 6043 | 0755 2134 2363 2453 3302 4490 7050 |
| 9213 9595 9738 | 7397 9378 9582 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0043 1216 2575 3921 5155 7068 9559 | 0015 1465 2991 4592 6009 7768 9035 |
| 0048 1253 2946 4336 5179 7192 9600 | 0163 1623 3027 4768 6069 7865 9075 |
| 0345 1407 2971 4390 5332 7251 9662 | 0236 1657 3294 5073 6122 8119 9275 |
| 0438 1428 2990 4412 5360 7282 9770 | 0386 1992 3305 5153 6176 8225 9330 |
| 0507 1528 3064 4437 5373 8142 9810 | 0410 2157 3372 5187 6359 8246 9597 |
| 0572 1681 3120 4488 5511 8202 9852 | 0739 2292 3463 5248 6401 8263 9750 |
| 0663 1950 3139 4524 5618 8291 9865 | 0747 2407 3654 5255 6435 8315 9760 |
| 0813 1967 3141 4564 5778 8506 9885 | 1069 2442 3662 5285 6507 8355 9796 |
| 0898 1993 3272 4606 5996 8737 9930 | 1071 2594 3720 5326 6650 8367 9836 |
| 0972 2020 3582 4806 6254 8812 9969 | 1091 2639 3762 5349 6860 8397 9944 |
| 0987 2299 3641 4924 6419 9010 | 1248 2780 3768 5446 6884 8498 |
| 1018 2372 3671 4934 6429 9039 | 1272 2785 3899 5455 6935 8600 |
| 1056 2386 3678 4999 6668 9053 | 1300 2822 4097 5579 6969 8752 |
| 1124 2506 3800 5003 6828 9084 | 1332 2832 4534 5726 7003 8945 |
| 1146 2547 3855 5146 6888 9347 | 1364 2891 4554 5967 7718 9018 |

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:06/02/23

| DAY - ROSA SERIES Dr No:173 | DAY - DEAR SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.100000/- 269126 | 1st Prize Rs.100000/- 472975 |
| 2nd Prize Rs.7000/- 96629 | 2nd Prize Rs.7000/- 48395 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03936 05133 08456 28196 31822 | 02065 18235 21841 29354 48777 |
| 50359 59027 75376 85647 93822 | 57299 59487 61000 68657 86937 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2106 3346 4320 5377 6118 6129 6210 | 1216 2295 3409 5386 5741 7461 7543 |
| 6610 7036 9916 | 8236 8289 9241 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1880 1981 2334 2441 3451 3584 5589 | 0015 0491 1360 1612 3419 5573 6469 |
| 6260 8877 9151 | 8209 9554 9667 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0089 1559 3010 5224 6614 8167 9123 | 0006 1796 3251 5235 6383 7529 8789 |
| 0128 1578 3199 5228 6670 8259 9159 | 0045 1845 3345 5287 6472 7587 8926 |
| 0332 1615 3271 5260 6765 8268 9196 | 0101 2057 3422 5351 6479 7691 9012 |
| 0343 1657 3358 5300 6834 8394 9201 | 0237 2072 3620 5391 6510 7761 9019 |
| 0438 1673 3576 5359 7262 8403 9293 | 0472 2123 3836 5438 6628 7785 9139 |
| 0468 1800 3688 5390 7306 8405 9544 | 0647 2166 3862 5646 6662 7879 9493 |
| 0622 2199 3923 5437 7388 8485 9568 | 0721 2429 3905 5707 6748 8239 9595 |
| 0654 2219 4167 5503 7596 8498 9718 | 1065 2447 4070 5853 6767 8280 9669 |
| 0748 2434 4365 5602 7668 8503 9912 | 1156 2555 4113 5862 6836 8343 9747 |
| 0925 2459 4466 5837 7857 8622 9919 | 1316 2723 4124 5864 7067 8389 9845 |
| 1110 2471 4547 5985 7878 8628 | 1371 2816 4197 6051 7225 8464 |
| 1164 2531 4937 6016 7952 8756 | 1482 2997 4213 6099 7281 8489 |
| 1274 2614 4992 6343 7999 8763 | 1621 3123 4433 6231 7313 8496 |
| 1493 2872 5021 6427 8075 8780 | 1663 3124 4630 6307 7330 8546 |
| 1533 2987 5122 6489 8097 8843 | 1752 3214 4753 6351 7359 8728 |

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:06/02/23

| DAY - THANGAM SERIES Dr No:173 | DAY - VAIRAM SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.100000/- 693764 | 1st Prize Rs.50000/- 571638 |
| 2nd Prize Rs.7000/- 94516 | 2nd Prize Rs.7000/- 10746 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14274 30548 31668 50535 51323 | 00619 29449 37154 48654 51867 |
| 67347 71418 89259 97427 97706 | 52333 60734 63862 68424 84607 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0703 1731 2495 3583 4344 4446 7228 | 1917 2036 2943 4973 5532 6179 7333 |
| 7575 8923 9788 | 8356 8701 9988 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0077 1234 4564 4909 5286 6563 8021 | 0673 0785 1398 2366 3938 4164 4824 |
| 8149 8211 8414 | 4907 5318 7561 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0037 1923 3029 4641 5747 7159 8722 | 0057 1687 3026 4644 6061 7459 9080 |
| 0188 1924 3077 4683 5763 7198 8818 | 0081 1700 3071 4705 6086 7657 9140 |
| 0252 2011 3100 4855 5783 7280 8894 | 0086 1828 3085 4763 6096 7663 9311 |
| 0294 2019 3228 4934 5914 7310 8896 | 0157 1883 3295 4783 6185 7785 9451 |
| 0297 2121 3244 4967 5985 7369 8975 | 0325 1936 3311 4835 6339 7807 9500 |
| 0375 2182 3720 4974 6012 7382 9500 | 0381 1987 3315 4848 6363 7873 9509 |
| 0569 2297 3786 4986 6093 7406 9514 | 0396 2051 3386 4865 6474 7876 9627 |
| 0605 2526 3891 5155 6235 7443 9723 | 0468 2096 3393 4880 6504 7894 9628 |
| 0694 2584 4018 5567 6249 7606 9727 | 0659 2208 3455 5229 6541 7956 9852 |
| 1140 2709 4188 5572 6378 7823 9918 | 0789 2279 3639 5252 6614 8003 9900 |
| 1199 2723 4254 5597 6472 7883 | 0883 2420 3869 5330 6648 8148 |
| 1241 2726 4377 5626 6544 8090 | 1087 2486 4076 5605 6957 8239 |
| 1348 2810 4386 5673 6566 8249 | 1120 2487 4180 5779 7069 8550 |
| 1519 2855 4561 5691 6668 8453 | 1219 2632 4407 5900 7110 8680 |
| 1528 2889 4569 5701 6918 8512 | 1572 2777 4478 6023 7278 8960 |

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:06/02/23

| DAY - NALLANERAM SERIES Dr No:173 | DAY - MANI SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.50000/- 384360 | 1st Prize Rs.50000/- 591875 |
| 2nd Prize Rs.7000/- 80745 | 2nd Prize Rs.7000/- 45965 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05415 27608 31833 60759 61334 | 02281 13843 17317 26885 29679 |
| 66061 83262 86479 92789 92877 | 30271 31299 51223 58674 89445 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0451 0465 2407 2702 3199 3672 4432 | 0076 0603 0855 0914 2019 3026 5154 |
| 5266 7752 9045 | 8180 8295 8961 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0123 0532 1039 3125 4730 6119 6728 | 1571 1799 2337 2779 3572 3821 3883 |
| 7250 8247 8379 | 4307 6230 9313 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0245 2055 3416 4347 6126 7792 9195 | 0026 1526 2810 4550 5786 7104 9105 |
| 0456 2345 3515 4460 6220 7808 9231 | 0111 1543 2832 4562 5820 7112 9135 |
| 0495 2507 3521 4786 6964 7886 9284 | 0178 1617 2875 4669 5849 7149 9140 |
| 0504 2526 3579 4807 6995 7998 9342 | 0353 1822 2938 4696 5853 7150 9187 |
| 0537 2561 3593 4855 7122 8114 9458 | 0426 1965 3040 4795 5891 7298 9193 |
| 0622 2653 3651 4860 7158 8125 9653 | 0575 2011 3304 4807 6137 7623 9392 |
| 0828 2692 3657 4994 7317 8148 9692 | 0648 2204 3453 4878 6245 7741 9632 |
| 0875 2849 3699 5148 7396 8234 9979 | 0718 2301 3621 5048 6256 7849 9649 |
| 0889 2976 3702 5483 7485 8444 9982 | 0751 2354 3702 5340 6577 8105 9657 |
| 0949 2985 3726 5520 7522 8477 9990 | 0917 2366 3733 5371 6618 8262 9967 |
| 0974 3006 3828 5688 7531 8505 | 0962 2466 4079 5467 6622 8303 |
| 1000 3074 3920 5691 7615 8659 | 0990 2472 4169 5572 6744 8890 |
| 1354 3097 4046 5959 7650 9015 | 1162 2489 4335 5625 6843 8932 |
| 1392 3126 4110 6024 7766 9051 | 1178 2534 4392 5691 6929 8940 |
| 2013 3338 4125 6103 7787 9132 | 1415 2583 4456 5716 6957 8974 |

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:06/02/23

| DAY - KUMARAN SERIES Dr No:173 | DAY - VISHNU SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.50000/- 833714 | 1st Prize Rs.50000/- 732609 |
| 2nd Prize Rs.7000/- 24991 | 2nd Prize Rs.7000/- 43201 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02479 09265 21857 36772 42084 | 10927 19348 29658 34152 59383 |
| 43445 50731 58932 78560 88561 | 68915 79573 82100 93783 97361 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1363 2525 3037 4211 5433 5692 5879 | 0551 1960 2106 3187 4356 5753 5846 |
| 6482 8214 8260 | 7337 7687 9335 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0805 3186 4105 4730 4962 6008 7307 | 1732 1835 2666 3113 3934 5451 5567 |
| 9790 9797 9859 | 6853 8190 8230 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0226 2669 4129 5682 6407 7481 8974 | 0047 1431 3272 4725 6575 7365 9366 |
| 0304 2680 4265 5744 6430 7710 9037 | 0111 1563 3296 4850 6583 7643 9406 |
| 0590 2692 4328 5863 6490 7731 9221 | 0145 1589 3298 4956 6643 7784 9533 |
| 0779 2919 4413 5886 6633 7792 9329 | 0209 1621 3486 5008 6811 8066 9581 |
| 0850 3159 4419 5937 6667 7871 9618 | 0236 1915 3511 5029 6858 8505 9698 |
| 1492 3216 4556 5939 6686 7938 9717 | 0269 2163 3530 5249 6903 8525 9722 |
| 1597 3282 4667 5997 6816 8269 9752 | 0274 2185 3676 5398 7064 8584 9788 |
| 1599 3371 4714 6065 6824 8288 9926 | 0281 2244 3729 5445 7085 8693 9813 |
| 1885 3503 4856 6107 6878 8404 9934 | 0662 2288 3869 5491 7089 8764 9816 |
| 2022 3587 4921 6150 6983 8512 9986 | 0678 2369 4091 5773 7158 8771 9918 |
| 2113 3709 5014 6174 7060 8632 | 0789 2474 4168 5962 7177 8948 |
| 2208 3720 5184 6226 7121 8653 | 0922 2525 4328 5990 7208 8949 |
| 2333 3864 5378 6305 7268 8665 | 0940 2915 4406 6223 7242 8962 |
| 2516 3867 5609 6336 7420 8742 | 0976 2970 4475 6299 7319 8970 |
| 2640 3954 5660 6359 7428 8753 | 1239 3148 4545 6532 7330 9045 |

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:06/02/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:173 | DAY - LION SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.50000/- 347812 | 1st Prize Rs.50000/- 513943 |
| 2nd Prize Rs.7000/- 69412 | 2nd Prize Rs.7000/- 68826 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14114 25236 36438 47313 58536 | 13719 24684 35527 46141 57160 |
| 69630 71137 71730 82917 93927 | 68468 79535 79723 81577 92340 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0316 0700 0788 2454 3586 6173 6250 | 0122 2986 3370 4290 4531 5432 6968 |
| 8760 9111 9233 | 6979 7334 8087 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0030 0798 1108 1198 2231 3068 4043 | 2272 2706 5824 6220 6500 6548 7130 |
| 5505 5942 9735 | 7279 9104 9179 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0089 1677 3342 5175 6287 7622 9345 | 0071 1644 2886 4543 6211 7798 8863 |
| 0126 1973 3421 5736 6646 7671 9453 | 0104 1846 2974 4784 6320 7944 9325 |
| 0230 1988 3466 5792 6674 7686 9476 | 0117 1908 3013 4906 6370 7957 9403 |
| 0268 2124 3481 5840 6756 7743 9539 | 0273 1962 3087 4936 6411 8243 9431 |
| 0344 2161 3492 5845 6915 7841 9617 | 0387 2003 3145 5020 6475 8291 9472 |
| 0415 2162 3498 5937 6946 8091 9657 | 0433 2128 3378 5087 6502 8380 9598 |
| 0506 2277 3611 5955 7008 8134 9727 | 0437 2136 3592 5145 6743 8442 9662 |
| 0670 2407 3949 6003 7143 8253 9775 | 0526 2150 3650 5223 6770 8461 9851 |
| 0838 2550 3985 6018 7153 8633 9821 | 0847 2345 3732 5266 6865 8469 9923 |
| 0983 2613 4443 6029 7226 8929 9887 | 0926 2419 3870 5597 6929 8488 9937 |
| 0987 2640 4610 6038 7359 9096 | 1047 2432 3886 5920 6983 8501 |
| 1022 2665 4741 6103 7383 9105 | 1123 2474 3931 5952 7173 8581 |
| 1025 3021 4913 6109 7422 9181 | 1156 2671 3977 6042 7249 8699 |
| 1082 3100 4914 6159 7455 9267 | 1470 2773 4087 6131 7305 8711 |
| 1259 3193 5071 6241 7599 9333 | 1637 2825 4466 6176 7495 8755 |



సోమవారం టర్కీలో క్షతగాత్రులను తరలిస్తున్న దృశ్యం



శిథిలాల కింద చిక్కుకున్న ప్రజలు

# భూ విలయం

>> భూకంపం సంభవించింది. భూకంప లేఃనిపై దీని తీవ్రత 7.8గా నమోదైనట్లు యుఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. టర్కీలోని గాజియాన్‌తెప్ ప్రాంతానికి 33 కిలోమీటర్ల దూరంలో 18 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. భూకంపం సంభవించిన పావుగంట తర్వాత 6.7 తీవ్రతతో మరోసారి శక్తిమంతమైన ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత కూడా దాదాపు 20 సార్లు భూమి కంపించినట్లు తెలిపారు.

తెల్లవారుజామున ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఈ విలయం చోటు చేసుకోవడంతో మృతుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఇప్పటివరకు టర్కీలో 1500 మందికిపైగా మృతి చెందగా, మరో 8500 మందికి పైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. టర్కీలో కనీసం 3000 భవనాలు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయినట్లు తెలిపారు. ఇక సిరియాలోని ప్రభుత్వ అధీన ప్రాంతాలతోపాటు రెబల్స్ అధీనంలో ఉన్న ప్రాంతాల్లో కలిపి మొత్తం 810 మరణాలు సంభవించినట్లు ఆ దేశ అధికారులు వెల్లడించారు. మరికొన్ని వందలమంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నది.

టర్కీలోని మొత్తం 10 ప్రావిన్సుల్లో భూకంపం విలయం సృష్టించింది. మలట్యా, ఉర్ఫా, ఒస్మానియో, దియర్‌బకీర్ ప్రాంతాల్లో భూకంప ప్రభావం అధికంగా ఉంది. సిరియాలోని అలెప్పో, హమా, లటాకియాలో అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇళ్లు నేలమట్టమైన ఫోటోలు భూకంప తీవ్రతను తెలియచేస్తున్నాయి. టర్కీలోని దియర్‌బకీర్ ప్రాంతంలో ఓ భవనం పేకమేడలా కుప్పకూలిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక హతయ్ ప్రాంతంలో భూకంప తీవ్రతకు సహజవాయువు గ్యాస్ పైప్‌లైన్ పేలడంతో భారీగా మంటలు చెలరేగాయి. టర్కీలో తరచూ భూకంపాలు సంభవిస్తుంటాయి. 2020 జనవరిలో ఇలాజిగ్ ప్రాంతంలో 6.8 తీవ్రతతో భూకంపం సంభవించి 40 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అదే యేడాది అక్టోబరులో 7.0 తీవ్రతతో సంభవించిన భూకంప విలయంలో 114 మంది మృతుత్యవాతపడ్డారు. ఇక 1999లో టర్కీ చరిత్రలోనే అత్యంత భీకర ప్రకృతి భీభత్సాన్ని చవిచూసింది. ఆ యేడాది 7.4 తీవ్రతతో భూకంపం సంభవించి 17వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

**ప్రధానీ మోడీ దిగ్భ్రాంతి..**

భూకంప విలయంపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ఆయాదేశాలకు అండగా ఉంటామని తెలిపారు. ఆ దేశాలకు అవసరమైన సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మోడీ, క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. అటు భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కూడా విచారం వ్యక్తం చేశారు.

# సిబిఐకి పచ్చజెండా

>> విచారణకు రాగా సంతోష్ సహా మిగతా వారు హైకోర్టును ఆశ్రయించి స్టే పొందుతూ రాసాగారు. వీరి విచారణపై ఇప్పటికీ స్టే కొనసాగుతుండడం గమనార్హం. మరోవైపు ఎంఎల్ఎల కొనుగోలు కేసును రాష్ట్ర ప్రభుత్వం నుంచి సిబిఐకి బదలాయించాలని బిజెపితో పాటు మరో సంస్థ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్లను విచారించిన హైకోర్టు బిజెపి పిటిషన్‌ను తోసిపుచ్చి మరో సంస్థ పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. దీనిపై సుమారు నెల రోజులకు పైగా వాదోపవాదాలు జరిగాక ఎ ంఎల్ఎల కొనుగోలు కేసును రాష్ట్ర పరిధి నుంచి తప్పించి సిబిఐకి ఇస్తూ హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం డివిజన్ బెంచ్‌లో అ ప్పీలు చేసింది. ఈ అప్పీలుపై నెల రోజులకు పైగా ఇరువర్గాల వాదనలు జరిగాయి. ఈ వాదనల్లో సర్కారు తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది దుశ్యంత్ దవే వాదించగా ప్రత్యర్థుల తరపున కూడా సుప్రీం కోర్టు న్యాయవాదే వాదించారు. ఈ వాదనలు ఇటీవలే ముగిశాయి. దీనిపై సోమవారం నాడు ఉదయం మొదటి గంట లోనే హైకోర్టు తుది తీర్పును వెలువరిస్తూ ఇంతకు ముందు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పునే కొనసాగిస్తూ ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసులో సర్కారు దాఖలు చేసిన పిటిష న్లలో పసలేదని, సిబిఐ విచారణ వద్దని కోరడంలో ఎలాంటి అర్థం లేదని పేర్కొంది. ఈ కేసు విచారణ సిబిఐకి ఇవ్వరాదని సర్కారు దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. హైకోర్టు వెలువరించిన తీర్పుపై అక్కడే వున్న సర్కారు న్యాయవాదులు షాక్‌కు గురయ్యారు. దీనిపై అడ్వకేట్ జనరల్ హైకోర్టును వేడుకుంటూ ఈ తీర్పుపై తాము సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామని, అప్పటి వరకు తీర్పును సస్పెన్స్‌లో వుంచాలని కోరారు. అడ్వకేట్ జనరల్ అభ్యర్థనను హైకోర్టు ధర్మాసనం తిరస్కరిస్తూ తీర్పు ను సస్పెన్స్‌లో వుంచడం కుదరదని పేర్కొంది.

**సుప్రీంకు వెళ్లనున్న సర్కారు...ఒకటి రెండు రోజుల్లో సిబిఐ విచారణ షురూ..**

ఇదిలావుండగా ఎంఎల్ఎలకు ఎర కేసుపై హైకోర్టు తీర్పు తమకు అనుకూలంగా లేకపోవడంతో దీనిపై సుప్రీం కోర్టును ఆశ్రయించాలని సర్కారు భావిస్తున్నట్లు తెలి సింది. ఇంతకు ముందు ఇదే విషయమై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై సర్కారు డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయడం తెలిసిందే. ఈ క్రమంలో సింగిల్ బెంచ్ తీర్పును కొంతకాలం సస్పెన్స్‌లో వుంచేలా చేయగలిగింది. అయితే డివిజన్ బెంచ్‌లోనూ తమకు వ్యతిరేకంగా తీర్పు రావడంతో షాక్‌కు గురైన సర్కారు దీనిపై తాము సుప్రీం కోర్టుకు వెళతామని హైకోర్టుకు తెలపడం గమనార్హం సింగిల్ బెంచ్ తీర్పును సస్పెన్స్‌లో వుంచినట్లుగా డివిజన్ బెంచ్ తీర్పును కూడా కొంతకాలం సస్పెన్స్‌లో వుండేలా చూసేందుకు సర్కారు విఫలయత్నం చేసింది. అయితే ఇందుకు హైకోర్టు అంగీకరించక పోవడంతో ఈ కేసు విచారణను సిబిఐ చేబట్టడం లాంఛనంగా మారింది. ఒకటి రెండు రోజుల్లో ఈ కేసు విచారణను సిబిఐ చేబట్టనుంది. మరోవైపు ఈ కేసు విచారణను సిబిఐ చేబట్టినా కూడా సర్కారు సుప్రీం కోర్టులో సవాల్ చేసేందుకు సిద్ధమ వుతోంది. దీనిపై న్యాయ నిపుణులతో చర్చించిన తరువాత అధికారికంగా నిర్ణయించే వీలుంది.

# అదానీ గ్రూప్‌నకు షాకిచ్చిన యుపి విద్యుత్ పంపిణీ సంస్థ

## రూ.5400 కోట్ల టెండర్ రద్దు



**లఖ్నో, ఫిబ్రవరి 6:** ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థ మధ్యాంచల్ విద్యుత్ విత్రన్ నిగమ్(ఎంవివిఎన్‌ఎల్) అదానీ గ్రూప్‌నకు షాకిచ్చింది. 75 లక్షల స్మార్ట్ మీటర్ల సరఫరాకు ఉద్దేశించిన రూ.5400 కోట్ల టెండర్‌ను రద్దు చేసింది. స్మార్ట్ మీటర్ల కోసం అదానీ గ్రూప్ కనిష్ఠ మొత్తానికి బిడ్ దాఖలు చేసినప్పటికీ..అనివార్య కారణాల వల్ల టెండర్ రద్దు చేస్తున్నట్లు డిస్కమ్ పేర్కొంది.తాజాగా మరోసారి బిడ్లను ఆహ్వానించింది.
యుపిలోని వేర్వేరు ప్రాంతాలకు విద్యుత్ పంపిణీ చేస్తున్న డిస్కమ్‌లు మొత్తం 2 కోట్ల 50 లక్షల స్మార్ట్ మీటర్ల కోసం టెండర్లు ఆహ్వానించాయి. అందుకోసం అదానీ గ్రూప్‌తోపాటు జీఎంఆర్, ఎల్ అండ్ టి, ఇంటెల్లి స్మార్ట్ ఇన్‌ఫ్రా కంపెనీలు బిడ్లు దాఖలు చేశాయి. వీటిలో అదానీ గ్రూప్ మిగతా కంపెనీలకన్నా తక్కువ మొత్తానికి బిడ్ దాఖలు చేసింది. ఒక్కో స్మార్ట్ మీటర్‌కు రూ.10 వేల చొప్పున అందించేందుకు సిద్ధమైంది. అయితే, ఒక్కో స్మార్ట్ మీటర్‌కు రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రూ.6 వేలుగా పేర్కొంది. దాంతో, పోలిస్తే అదానీ గ్రూప్ దాఖలు చేసిన మొత్తం చాలా అధికమని పవర్ ఇంజినీర్స్ ఫెడరేషన్ పేర్కొంది.ఈనేపథ్యంలో స్మార్ట్ మీటర్ల టెండర్‌ను ఎంవివిఎన్‌ఎల్ రద్దు చేసింది. కాగా, బిడ్లు దాఖలు చేసిన నాలుగు కంపెనీలకు ఇప్పటివరకు స్మార్ట్ మీటర్లు తయారు చేసిన అనుభవం లేకపో వడం గమనార్హం. ఈ కంపెనీలు ఒవేళ టెండర్లు దక్కించుకుంటే.. స్మార్ట్ మీటర్ల సరఫరా కోసం ఇతర తయారీదారీ సంస్థలపై ఆధార పడాల్సిందే. దాంతో, మిగిలిన కంపెనీలు సైతం టెండర్లు దక్కించుకునే అవకాశాలులేవనే అర్థమవుతోంది. స్మార్ట్‌మీటర్ల టెండర్ల విషయంలో యుపి విద్యుత్‌వినియోగదారుల ఫోరం ఆగ్రహంవ్యక్తం చేస్తోంది. దొడ్డిదారిన విద్యుత్ సంస్థలను ప్రైవేట్‌కు కట్టబెట్టే కుట్ర అని విమర్శిస్తోంది. ఈ రకం టెండర్లను యుపి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ముందు ఛాలెంజ్ చేసింది.



# త్రిపురలో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

## పాత పింఛన్ స్కీం, 50 వేల ఉద్యోగాలకు హామీ

**అగర్తల, ఫిబ్రవరి 6:** త్రిపుర అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేసింది. ఎన్నికల ప్రణాళికలో పలు హామీలను చేర్చింది. 20 అంశాలతో కూడిన మేనిఫెస్టోను ఆ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీకున్న ఒకే ఒక్క ఎమ్మెల్యే సుదీప్‌రాయ్ బర్మన్ విడుదల చేశారు. తమ పార్టీ అధికారం చేపట్టే.. వచ్చే ఐదేళ్లలో యువతకు 50,000 ప్రభుత్వ ఉద్యోగాలు కల్పి స్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. పాత పింఛన్ పథకం అమలు చేస్తామని, ధరల సూచీకి అనుగుణంగా వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను పెంచుతామని, కుటుంబానికి 150 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అంది స్తామని హామీ ఇచ్చింది. ఉద్యోగులకు యేడాదికి రెండుసార్లు డిఎ పెంచుతా మని తెలిపింది. మైనార్టీలు, గిరిజనుల అభివృద్ధికి ప్యాకేజీలు ప్రకటిస్తామని తెలిపింది. మొత్తం 60 మంది సభ్యులుండే త్రిపుర అసెంబ్లీలో 13 స్థానాల నుంచి కాంగ్రెస్ పోటీ చేస్తోంది. మిగతా స్థానాల్లో వామపక్షాల అభ్యర్థులకు మద్దతు ఇవ్వనున్నది. సిపిఐ(ఎం) నేతృత్వంలోని వామపక్ష కూటమితో కాంగ్రెస్ సీట్ల ఒప్పందం చేసుకున్న విషయం గమనార్హం. ఫిబ్రవరి 16న త్రిపురలో పోలింగ్ నిర్వహిస్తారు. మార్చి 2న కౌంటింగ్ జరగనున్నది.



# ఐఎన్‌ఎస్ విక్రాంత్‌పై మొదటిసారి ఓ యుద్ధ విమానం ల్యాండింగ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** భారత మొదటి స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్‌ఎస్ విక్రాంత్ కీలక మైలురాయి చేరుకుంది. నౌకాదళానికి చెందిన స్వదేశీ తేలికపాటి యుద్ధ విమానం(ఎల్‌సిఎ) ఒకటి ఐఎన్‌ఎస్‌పై తొలిసారి ల్యాండ్ అయింది. ఓ ఫిక్స్‌డ్ వింగ్ ఎయిర్‌క్రాఫ్ట్ ఈ నౌకపై ల్యాండ్ కావడం ఇదే మొదటిసారి అన్నది గమనార్హం. ‘‘ఐఎన్‌ఎస్ విక్రాంత్‌పై తేలికపాటి యుద్ధ విమానాన్ని నావికాదళ పైలట్లు విజయవంతంగా ల్యాండ్ చేశారు. దీంతో, ఆత్మనిర్భర్ భారత్ దిశగా నౌకాదళం మరో చారిత్రక మైలురాయి దాటింది’’ అని భారత నౌకాదళం ఓ ప్రకటనలో తెలిపింది. స్వదేశీ విమాన వాహక నౌకలు, యుద్ధ విమానాల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ విషయంలో భారత్ సామర్థ్యాన్ని ఇది ప్రదర్శిస్తుందని ఆ ప్రకటన పేర్కొంది. రూ.20 వేల కోట్ల వ్యయంతో నిర్మించిన ఐఎన్‌ఎస్ విక్రాంత్‌ను గతేడాది సెప్టెంబర్‌లో నౌకాదళంలోకి ప్రవేశపెట్టారు. 262 మీటర్ల పొడవు, 62 మీటర్ల వెడల్పుతో 45,000 టన్నుల బరువున్న ఐఎన్‌ఎస్ విక్రాంత్..భారత్‌లో నిర్మించిన అతిపెద్ద యుద్ధ నౌక. మిగ్..29కె ఫైటర్ జెట్లు, హెలికాప్టర్లతోసహా 30 యుద్ధ విమానాలను ఇది మోసుకెళ్లగలదు. ప్రస్తుతం ఈ యుద్ధ నౌకపై ఏవియేషన్ ట్రయల్స్ నిర్వహిస్తున్నారు.

# కొత్త సచివాలయంలో సబ్ స్టేషన్ ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి6:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు సోమవారం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ నూతన సెక్రటేరియట్‌కి విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసిన 11 కెవి సామర్థ్యం గల సబ్ స్టేషన్‌ను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.

# విభజన హామీలపై పార్లమెంట్‌లో నిలదీస్తాం: ఎంపి లావు

**సచివాలయం. ఫిబ్రవరి 6. ప్రభాతవార్త.** రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్ర రాష్ట్రానికి ఇస్తామని ప్రకటించిన హామీలను నెరవేర్చాలని పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో గట్టిగా ప్రశ్నిస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. న్యూఢిల్లీలోని ఏపీ భవన్‌లో ఉన్న గురజాడ హాలులో ఎంపి శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ రైల్వే పరంగా బడ్జెట్‌లో రాష్ట్రానికి ఈ సారి రూ.8500 కోట్లు కేటాయించామని గణాంకాల్లో చెబుతున్నా వాటిని ఏ విధంగా ఖర్చు చేయబోతుందో రైల్వే శాఖ సవివరంగా చెప్పాలని కోరుతున్నామని తెలిపారు. రాష్ట్రం వైపు నుంచి భూసేకరణకు మేము డబ్బులివ్వడం లేదని రైల్వే సాకులు చెబుతుందన్నారు. అయితే ఇవన్నీ 2014కు ముందు మంజూరయిన వాటి గురించి కేంద్రం చెబుతుంది తప్ప రాష్ట్ర విభజన తరువాత వచ్చిన మార్పులు, రాష్ట్ర ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకుని మాట్లాడడం లేదన్నారు. తిరిగి చర్చలు జరిపి, రాష్ట్ర వాటా విషయంలో మార్పులు చేయాలని కోరారు. రానున్న రెండు మూడు రోజుల్లో దీనిపై పార్లమెంటులో గట్టిగానే ప్రశ్నిస్తామన్నారు.

# ఇంధన రంగంలో భారత్ అవకాశాలు పుష్కలం

## బెంగళూర్‌లో ‘ఇండియా ఎనర్జీ వీక్ 2023’ను ప్రారంభించిన ప్రధాని మోడీ



**బెంగళూర్, ఫిబ్రవరి 6:** ప్రధాని నరేంద్రమోడీ సోమవారం బెంగళూర్‌లో ‘ఇండియా ఎనర్జీ వీక్ 2023’ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. బెంగళూర్ నగరం సాం కేతికతకు, టాలెంట్‌కు, నవకల్పనలకు నిలయ మని అన్నారు. జి 20 అధ్యక్ష బాధ్యతలు స్వీక రించిన తర్వాత ఎనర్జీపై మొదటి భారీ కార్యక్రమం ఇదేనన్నారు. ఇండియా ఎనర్జీ వీక్‌కు ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తున్నానని ప్రధాని అన్నారు. ఎనర్జీ సెక్టార్‌లో భారత్‌కు అపారమైన అవకాశాలున్నాయన్నారు. బయటి పరిస్థితులు ఎలా ఉన్నా..అంతర్గతంగా భారత్ అన్ని సవాళ్లనూ అధిగమించిందని ప్రధాని అన్నారు. నిర్ణయాత్మక ప్రభుత్వం వల్లనే సుస్థిరమైన సంస్కరణలతో స్థిరంగా ముందుకు వెళ్తున్నామని ప్రధాని అన్నారు. సామాజిక,ఆర్థిక సాధికారతను కిందిస్థాయి వరకూ తీసుకువెళ్తున్నామన్నారు.

**పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ దిశగా ముందుకు..** పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్‌ను కలిపి వాడే లక్ష్యం దిశగా భారత్ ముందుకు వెళ్తోందని ప్రధాని అన్నారు. హరిత హైడ్రోజన్, సౌరశక్తి, రోడ్డు సెక్టార్ల కోసం 2023..24 బడ్జెట్‌లో రూ.10 లక్షల కోట్లు కేటాయించినట్లు ప్రధాని తెలిపారు. 21వ శతాబ్దంలో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ దేశానికి నూతన మార్గాన్ని చూపుతుందని ప్రధాని అన్నారు. బెంగళూర్‌లో ఇండియా ఎనర్జీ వీక్‌ను ఈ నెల 6 నుంచి 8 వరకు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పెట్రోలియం, సహజవాయువుశాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీ, కర్నాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్, సిఎం బసవరాజ్ బొమ్మై పాల్గొన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న కర్నాటకలో ప్రధాని మోడీ నెల రోజుల్లోగానే మూడోసారి పర్యటించారు. జనవరి 12న హుబ్బలిలో జాతీయ యువజన ఉత్సవాన్ని ప్రారంభించిన ప్రధాని, జనవరి 19న యాదగిరి, కాలబురగి జిల్లాల్లో పర్యటించారు.

# మూడోరోజూ పార్లమెంట్ వాయిదా

## అదానీ అంశంపై చర్చకు పట్టు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** హిండెన్‌బర్గ్ సంస్థ నివేదిక, అదానీ కంపెనీల షేర్ల భారీ పతనం అంశాలపై చర్చ జరపాల్సిందేనని విపక్షాలు పట్టుబట్టడంతో వరుసగా మూడోరోజు పార్లమెంట్ స్తంభించింది. ప్రతిపక్షాల ఆందోళనలతో ఎలాంటి చర్చ జరగకుండానే మరో రోజుకు వాయిదా పడింది. సోమవారం ఉదయం 11 గంటలకు ఉభయసభలు ప్రారంభం కాగానే ఈ అంశాలపై చర్చించాలంటూ ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టారు. అందుకోసం వాయిదా తీర్మానాలు ఇవ్వగా, ఉభయ సభల సభాధ్యక్షులు తిరస్కరించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ జరిపేందుకు విపక్షాలు సహరించాలని సభాపతులు సూచించారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనలకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విపక్షాల ఆందోళనలతో ఎటువంటి చర్చ లేకుండానే లోక్‌సభ, రాజ్యసభ



మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడ్డాయి. ఆ తర్వాత ఉభయ సభలు తిరిగి ప్రారంభమైనప్పటికీ, పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాలేదు. వాయిదా తీర్మానాలపై చర్చ జరపాల్సిందేనని విపక్షాలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. దీంతో వరుసగా మూడోరోజూ పార్లమెంట్‌లో ఎలాంటి కార్యకలాపాలు సాగలేదు. ఆందోళనల నేపథ్యంలో ఉభయ సభలను మంగళ వారానికి వాయిదా వేశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను అదానీ వ్యవహారం కుదిపేస్తోంది. ఫిబ్రవరి 1వ తేదీన ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత, 2వ తేదీ నుంచి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ జర పాల్సి ఉంది. అయితే అదానీ షేర్లపతనం అం శంపై చర్చ చేపట్టాల్సిందేనని విపక్షాలు డిమాండ్ చేయడంతో గత మూడు రోజులుగా ఉభయ సభలు దద్దరిల్లుతున్నాయి. అదానీ సంస్థ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని, ఖాతా ల్లో మోసాలు చేస్తోందంటూ గత వారం అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధనా సంస్థ హిండెన్ బర్గ్ రీసెర్చ్ ఇచ్చిన నివేదిక మార్కెట్ వర్గాల్లో తీవ్ర దుమారానికి దారితీసిన విషయం విదితమే. ఈఆరోపణలను అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది. అయితే ఈ మొత్తం వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

# అదానీ గ్రూప్‌పై చర్చకు కేంద్రం భయపడుతోంది

## ఆ సంస్థ వెనకాల ఉన్న శక్తులెవరో ప్రజలకు తెలియాలి: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై చర్చ జరగా ల్సిందేనని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. రూ.లక్షల కోట్ల అవినీతి ఆరోపణలు వచ్చినందున ఈ వ్యవహారంలో నిజానిజాలు దేశ ప్రజలకు తెలియాలని రాహుల్ అన్నారు. అదానీపై వచ్చిన ఆరోపణలపై పార్లమెంట్‌లో చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తున్న తరుణంలో రాహుల్ ఈ డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా తాను ఈ విషయం చెబుతూనే ఉన్నానని రాహుల్ అన్నారు. దేశంలో రూ.లక్షల కోట్ల అవినీతి జరిగిందని, దేశ మౌలిక సదుపాయాలను ఒక వ్యక్తి హైజాక్ చేశారని రాహుల్ విమర్శించారు. అదానీ గ్రూప్ వెనకాల ఉన్న శక్తుల గురించి ప్రజలకు కచ్చితంగా తెలియాలి. కేంద్రం భయపడుతోంది. అందుకే చర్చకు అంగీకరించడంలేదని రాహుల్ అన్నారు. అదానీపై చర్చ జరగకుండా ప్రధాని మోడీ అన్ని ప్రయత్నాలూ చేస్తారు అని రాహుల్ విమర్శించారు. అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ..ప్రధాని మోడీకి అత్యంత సన్నిహితుడన్న విషయం గమనార్హం.
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను అదానీ వ్యవహారం కుదిపేస్తోంది. ఫిబ్రవరి 1న ఆర్థికమంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2వ తేదీ నుంచి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ జరగాల్సి ఉంది. అయితే, అదానీ షేర్ల పతనంపై చర్చ చేపట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో గత మూడు రోజులుగా పార్లమెంట్ ఉభయసభలు ఎలాంటి చర్చ లేకుండానే వాయిదా పడుతూ వస్తున్నాయి. అదానీ సంస్థ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని, ఖాతాల్లో మోసాలు చేస్తోందని గతవారం అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధనా సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఇచ్చిన నివేదిక మార్కెట్ వర్గాల్లో దుమారం రేపింది. అదానీ గ్రూప్‌పై వచ్చినఆరోపణలపై సంయుక్త పార్లమెంటరీ కమిటి(జెపిసి) లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఢిల్లీ మేయర్ ఎన్నిక మూడోసారి వాయిదా

## ఇంత ఆలస్యం ఢిల్లీ చరిత్రలో మొదటిసారి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ఢిల్లీ మేయర్ ఎన్నికకు సంబంధించి ఆమ్ ఆద్మీ పార్టీకి భంగపాటు తప్పడం లేదు. ఎన్నికల్లో గెలిచినా మేయర్ పదవి ఊరిస్తూనే వస్తోంది. తాజాగా మేయర్ ఎన్నిక జరగకుండానే ఎంసిడి హౌజ్‌ను సోమవారం వాయిదా వేస్తున్నట్లు ప్రిసైడింగ్ ఆఫీసర్ సత్యశర్మ ప్రకటించారు. దీంతో ముచ్చటగా మూడోసారి ఎన్నిక వాయిదా పడినట్లయింది. ఢిల్లీ చరిత్రలోనే మేయర్ ఎన్నిక ఆలస్యం కావడం ఇదే తొలిసారి. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (డిఎంసి) యాక్ట్ 1957 ప్రకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ఫలితాలు వెలువడిని నెలలోపే అదీ తొలి సెషన్‌లోనే జరిగిపోవాలి. అది జరుగుతూ వస్తోంది కూడా. కానీ ఈ సారి ఆ ఆనవాయితీకి బ్రేక్ పడినట్లయింది. ఫలితాలు వెలువడి రెండు నెలలు గడుస్తున్నా ఇంకా మేయర్ ఎన్నికపై సస్పెన్స్ కొనసాగుతోంది. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా నామినేట్ చేసిన పది మంది కౌన్సిలర్లను మేయర్ ఓటింగ్‌కు ప్రిసైడింగ్ ఆఫీసర్ సత్య శర్మ అనుమతించారు. దీంతో సోమవారం హౌజ్ ప్రారంభమైన కాసేపటికే సభలో గందరగోళం చెలరేగింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్ ప్రకారం, నామినేట్ సభ్యులుగానీ, పెద్దల కోటాలో ఎన్నికైన సభ్యులు గానీ మేయర్ ఎన్నికలో ఓటేయడానికి వీల్లేదు. కానీ ప్రిసైడింగ్ ఆఫీసర్ సత్య శర్మ మాత్రం ఎల్జీ నామినేట్ చేసిన పది మందిని ఓటింగ్‌కు అనుమతించడం ద్వారా బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ ఆప్ సభ్యులు మండిపడ్డారు. ఈ తరుణంలో ఆప్, బిజెపి సభ్యుల మధ్య తోపులాట, పోటాపోటీ నినాదాలతో వాగ్వాదం చోటు చేసకుంది. దీంతో సభను వాయిదా వేస్తున్నట్లు సత్య శర్మ ప్రకటించారు. ఇదిలా ఉండగా, జనవరి 6, జనవరి 24వ తేదీల్లో సభ్యుల ఆందోళన వల్ల నెలకొన్న గందరగోళం నేపథ్యంలో రెండుసార్లు మేయర్



ఎన్నిక వాయిదా పడింది. సోమవారం మూడోసారి కూడా వాయిదా పడింది. పదిహేనేళ్ల తర్వాత బిజెపి ఢిల్లీ మేయర్ ఎన్నికల్లో ఓడిపోగా, విజయం సాధించిన ఆప్ మేయర్, డిప్యూటీ మేయర్ పదవులపై గంపెడాశలు పెట్టుకుంది. ఢిల్లీ మేయర్‌ను ఎన్నికల్లో నెగ్గిన మున్సిపల్ కౌన్సిలర్లు, ఢిల్లీ పరిధిలోని ఏడుగురు లోక్‌సభ ఎంపీలు, ముగ్గురు రాజ్యసభ ఎంపీలు, వీళ్లతో పాటు ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ నామినేట్ చేసే 14 మంది ఎమ్మెల్యేలు ఎన్నుకుంటారు. తొలిదఫాలో ఏ పార్టీ అయినా సరే మహిళా అభ్యర్థికే ఢిల్లీకి మేయర్ పీఠం కట్టబెడుతారు. ఢిల్లీ మేయర్ పదవి, ఐదేళ్లలో యేడాది చొప్పున మారుతుంటుంది. మొదటి యేడాది మహిళలకు రిజర్వ్ చేశారు. రెండో యేడాది ఓపెన్ కేటగిరీ కింద అభ్యర్థిని ఎంపికచేస్తారు. మూడో యేడాదిలో రిజర్వ్ కేటగిరీ కింద, ఆ తర్వాత రెండేళ్లకు ఓపెన్ కేటగిరీ కింద మేయర్ అభ్యర్థిని ఎన్నుకుంటారు.

# మోడీ బడ్జెట్..పేదలపై నిశ్శబ్దదాడి

## కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ఇటీవల కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్..పేదలపై మోడీ ప్రభుత్వం చేసిన నిశ్శబ్ద దాడి అని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ విమర్శించారు. యుపిఎ హయాంలో అందరికీ చేరువయ్యేలా తెచ్చిన హక్కుల చట్టాలను మోడీ ప్రభుత్వం నాశనం చేసిందని ఆమె మండిపడ్డారు. మరోవైపు తమ ప్రియమైన వ్యాపారవేత్తలపై ఆర్థిక కుంభకోణం ఆరోపణలు వస్తున్నప్పటికీ..విశ్వగురు, అమృత్‌కాల్ అంటూ ప్రధాని మోడీ, ఆయన మంత్రులు నినాదాలు చేస్తూ పొంగి పోతున్నారని ఆమె విమర్శించారు.
పేదలు, మధ్యతరగతి ప్రజల డబ్బుతో కొందరు మిత్రుల ప్రయోజనం కోసం రూపొందిస్తున్న విధానాలు క్రమంగా దెబ్బతీస్తున్నాయన్నారు. నోట్ల రద్దు నుంచి మొదలు, అత్యంత చెత్తగా రూపొందించిన జిఎస్‌టి వల్ల చిన్న వ్యాపారులకు నష్టం జరిగిందన్నారు. మూడు వ్యవసాయ చట్టాలు విఫలం కావడంతోపాటు వ్యవసాయ రంగం అలక్ష్యానికి గురైందన్నారు. ‘‘ప్రైవేటీకరణ పేరుతో జాతీయ సంపదను కొందరు ప్రైవేట్ వ్యక్తులకు చౌకగా కట్టబెడు తున్నారు. దాంతో, నిరుద్యోగం పెరగడంతోపాటు ఎస్సీ,ఎస్టీల పరిస్థితి మరింత దిగజారుతోంది’’ అంటూ సోనియా విమర్శించారు.
‘‘కోట్లాది పేదలు, మధ్యతరగతి ప్రజలు ఎల్ఐసి, ఎస్‌బిఐలలో పొదుపు చేసుకున్న నగదును సన్నిహితుల కంపెనీల్లో పెట్టుబడిగా పెట్టారు. ప్రధానికి నచ్చిన ఆయన ప్రియ మిత్రుల ఆర్థిక కుంభకోణాలు బయట పడుతున్నప్పటికీ..ప్రధాని, ఆయన మంత్రులు మాత్రం విశ్వగురు, అమృత్‌కాల్ అంటూ నినాదాలు చేస్తున్నార్న’’ అని సోనియా ఎద్దేవా చేశారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, సంపాదన తగ్గిపోవడంలాంటి సమస్యలతో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు. 2004..2014 మధ్య కాలంలో యుపిఎ ప్రభుత్వం రూపొందించిన చట్టాలను మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కిందని, తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలపై పడిన పిడుగు అని ఆమె అభివర్ణించారు.



# ప్రమాణం చేసిన ‘సుప్రీం’ న్యాయమూర్తులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** దేశ సర్వోన్నత న్యాయస్థానంలో కొత్తగా ఐదుగురు న్యాయమూర్తులు చేరారు. తెలుగు వ్యక్తి జస్టిస్ పులిగోరు వెంకట సంజయ్ కుమార్‌తో పాటు జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అసనుద్దీన్ అమానుల్లా, జస్టిస్ మనోజ్ మిశ్ర సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణస్వీకారం చేశారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ వీరితో ప్రమాణం చేయించారు. దీంతో సర్వోన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తుల సంఖ్య 32కి చేరుకుంది. ఇక రెండే ఖాళీలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజియం గతేడాది డిసెంబరు 13న ఈ అయిదుగరి పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ ప్రతిపాదనల విషయంలో సుప్రీం, కేంద్రానికి మధ్య ఇటీవల అభిప్రాయబేధాలు తలెత్తిన విషయం విదితమే. ఈక్రమంలోనే ఈ సిఫార్సులకు ఎట్టకేలకు కేంద్రం ఆమోదముద్ర వేసింది. గత శనివారం నోటిఫికేషన్ జారీచేసింది. కాగా మిగిలిన రెండు ఖాళీలకు కూడా కొలీజియం గత నెల సిఫార్సులు పంపించింది. ఈ ప్రతిపాదనలపై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పనిచేస్తున్న జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ తర్వాత సర్వోన్నత న్యాయస్థాన ధర్మాసనంపై కూర్చోబోతున్న రెండో తెలుగు వ్యక్తి జస్టిస్ పులిగోరు వెంకట సంజయ్ కుమార్. సుదీర్ఘకాలం ఎపి అడ్వకేట్ జనరల్‌గా సేవలందించిన ఆయన తండ్రి పి.రామచందారెడ్డిది చిత్తూరు జిల్లా. జస్టిస్ సంజయ్ కుమార్ 1963 ఆగస్టు 14న హైదరాబాద్‌లో జన్మించారు. అక్కడే విద్యాభ్యాసం కొనసాగించారు. హైదరాబాద్ నిజాం కాలేజీలో డిగ్రీ, ఢిల్లీ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం చదివారు. 1988లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 2000 నుంచి 2003 వరకు ఉమ్మడి ఏపి హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. 2008 ఆగస్టు 8న అక్కడే అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2010 జనవరి 20న శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2019 అక్టోబర్ 14న పంజాబ్-హరియాణా హైకోర్టుకు బదలీ అయ్యారు. 2021 ఫిబ్రవరి 12న మణిపుర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.



# యాత్ర దరఖాస్తుకు రుసుం లేదు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ముస్లింల పవిత్ర స్థలం మక్కా యాత్రకు హాజ్‌కు వెళ్లేందుకు ఈ యేడాది దరఖాస్తు చేసుకునే వారికి శుభవార్త. ఈ సంవత్సరం హాజ్ యాత్రీకులు దరఖాస్తుతో ఎటువంటి ఫీజు చెల్లించనవసరం లేదని మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం తెలిపింది. అలాగే ఈసారి యాత్రీకులు బయలుదేరే ప్రదేశాలను 10 నుంచి 25కు పెంచారని ఆ వర్గాలు తెలిపాయి. తాము బయలుదేరే ప్రదేశాలను ఎంపిక చేసుకునేందుకు హాజ్ యాత్రీకులు రెండు ఆప్షన్‌లు ఇవ్వనున్నారు. అయితే గత యేడాది.. దేశంలోని హాజ్ కమిటీ హాజ్ యాత్రకు వెళ్లే వారు 65 యేళ్ల లోపు ఉండాలని నిబంధన విధిస్తూ సర్క్యులర్‌ను విడుదల చేయడంతో వేలాది మంది దరఖాస్తుదారులు హాజ్‌యాత్రకు వెళ్లలేకపోయారు. అయితే ఈ యేడాది.. 2023 హాజ్ సీజన్ కోసం కోవిడ్ నిబంధనలను తొలగించాలని సౌదీ అరేబియా నిర్ణయించింది. ఈ మేరకు గత నెలలో హాజ్ కింగ్‌డమిస్ మంత్రిత్వ శాఖ, ఉమ్రాహ్ ప్రకటించింది. అయితే కోవిడ్‌కు ముందు సంవత్సరం.. 2.6 మిలియన్ యాత్రీకులు హాజ్ యాత్ర చేయగలిగారు. అయితే గత సంవత్సరం మళ్లీ విదేశీ యాత్రీకులకు సౌదీ అరేబియా దేశం స్వాగతం పలికింది. సాలీనా హాజ్‌ను సందర్శించే యాత్రీకుల సామర్థ్యం 30 మిలియన్లకు పెంచాలనేది సౌదీ అరేబియా రాజు మహమ్మద్ బిన్ సల్మాన్ ఉద్దేశం. తద్వారా 2030 నాటికల్లా దేశానికి 50 బిలియన్ రియాల్స్ ఆదాయం సమకూర్చుకోవాలని నిర్ణయించారు. ఈ సారి హాజ్ యాత్ర సీజన్ జూన్ 26 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ వర్గాలు తెలిపాయి.

# గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో ఆగిన వందేభారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్



**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమంలో భాగంగా దేశంలో ప్రతిష్టాత్మకంగా ఉత్పత్తి చేస్తూ ప్రస్తుతం దేశవ్యాప్తంగా అందరి నోటా వినిపిస్తున్న వందే భారత్‌హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సోమవారం గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో ఆకస్మికంగా దర్శనం ఇవ్వడం చర్చనీయాంశమైంది.ఈ విషయమై రైల్వే అధికార వర్గాలతో ప్రస్తావించగా చెన్నైలోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తాజాగా ఉత్పత్తి చేసిన వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును ఫార్మేషన్‌ను రైల్వే శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, సెంట్రల్ రైల్వే ప్రధాన కేంద్రమైన ముంబైకు పంపే క్రమంలో దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, రేణిగుంట-గుంతకల్లు-వాడిల మధ్య గుంతకల్లు డివిజన్‌కు చెందిన లోకో పైలట్లు, రైల్వే మేనేజర్లు విధులు నిర్వహించాల్సి ఉండటంతో, వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును రేణిగుంట క్ర్యూ గుంతకల్లు వరకు, గుంతకల్లు క్ర్యూ, వాడి వరకు విధుల నిర్వహణ క్రమంలో పనిచేయాల్సి ఉన్నందున వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు గుంతకల్లులో ఆపాల్సి వచ్చిందని వివరించారు.

# అందరికీ మంచి జరగాలని దేవుడ్ని ప్రార్థించా

## తిరుమలలో ఎపి మంత్రి బొత్స

**తిరుమల,ఫిబ్రవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలం దరికీ మంచి జరగాలని దేవుడ్ని ప్రార్థించినట్లు రాష్ట్ర విద్యా శాఖమంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. కుటుంబ సభ్యులతో కలసి ఆయన తిరుమలకుచేరుకుని విఐపి బ్రేక్ దర్శన సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.




తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టండరు ప్రకటన

నల్గొండ సర్కిల్‌లో ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B), రాష్ట్ర రహదారులు మరియు CRN: నిట్ నెం. 1607/NLG/DCE(R)/EE-R/DEE-7/AEE/2022-23, తేది: 04.02.2023 ద్వారా నాన్‌ప్లాన్ 2022-23 క్రింద 31 రోడ్డు పనులకు టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండరుదారులు టెండరు షెడ్యూళ్లను మరియు తదుపరి వివరములను tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

సం/-. ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B), రాష్ట్ర రహదారులు & CRN.
DIPR.No.3424-DP/CL/Advt/1/2022-23
తేది: 06.02.2023

వార్త

మూర్ఖత్వానికి వ్యతిరేకంగా దేవుళ్లు చేసిన పోరాటం కూడా విఫలమయింది.

-స్కిల్లర్

# ఎన్నికల బడ్జెట్!

భారత రాష్ట్రసమితిగా అవతరించిన తర్వాత తొలిసారిగా ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు పెద్దపీటవేశారు. ఈ ప్రభుత్వానికి ఇది చివరి బడ్జెట్ కావడంతో సంక్షేమ పథకాలు, నిర్మాణాత్మక కార్యక్రమాలకు అని వర్గాలను ఆకర్షించేవిధంగా ఆచితూచి కేటాయింపులు చేశారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇచ్చారనే చెప్పొచ్చు. అలాగే వ్యవసాయరంగానికి, పంచాయతీరాజ్ శాఖకు, విద్య వైద్య రంగాలకు భారిగానే ప్రతిపాదించారు.. బడ్జెట్ ప్రసంగంలో విత్తమంత్రి కేటాయింపుల గూర్చి, తమ ప్రభుత్వ ప్రాధాన్యతల గూర్చి వివరిస్తూనే అవకాశం దొరికనప్పుడు కేంద్రప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. ప్రగతిపథంలో దూసుకుపోతూ దేశంలోనే ప్రత్యేకస్థానం సంపాదించుకున్న తెలంగాణ పట్ల కేంద్రం వివక్షతో వ్యవహరిస్తున్నదని ఆరోపణాస్త్రాలు సంధించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకానికి 19వేల2800కోట్లు, మిషన్ కాకతీయ పథకానికి ఐదువేల కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేసినా ఒక్కపైసా కూడా ఇవ్వలేదని మంత్రి విమర్శలు చేసారు. అలాగే పదేళ్లపాటు సుస్థిర అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, పునర్వ్యవస్థీకరణ చట్టంలోని 13వ షెడ్యూల్ కేంద్ర ప్రభుత్వాన్ని నిర్దేశించింది. కానీ అందులో చాలా అంశాలను పరిష్కరించకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. అలాగే రాష్ట్రంలో కాజీపేట రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ప్లాంట్, గిరిజన యూనివర్సిటీ స్థాపించాలని పునర్వ్యవస్థీకరణ చట్టం స్పష్టంగా పేర్కొన్నా హామీలు ఇప్పటివరకు నెరవేరలేదు. అంతేకాదు మంజూరైన ఐటిఐఆర్ ప్రాజెక్టును రాష్ట్రానికి రాకుండా మోకాలొడ్డిందని విమర్శించారు. కేంద్రం సహాకరించకపోయినా తెలంగాణరాష్ట్రంలో వివిధ రంగాల్లో దూసుకుపోతున్నదని మంత్రి వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు దశాబ్దకాలంలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు అప్పటి ప్రభుత్వం కేవలం ఎనిమిదివేల కోట్ల రూపాయలు కూడా ఖర్చుచేయలేకపోగా, రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత మొన్న జనవరి వరకు తెలంగాణ ప్రభుత్వం లక్షా91వేల 612 కోట్ల రూపాయలు కేటాయించినట్లు వెల్లడించారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారత చరిత్రలో 65లక్షల మంది రైతులకు అరవైఐదువేల కోట్ల రూపాయల భారీ మొత్తాన్ని పంట పెట్టుబడి సహాయం కింద అందించిన ఒకేఒక ప్రభుత్వమన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం వ్యయం రూ.2లక్షల 90వేల 396 కోట్లు కాగా రెవెన్యూ వ్యయం రూ.2లక్షల 11వేల 685 కోట్లు, మూలధనవ్యయం రూ.37వేల 525 కోట్లుగా ప్రతిపాదించారు. పంచాయతీరాజ్ పాతరోడ్ల మరమ్మత్తుల నిర్వహణకు బడ్జెట్లో రెండువేల కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి బడ్జెట్‌లో పంచాయతీరాజ్ శాఖకు రూ.31వేల426 కోట్లు ప్రతిపాదించారు. ఇక విద్యా శాఖకు రూ.19వేల93కోట్లు ప్రతిపాదించారు. అలాగే పోలీసుశాఖకు ఈ బడ్జెట్‌లో రూ.9వేల599 కోట్లు ప్రతిపాదించారు. వైద్యఆరోగ్య రంగానికి రూ.12వేల161 కోట్లు కేటాయించారు. కంటిపరీక్షలు, కళ్లద్దాల పంపిణీ లాంటి కార్యక్రమాలకు కూడా ఈ బడ్జెట్లో ప్రాధాన్యత ఇచ్చారనే చెప్పొచ్చు. ఇక కళ్యాణలక్ష్మి లాంటి పథకాలకు రూ.3వేల 210 కోట్లు కేటాయించారు. ఈ పథకం కింద తెలంగాణ ప్రభుత్వం దాదాపు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్నది. మాతాశిశు సంక్షేమానికి రూ.2వేల 130 కోట్లు, బిసి సంక్షేమానికి రూ.6వేల 229 కోట్లు ప్రతిపాదించారు. ఇక ప్రభుత్వం ప్రతిష్టాకరంగా చెపట్టిన దళితబంధు కోసం రూ.17వేల 700 కోట్లు, ఆసరా పింఛన్ల కోసం రూ.12వేల కోట్లు ప్రతిపాదించారు. అయితే ప్రజాపంపిణీ వ్యవస్థకు రూ.3వేల 117 కోట్లు మాత్రమే కేటాయించారు. 24గంటలపాటు నిరంతరాయంగా వ్యవసాయానికి ఉచితంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్న రాష్ట్రం ఒక్క తెలంగాణ మాత్రమేనంటూ విద్యుత్ శాఖకు ఈ బడ్జెట్‌లో రూ.12వేల 727 కోట్లు కేటాయించారు. అయితే సాధించిన దానికి సంతృప్తిచెందకుండా సరికొత్త లక్ష్యాలను నిర్దేశించు కుంటూ ముందడుగు వేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆర్థిక మంత్రి ప్రకటించారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలు బడుగు, బలహీనవర్గాల ప్రజలు అగ్రవర్ణాల పేదలు అందరి జీవితాల్లో సంపూర్ణమైన వికాసానికి సాధించేవరకు పరిశ్రమిస్తుంటామని ప్రగతిప్రస్థానాన్ని కొనసాగిస్తుంటా మని మంత్రి ప్రకటించారు. మొత్తం మీద అన్ని వర్గాలను సంతృప్తిపరిచే విధంగా బడ్జెట్ రూప కల్పనలో పెద్ద ఎత్తున కసరత్తు చేశారనే చెప్పొచ్చు. అయితే నిరుద్యోగ భృతి గురించి మాత్రం మంత్రి ప్రసంగంలో ప్రస్తావించకపోవడం నిరుద్యోగుల్లో కొంత నిరాశ కలిగిస్తుండగా రుణ మాఫీ విషయంలో ఆర్థికమంత్రి స్పష్టత ఇవ్వక పోవడం రైతుల్లో కొంత అసంతృప్తి వ్యక్తమవుతున్నది. అయిత గత బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో ఏమేరకు ఖర్చుపెట్టారో చెప్పకపోవడం లోపంగా కనిపిస్తుంది. ఇక ఇపుడేమో నిధులేమో భారీ ఎత్తునే ప్రతిపాదించారు. ఇప్పటికే అప్పుల ఊబిలోఉన్నరాష్ట్రం ఆ స్థాయిలో నిధులు సమకూర్చుకోవడం కోసం మరింత అప్పులు చేయడమో లేక పన్నులు వేయడమో జరపక తప్పదేమో! కేటాయింపుల లెక్కలు కాగితాలకే పరిమితం కాకుండా చూడాల్సి ఉంది.

మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.



లాస్కీ

అనివార్య యుద్ధం అంటూ ఉండదు. యుద్ధం వచ్చింది అంటే మానవ మేధస్సు విఫలమైందన్నమాట.



బోనార్ లా

## ప్రజావాక్కు



### రాష్ట్రంలో పెండింగ్ కేసుల మాటేమిటి?

అమరావతి కేసును త్వరగా చేపట్టాలని, అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. అయితే అసలు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిస్థితి ఏమిటి? కోర్టు తీర్పుల ఉల్లంఘన కేసులే నాలుగువేల పై చిలుకు ఉన్నాయి. రాష్ట్ర హైకోర్టులో అత్యధికంగా రెండు లక్షల నలభై వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. సబార్డినేట్ కోర్టులలో పరిస్థితి మరింతదయనీయంగా ఉంది. ప్రభుత్వమే ప్రతి అంశాన్ని వివాదాస్పదం చేయడం వలనే కోర్టులపై మరింత భారం పెరుగుతుంది. న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కోర్టు తలుపు తట్టడం పాలకులకు సిగ్గుచేటు. రాష్ట్రంలో హైకోర్టు నుంచి కింది కోర్టుల వరకు న్యాయమూర్తులు, సిబ్బంది ఖాళీలను అత్యవసరంగా భర్తీ చేయాల్సి ఉంది. రాష్ట్ర పాలకులు ఈ దిశగా చర్యలు తీసుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### జంట గ్రామాలను అభివృద్ధి చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ముఖ్యపట్టణాలు, నగరాలు, జిల్లా కేంద్రాలు కొన్ని మున్సిపాలిటీలు జంట నగరాలుగా ఉన్న వాటిని సకల సౌకర్యాలతో అభివృద్ధి చేయడం జరుగుతుంది. అదే తరహాలో రాష్ట్రంలో ఉన్న 12.769 గ్రామ పంచాయతీలలో కొన్నిగ్రామాలు జంట గ్రామాలుగా ఉన్న వాటిని కూడా ఆయా పరిధిలోని సర్పంచులు, ఎంపిటిసీలు, జెడ్పిటీసీలు సహకారంతో సంయుక్తంగా ఐక్యతతోజంట గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి. రవాణా సౌకర్యాలు, రోడ్లు,డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యం, విద్యాసౌకర్యం, వైద్య సౌకర్యం పారిశుద్ధ కార్యక్రమాలు, ఇతరసంక్షేమ పథకాలలో జంటగ్రామాల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కొన్ని నిధులు కేటాయించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### పేపర్ల పద్ధతే మేలు

ఇటీవల రాష్ట్రంలో పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో ఆరుపేపర్ల పద్ధతి ప్రవేశపెట్టారు. అందువలన విద్యార్థులకు పరీక్షా సమయం సరిపోదు.చదువుకోవడానికి సమయం సరిపోదు. అందు వలన పూర్వ పద్ధతే మంచిది. 11 పేపర్ల పద్ధతే మంచిది. పదకొండు పేపర్లు పెట్టినప్పుడే విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉండేది. ఇప్పుడు ఆరు పేపర్ల పద్ధతి ప్రవేశపెడితే ఉత్తీర్ణత శాతం మరింత తగ్గుతుంది. అంతేకాక ఏడవ తరగతి పబ్లిక్ పరీక్షగా తిరిగిమార్చాలి. బోర్డు పరీక్షలు రాసే అనుభవం విద్యార్థిని, విద్యార్థులకు కలు గుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాలను గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### చట్టాలు అమలవుతున్నాయా?

ఉద్యోగుల వేతనాల చెల్లింపులకు చట్టం చేయాలని ఉద్యోగ సంఘాల నేతలు కోరుతున్నారు.అయితే అసలు చట్టాలు సరిగా అమలు అవుతున్నాయా? న్యాయస్థానం తీర్పులే అమలు కాని దుస్థితిఉంది.గతంలోలేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది? వేలకోట్లరూపాయల అప్పుతీసుకువస్తున్నా వేతనాల చెల్లింపులు సక్రమంగా జరగడం లేదంటే అది పాలకుల లోపం కానీ చట్టాలలోపంకాదు. బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఎన్నుకుంటేనే పాలన సజావుగా సాగుతుంది. రెండు చేతులతో ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువచ్చామని నర్మగర్భంగా చెప్పిన ఉద్యోగ నేతలు ఒసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. దురాశ దుఃఖానికి చేటు అనేది ఉద్యోగుల విషయంలో మరోసారి రుజువైంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వారసత్వం లేనిదెక్కడ?

తమ తండ్రుల ద్వారా పరిచయమైన హీరోలు సినిమా రంగంలో చాలా మంది ఉన్నారు. ఆ రకంగా వచ్చిన హీరోలు తెలుగు సినిమా రంగంలో నిన్నమొన్నటి వరకు నటించారు. ఇప్పటికి అడపాదడప నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తూనే ఉన్నారు. అలానే రాజకీయ రంగంలో నెహ్రూ కుటుంబానికి చెందిన వారుదేశాన్ని చాలా సంవత్సరాల పాటు పాలించారు. ఇప్పటికికూడా నెహ్రూకుటుంబానికి చెందిన వారు రాజకీయాలలో ఉన్నారు. వారిలానే ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో కెటిఆర్, జగన్, ఒడిశాలో నవీన్ పట్నాయక్‌లు మరికొన్ని రాష్ట్రాలలో ఇలాంటి వారు ఉన్నారు. అయితే వీరంతా తండ్రుల ద్వారా ఆయా రంగాలకు పరిచయమయ్యారు. కాని మంచి పేరు సంపాదించుకున్నది ప్రజల అభిమానాన్ని చూరగొన్నది మాత్రం తమ ప్రతిభ సమర్థతలతోనే.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### తాగునీటి ఎద్దడి పట్టని పాలకులు!

రాష్ట్రంలో వేసవి రాకముందే పల్లెల్లో, నగరాల్లో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. చాలా ప్రాంతాల్లో బోరుబావులు పనిచేయడం లేదు. చేతిపంపులు మరమ్మత్తులకు నోచుకోలేదు. గ్రామ పంచాయతీల్లో చిల్లిగవ్వ లేని పరిస్థితి. ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి తాగునీటి ఎద్దడి సమస్యను తీర్చాలి.ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఉన్న కొద్దిమంది గ్రామాలను వదిలిపోవాల్సిందే.వలసల ప్రభావం పట్టణాలపైఎక్కువగా చూపుతుంది.పట్టణాలు, నగరాల్లో కూడా తాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కనుక ఈ సమస్యను వేసవి రాకముందే పరిష్కరించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఓటర్లపై ప్రలోభాలను నిరోధించలేమా?

**సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమైన ఓటర్ల ప్రలోభాలకు సంబంధించిన వార్తలు, వీడియోలు న్యాయవ్యవస్థ సుమోటోగా స్పందించి తగు ఆదేశాలివ్వడానికి సరిపోవా?వందలకోట్లపై చిలుకు ఖర్చుచేసి ఎవరికివారు ఎంతో వ్యూహాత్మకంగా సదరు మొత్తాన్ని రూ.30 లక్షల లోపుకి కుదించి ఎన్నికల యంత్రాంగానికి సమర్పించిన వైనం సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రంగా మారిన సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్య వ్యవస్థ విజయానికి, సామాజిక న్యాయానికి అవరోధంగా మారుతున్న రాజకీయ అవినీతిని కూకటివేళ్లతో పెకిలించాల్సిందే.**



నీలం సంపత్

ప్రపంచంలో అతిగొప్ప పాలనావ్యవస్థగా పేరుగాంచిన మనదేశ ప్రజాస్వామ్య ఫలాలు ప్రజలకు అందుబాటులోకి రావాలంటే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన తొలి విధియైనటువంటి ఓటర్ల జాబితాల తయారీ నుండి చివరిదైన పోలైన ఓట్ల లెక్కింపు వరకు తన విధులను ఎన్నికల కమిషన్ ఏ రాజకీయ ఒత్తిళ్లకు లోనుగాకుండా పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన రాజ్యాంగసంస్థగా, త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందే. కానీ ఆచరణలో ఎలక్ట్రోరల్ ఫొటో ఐడెంటిటీతో కూడిన ఓటర్లజాబితాల తయారీ అమలులోకి వచ్చిన తర్వాత సైతం ఆయా రాష్ట్రాలలో వివిధ అసెంబ్లీ సెగ్మెంట్ల ఎన్నికల సమయంలో వేలాది మంది ఓటర్లు తమ పేర్లు ఓటర్ల జాబితాలో కనపడడం లేదని ఆవేదన వెళ్లగక్కుతున్న వైనమే ఓటర్ల జాబితాల తయారీలోని లోపాలకు నిదర్శనంగా భావించకతప్పదు. ఆతర్వాత ఎన్నికల నిర్వహణలో ప్రతి దశలో ఎన్నికల నియమాలలో లొసుగులను ఆధారంగా చేసుకొని అనేక అవకతకవలకు ఆస్కారమిస్తూ చివరకు ఓట్ల లెక్కింపులో కూడా పక్షపాత ధోరణిని ప్రదర్శిస్తూ గెలుపు ఓటములను ప్రభావితం చేస్తున్నారనే ఆరోపణతో ఎన్నికల అధికారులపై వ్యాజ్యాలతో న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నవైనంగమనార్హం. సాధారణంగా ఉపఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ఆ నియోజకవర్గం ఏజిల్లా పరిధిలో ఉంటుందో ఆ జిల్లాలోని సివిల్, రెవెన్యూ, పోలీసు యంత్రాంగాన్ని ఎన్నికల నియమాల ప్రకారమే ఈ బదలీ చేస్తున్నామని ప్రవచిస్తూ అధికారంలో ఉన్నవారు తమకు అనుకూలమైన అధికారులతో భర్తీ చేసుకుంటున్నారని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తుండడం గమనార్హం. ఈ క్రమంలో వారే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత వివిధ ఎన్నికల అధికారుల హోదాలో ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో నిష్పక్షపాతంగా తమతమ ఎన్నికల విధులను నిర్వర్తించాల్సి ఉంటుంది. ఈ అధికారుల బృందం నుండే ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూట్‌ఆఫీసర్లు, జోనల్ ఆఫీసర్లు, మాడల్ కోడ్ మానిటరింగ్ ఆఫీసర్లు, స్ట్రాటజిక్ సర్వేయలెన్స్ అధికారులు, ప్రిసైడింగ్ ఆఫీసర్లు, పోలింగ్ సిబ్బందితో పాటు పోలీసులూ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో కెమెరా కళ్లను జతచేసి మొబైల్‌టీమ్‌ల ఏర్పాట్లు ఎన్నికల నియమావళినను సరించి అనివార్యంగా జరుగుతాయి. వీటికి అదనంగా ఎన్నికల ఖర్చులను అంచనా వేయడానికి ఏర్పాటు చేసి షాడో టీమ్‌లూ, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లతోపాటు ఎక్కడికక్కడ చెక్‌పోస్టుల ఏర్పాటుతో పాటు ప్రజాస్వామ్యానికి నాలుగో మూలస్తంభమైన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు తమ మీడియా సంస్థల తరపున ప్రత్యేక నిఘా కమిటీలు వేసి రేయింబవళ్లూ తమ కెమెరాల డేగ కళ్లతో ఉప ఎన్నికల నిర్వహణ ప్రక్రియను పరిశీలిస్తుంటాయి. ఫ్రీ అండ్ ఫేర్ పోల్ కోసం ఎన్నికల కమిషన్ తీసుకునే ఇన్ని పకడ్బందీ చర్యల తర్వాత కూడా ఎన్నికల నిర్వహణలో అనేక అవకతవకలు తలెత్తుతున్నాయని, డబ్బు రూపంలో ప్రలోభాలు వరదలా ముంచెత్తుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతుండడం పట్ల స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన ఎన్నికల కమిషన్ తన పనితీరుని పునఃపరిశీలించుకోవాల్సిందేననే మేధావుల అభిప్రాయం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. సాధారణ ఎన్నికల నిర్వహణలో అక్కడక్కడ కొద్దోగొప్పో ఎన్నికల అవకతవకలు జరిగితే సర్దుకుపోవచ్చేమోకానీ కేవలం రాష్ట్రంలో జరిగే ఒకేఒక ఉప ఎన్నికను ఎన్నికల కమిషన్ ఎలాంటి ఎన్నికల ప్రలోభాలకు, అవకతవకలకు తావులేకుండా నిర్వహించలేకపోవడం దాని చిత్తశుద్ధినిప్రశ్నార్థకంగా మార్చేదేనని బుద్ధిజీవులనుకుంటున్నారు. నిజానికి మెజార్టీ ఉప ఎన్నికలు పార్టీల రాజకీయ ప్రయోజనాల పరిరక్షణకోసం అనివార్యంగా ప్రజలపై బలవంతంగా రుద్దబడుతున్నవే.సదరు ఉప ఎన్నికల్లో గెలుపుకోసం వందలకోట్ల రూపాయల విలువైన ప్రలోభాల వరదలో ఓటర్లను ముంచెత్తుతున్న వైనాన్ని పత్రికలూ,



ప్రసార మాధ్యమాలు చివరకు సోషల్ మీడియా కోడై కూయడం ద్వారా తేటతెల్లమవుతూనే ఉంది. ఎన్నికల ప్రచార సమయంలో పార్టీల జెండాలు, కండువాలతోసహా కొన్ని రాజకీయపార్టీల సొమ్మును పెద్దమొత్తంలో నిఘాసంస్థలు సీజ్ చేసినా, సాక్షాత్తూ ఓటర్లే ఏయే రాజకీయపార్టీల దగ్గర ఎంత నగదు తీసుకొని ఓట్లు వేశామో వివిధ ఎలక్ట్రానిక్ మీడియా ఛానెళ్ల ద్వారా బహిరంగ పరచడమే కాదు మాప్రాంతానికి ఇంకా డబ్బులు రాలేదని, డబ్బులిచ్చాకే తమ ఓట్లు వేస్తామని ధర్నాలకు దిగడాన్ని ప్రలోభాల రూపంలో డబ్బుల పంపిణీ ఎంతపెద్ద మొత్తంలో జరిగిందో సులభంగానే ఊహించవచ్చు. ఈ వార్తలకు బలంచేకూర్చే విధంగా ప్రధాన రాజకీయ పార్టీలు మీరు వందల కోట్లు ఖర్చు చేస్తున్నారంటే మీరే వందలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆరోపణలూ, ప్రత్యారోపణలతో మీడియా ముందు అక్కసు వెళ్లబోసుకున్నప్పటికీ నిజాయితీగా తమ ఆరోపణలను సాక్ష్యాధారాలతో ఎన్నికల కమిషన్ దృష్టిలోకి తీసుకోకపోవడానికి కారణం వారూ,వీరూ ఒకే తాను ముక్కలుగా కోట్ల రూపాయల ఖర్చుతో ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నం చేస్తుండడమేననే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. ఫలితంగా హుజురాబాద్, మునుగోడు ఉపఎన్నికలు ఖర్చులపరంగా దేశంలోనే అత్యంత ఖరీదైన ఉప ఎన్నికలుగా అపఖ్యాతిని మూటగట్టుకోవడం దురదృష్టకరంగా అభివర్ణించకతప్పదు. ఉప ఎన్నిక సమయంలో మంత్రులూ, శాసన సభ్యులూ నెలరోజుల పాటు అక్కడే తిష్టవేసి పసందైన విందులతో ఓటర్లను అలరించినా, వందలాది వాహనాలతో ఊరేగింపులు జరిపినా, వేల మందితో బహిరంగ సభలు నిర్వహించినా, రెండు నెలల పాటు మూడు వందల కోట్ల రూపాయల విలువైన మద్యాన్ని సదరు నియోజకవర్గాల్లో విక్రయించారని సర్కార్ లెక్కలే తేల్చి చెప్పినా, మటన్, చికెన్, భోజనాల రూపంలో కోట్ల రూపాయలు ధారబోసిన దృశ్యాలు టీవీల్లో, సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడమే కాకుండా పౌల్ట్రీ ఇండస్ట్రీ రెండు నెలల కాలంలో కోట్ల రూపాయలు చికెన్‌అమ్మకాల లెక్కలు విప్పిచెప్పినా, మటన్ మార్కెట్‌లో డిమాండ్ ఆల్‌టైమ్ రికార్డులను చెరిపేసిన వైనంతోపాటు ఓవరఆల్‌గా ఉప ఎన్నిక సమయంలో ఆ నియోజకవర్గం ప్రజల జీవన ప్రమాణాల స్థాయి పెరుగుదలతో కూడిన ఈ పెనుమార్పు విస్తుగొలుపేదేనని అంగీకరించక తప్పదు. మరీ ఆశ్చర్యకరమైన అంశమేమిటంటే ఇన్ని కోట్ల రూపాయలను స్వచ్ఛందంగా నియోజకవర్గ ప్రజలే ఖర్చుపెట్టారా? కానప్పుడు ఆ అజ్ఞాత దాతలెవరో తేల్చాల్సిన బాధ్యతెవరిది? సదరు ఉపఎన్నికల వ్యయం బ్రిటన్ లాంటి ఓ దేశ సాధారణ ఎన్నికల నిర్వహణ ఖర్చు కన్న ఎక్కువ కావడం బాధాకరమే. ఎన్నికల సంస్కరణల నిపుణుల అభిప్రాయం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటోంది.ఈనేపథ్యంలో ప్రధానరాజకీయ పార్టీలు అధికార బలంతో కోట్ల రూపాయల ఎన్నికల నిధులను వసూలు చేస్తున్నాయి.సదరు దాతల వివరాలు రహస్యంగా ఉంచడం అభ్యంతరకరమే.ఆ రాజకీయ పార్టీలే తాయిలాల పేరుతో కోట్ల రూపాయలను మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేసి ఓటర్లను ప్రలోభాల వరదలో ముంచెత్తి రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకోవడానికి ప్రయత్నిస్తున్న వైనం తోఫ్రీ అండ్ ఫేర్ పోల్ నేతిబీరకాయలో నెయ్యిచందంగా మారుతోంది. ఇకపోతే ఏతావాతా సదరు లెక్కలకు సహకరిస్తూ అవి సక్రమమైనవేనని ధృవీకరించి ఎన్నికల రికార్డుల్లో నిక్షిప్తంచేసిన ఎన్నికల అధికారుల తీరు బుద్ధిజీవులనే కాదు చైతన్యవంతులైన సామాన్య ప్రజలను సైతం ఆశ్చర్యచకితులను చేస్తోంది. ఒకవేళ అదే నిజమైతే ఉప ఎన్నికలలో భాగంగా చేసిన వందలకోట్ల ఖర్చులు ఎవరు చేసినట్టు? సదరు ఎన్నికల ఖర్చులను నిజాయితీగా రికార్డుచేయాల్సిన ఎన్నికల అధికారయంత్రాంగం నిమ్మకు నీరెత్తడానికి కారణమెవరు? తెలంగాణ బుద్ధిజీవులు, చైతన్యవంతులైన ప్రజలను ఉద్దేశించి ప్రశ్నించే మీ గొంతుకలకేమైంది? ప్రశ్నించండనే రాజకీయపార్టీల నేతలు ఈ ప్రశ్నలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదా? సాక్ష్యాలు, ఆధారాలు లేకుండా చర్యలుతీసుకోవడం అసాధ్యమని చెప్పే న్యాయస్థానాలకు సాక్ష్యాలు సమర్పించాల్సిన బాధ్యతెవరిది? సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమైన ఓటర్ల ప్రలోభాలకు సంబంధించిన వార్తలు, వీడియోలు న్యాయవ్యవస్థ సుమోటోగా స్పందించి తగు ఆదేశాలివ్వడానికి సరిపోవా?వందలకోట్లపై చిలుకు ఖర్చుచేసి ఎవరికివారు ఎంతో వ్యూహాత్మకంగా సదరు మొత్తాన్ని రూ.30 లక్షల లోపుకి కుదించి ఎన్నికల యంత్రాంగానికి సమర్పించిన వైనం సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రంగా మారిన సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్య వ్యవస్థ విజయానికి, సామాజిక న్యాయానికి అవరోధంగా మారుతున్న రాజకీయ అవినీతిని కూకటివేళ్లతో పెకిలించాల్సిందే. ●

# నకిలీ మినరల్ వాటర్ ప్లాంట్లతో హైటెక్ మోసం!

సి.హెచ్.ప్రతాప్

ప్రపంచంలో ఎక్కడ చూసినా మినరల్ వాటర్ హవా నడుస్తోంది. మినరల్ వాటర్, ప్యాకేజ్డ్ వాటర్, ఆల్కలైన్ వాటర్ అంటూ వివిధ కంపెనీలు ఆకర్షణీయమైన ప్యాకేజీలలో నీరు అమ్ముతూ అధిక లాభాలు గడిస్తున్నారు. ఇక అనేక కంపెనీలు వాడవాడలా నీటిశుద్ధిప్లాంట్లు ఏర్పాటు చేసి ఇరవై లీటర్లక్యాన్ నలభై నుంచి అరవై రూపాయలకు అమ్ముతున్నారు.ఆల్కలైన్ వాటర్ అయితే క్యానుధర నూరు నుండి నూట ఇరవై రూపాయలు పలుకుతోంది.మినరల్ వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేయాలంటే బ్యూరోఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారి అనుమతి తప్పనిసరి. అలాగే క్యాన్‌పై వారి బ్రాండ్ పేరుతోపాటు బిఐఎస్ వారి సర్టిఫికెట్ వివరాలను తప్పనిసరిగా ముద్రించాల్సి ఉంటుంది. బిఐఎస్ వారి నాణ్యతా ప్రమాణాలు కఠినతరంగా ఉంటాయి.పైగా ప్రతీ ఆరునెలలకు ఒకసారి బిఎస్ఐ వారి ఆమోదం పొందినా పరీక్షాశాలలో నీటినాణ్యత పరీక్షలు చేయించి ఆ వివరాలు బిఐఎస్‌కు సమర్పించాల్సి ఉంటుంది.ప్లాంట్‌లో మైక్రో బయాలజీ, కెమిస్ట్రి నిపుణులు పరీక్షలు చేసిన తర్వాత ప్రజలకు నీటినిసరఫరా చేయాలి.పిహెచ్‌స్థాయి పదికంటేతగ్గకుండా చూడాలి. ప్రతిరోజూ నీటిని సరఫరా చేసిన డబ్బాలను పొటాషియం ఫార్మాంగనేట్‌తో శుభ్రంచేయాలి. నీటిలో లవణ ఖనిజాలు వంటి మినరల్స్ఎంత ఉన్నాయో పరీక్షించిన తరువాత నీటిని విక్రయించాలి. వాటర్ ప్లాంట్‌లలో ప్రతి పదివేల లీటర్ల నీటిని ఒకసారి ఫిల్టర్లు మార్చాలని ప్రభుత్వ నిబంధనల ఉంది. కాని సింహభాగం మినరల్ వాటర్‌ప్లాంట్లు ఈ ప్రమాణాలను,నియమ నిబంధనలు గాలికొదిలేసి, ఎలాంటి అనుమతులు లేకుండా మినరల్ వాటర్‌ప్లాంట్లను నడుపుతున్నాయి. వీరు సరఫరా చేసే నీటి నాణ్యత అధమంగా ఉండి తాగడానికి కూడా పనికిరాదు. శరీరానికి మంచిచేసే ఖనిజాలను నీటిశుద్ధి ప్రక్రియద్వారా తీసి వేయబడటం వలన ఈ నీటిని సేవించేవారికి పలు అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. కాల్షియం, మెగ్నీషియం లోపం వలన ఎముకలు గుల్లబారిపోవడం,జాయింట్ నొప్పులు వంటి అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ఒకప్పుడు చేదబావి నీటిని తాగి వందేళ్లు నిండైన ఆరోగ్యంతో బతికిన ప్రజలు ఈనకిలీ మినరల్ నీటిని సేవించాక ముప్పైఏళ్లకే వివిధ రోగాల పాలవుతున్నారు. క్యాన్‌లను శుభ్రం చేయకుండానే నాణ్యత లేకుండా తయారు చేసిన నీటిని ప్రజలకు చేరవేస్తున్నారు. నిబంధనలు పాటించని ప్లాంట్లపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. పలువాటర్ ప్లాంట్ల నిర్వాహకులు నీటిని నామమాత్రంగా శుద్ధిచేసి ప్రజలకు సరఫరా చేస్తున్నారు.ప్రజలు కూడా మినరల్ వాటర్‌కు అలవాటుపడడంతో మోసం చేయడం వ్యాపారుల వంతు అయింది.ఐఎస్ఐ ముద్ర ఉన్న కంపెనీ బాటిల్స్ లీటర్ రూ.20అమ్ముతుంటే ఎలాంటి నాణ్యత లేని ప్రమాణాలు పాటించని కంపెనీల వాటర్ బాటిల్స్‌ను రూ.20కు విక్రయిస్తున్నారు.ఇంత జరుగుతున్నా ఆయా మున్సిపల్ కమిషనర్లు, ఆరోగ్యశాఖ అధికారులు చర్యలుతీసుకోవడం లేదు. నీటిని ఎలాంటి ప్రోసెసింగ్ చేయకుండానే నేరుగా తయారైన వాటర్ బాటిల్స్‌పై అధికమొత్తంలో మార్జిన్ ఇస్తున్నారు. దీంతో దుకాణదారులు కూడా నాసిరకం నీటి ఉత్పత్తులపైనే ఆసక్తి చూపుతున్నారు.ఫిర్యాదులు వచ్చినప్పుడుఅధికారులు తూతూ మంత్రంగా విచారణచేసి చేతులు దులుపుకుంటున్నారు. తర్వాత యధావిధిగా వ్యవహారం కొనసాగుతోంది.ప్రమాణాలు పాటించకుండా తయారైన నీటిని తాగితే కిడ్నీల్లో రాళ్లుఏర్పడుతాయని వైద్యులంటున్నారు. జీర్ణవ్యవస్థ దెబ్బతిని ఆహారనాళంపై పొక్కులు ఏర్పడుతాయంటున్నారు.తక్కువ పిహెచ్ ఉన్ననీటినితాగితే రక్తపోటుపై ప్రభావం చూపుతుందని, ఫ్లోరైడ్ అవశేషాలు ఉన్నట్లయితే జుట్టు,నాడీమండలం, కంటిచూపుపై ప్రభావంచూపే అవకాశముంటుందని డాక్టర్లు చెబుతున్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా ఈ మినరల్ వాటర్ ప్లాంట్ల పనితీరుపై నిఘా, నియంత్రణా వ్యవస్థను ఏర్పాటు చేసి నిబంధనలు నాణ్యత ప్రమాణాలను గాలికొదిలేసిన సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ●

# విపక్షాలకి అందివచ్చిన అదానీ అస్త్రం


శ్రీరామ్

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో మార్కెట్ ఆర్థికవ్యవస్థలలో అమలుచేస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలతో కార్పొరేట్ సంస్థలు కార్పొరేట్ బిజినెస్ టైకూన్‌లు రాత్రికిరాత్రే బిలియనీర్ల జాబితాలో చేరిపోయి వేలకోట్ల రూపాయల సంపదను పోగేసుకుంటున్నారు. భారతదేశంలో కూడా సరళీకరణ ఆర్థికసంస్కరణలు ప్రారంభమైన తర్వాత ఎంఆర్‌టిపి ఫెరా లాంటి నియంత్రణ చట్టాలు రద్దుచేసిన తర్వాత భారతదేశం అమెరికా,చైనాల తర్వాత ప్రపంచంలో మూడవ అతి పెద్ద కుబేరులు ఉన్నదేశంగా ఎదిగింది అనేది గణాంకాలు చెప్తున్నాయి.2020లో భారతదేశంలో102మంది కుబేరులు ఉంటే 2022 నాటికి వారిసంఖ్య 166 పెరగడమే కాదు టాప్ 100మంది కుబేరుల సంపద 54.12 లక్షల కోట్లకి పెరిగింది. ఇది భారతదేశ బడ్జెట్ కంటే ఎక్కువఅని ఆక్స్‌ఫామ్ నివేదిక ఇటీవల వెల్లడించింది. 2022 మధ్యకాలంలో భారతదేశంలోని కుబేరుల ఒకరోజు సంపద 3608 కోట్లుగా ఉంది. అంటే వారి సంపద ఏస్థాయిలో వృద్ధి చెందిందో అర్థం అవుతుంది. ప్రపంచంతోపాటు భారతదేశం కూడా కొవిడ్ కష్టకాలంలో సామాన్య ప్రజలు ఉపాధి ఉద్యోగాలు ఆదాయాలు కోల్పోతే గౌతమ్ అదానీ మాత్రం ఈ మూడు సంవత్సరాల కాలంలో తన సంపదని 25 బిలియన్ డాలర్ల నుండి 125 బిలియన్ డాలర్లకి పెంచుకోవడమే కాదు ప్రతిరోజూ ఈ గుజరాతీ కార్పొరేట్ దిగ్గజం సంపద 1612 కోట్ల రూపాయలకు చేరటానికి ప్రపంచంలోనే మూడో కుబేరుడుగా ఎదగటానికి మోడీ ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహకాలు రాయితీలు ప్రభుత్వ ద్రవ్యసంస్థలు ఇచ్చిన రుణాలే అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ రెండు కలిసి లక్ష కోట్ల రూపాయలకుపైగా అదానీగ్రూప్ ఆఫ్ కంపెనీస్‌కి అప్పులుగా ఇచ్చాయని చెబుతున్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు ఎనర్జీ ప్రాజెక్టులు, బొగ్గు గనులు, విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు అదానీకి కట్టబెట్టడం వలన ప్రపంచ కుబేరుల జాబితాలో చేరిపోయాడు. టాటా, బిర్లా, అంబానీ, కిర్లోస్కర్, జిందాల్ హిందూజాల కుటుంబానికి బిలియనీర్ల జాబితాలో చేరటానికి దశాబ్దాల కాలంపడితే అనతికాలంలోనే గౌతమ్ అదానీ బిలియనీర్ల జాబితాలో చేరటమే కాదు ప్రపంచంలో మూడో అతిపెద్ద కుబేరుడుగా ఎదిగిన క్రమాన్ని అమెరికాకి చెందిన పెట్టుబడుల పరిశోధక సంస్థ హిండెన్‌బర్గ్ రెండు సంవత్సరాల తన అధ్యయనం తర్వాత 88 ప్రశ్నలతో తన నివేదికను బయటపెట్టింది. గౌతమ్ అదానీ కంపెనీలో కీలక భాగస్వామి అయిన తన సోదరుడు వినోద్ అదానీ సహకారంతో 38 డొల్ల కంపెనీలు ఏర్పాటుచేసి అకౌంటింగ్‌లో మోసాలకు





పాల్పడడం ద్వారా వేల కోట్ల రూపాయలు ఆర్జించాడని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆరోపిస్తుంది. మారిషస్ సైప్రస్ లాంటి దేశాలలో డొల్లకంపెనీలు ఏర్పాటు చేసి మోసాలకు పాల్పడినవారు అనే ఆరోపణలను అదానీ గ్రూప్ ఎదుర్కొంటుంది. 1992లో హర్షద్ మెహతా హవాలా కుంభకోణం 2001లో కేతన్ ఫరేక్ మోసాలు లాగే అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీలు మోసాలకు పాల్పడుతున్నాయని హిండెన్‌బర్గ్ సంస్థ ఆరోపణల నేపథ్యంలో లక్షల కోట్ల రూపాయల అదానీ సంపద ఆవిరవటమే కాదు ఆ ప్రభావం భారతీయ స్టాక్ మార్కెట్లపై కూడా పడింది. హిండెన్‌బర్గ్ అదానీ గ్రూప్ సంస్థలకి సంధించిన 88ప్రశ్నలకు 413 పేజీలతో సమాధానం ఇస్తూ అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ సంస్థ భారతదేశంపై చేసినదాడిగా అభివర్ణించింది. కానీ జాతీయవాదం ముసుగులో తమ తప్పిదాలను మోసాలను కప్పిపుచ్చుకోలేరని ఘాటైన స్పందన హిండెన్‌బర్గ్ ఇవ్వటం విశేషం. యూపిఏ పరిపాలనా కాలంలో 2జి స్పెక్ట్రమ్ బొగ్గు కుంభకోణాలతో అప్పటి ప్రభుత్వం తన ప్రతిష్టను కోల్పోయి అధికారానికి దూరమైంది. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్షాలు రఫెల్ యుద్ధ విమానాల కొనుగోలులో కుంభకోణం జరిగింది అనే ఆరోపణలతో పాటు మరికొన్ని ఆరోపణలు చేసినా అదానీ లాంటి కార్పొరేట్ సంస్థలు వేలాది కోట్లరూపాయలు ఆర్జిస్తున్నా అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు, కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్నా దేశంలో మోడీప్రభ మసకబారలేదు. తాము అవినీతి రహిత పాలన అందిస్తున్నామని మోడీ గర్వంగా అనేక సందర్భాలలో ప్రకటించారు. కానీ శీతాకాల బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో అదానీ గ్రూప్ కంపెనీలు అక్రమాలకు పాల్పడటానికి మోడీ సహాయసహకారాలు అందించారనే ఆరోపణలను పార్లమెంటు సాక్షిగా ఎదుర్కోవల్సి ఉంటుంది. ప్రతిపక్షాలు అదానీ అస్త్రాన్ని ఉపయోగించి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెడుతూ నిజాలని నిగ్గుతేల్చడానికి జెపిసి( జాయింట్ పార్లమెంటరీ కమిటీ)ని వేయాలని డిమాండ్ చేస్తున్నాయి. తొమ్మిది రాష్ట్రాలకు ఎన్నికలు 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ ఆరోపణలు ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడేసి ఇరుకునపెట్టే అవకాశం ఉంది కాబట్టి అదానీ వ్యవహారం దేశ ఆర్థికవ్యవస్థను దెబ్బతీయంగా చర్యలు తీసుకోవడంతోపాటు ఈవ్యవహారం ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీయకుండా మోడీప్రభుత్వం చర్యలుచేపట్టాలి. ప్రతిక్షాలు అడుగుతున్నాయని కాదు ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా అదానీ వ్యవహారంపై పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలి. అదేవిధంగా కార్పొరేట్ శక్తుల సంపదను లాభాలను కూడా ప్రజాప్రభుత్వాలు నియంత్రించాలి.చైనా జాతీయతను సవాల్ చేసేస్థాయికి ఎదిగిన యాంట్ అధినేత జాక్‌మానే చైనా తన నియంత్రణలోకి తీసుకుంది. భారత ప్రభుత్వం కూడా విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా కొన్నిసార్లు కఠిన నిర్ణయాలు తీసుకున్నప్పుడే వారు చెబుతున్న జాతీయ వాదాన్ని వారి దేశభక్తిని ప్రజలు విశ్వసిస్తారు. ●




# 'హోం'కు రూ.9,599 కోట్ల బడ్జెట్

- గత యేడాదితో పోలిస్తే రూ.284 కోట్లు అదనం
- పోలీసుల పనితీరును ప్రశంసిస్తూ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ప్రసంగం

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో 2023..2024 ఏడాదికిగానూ హోం శాఖకు 9,599 కోట్ల రూపాయలను సర్కారు కేటాయించింది. గత ఏడాదితో పోలిస్తే ఈ కేటాయింపులు 284 కోట్ల రూపాయలు అదనంగా వుండడం గమనార్హం. ఈ కేటాయింపులపై ఆర్థిక మంత్రి హరీష్ రావు శాసనసభలో సోమవారం మాట్లాడుతూ పోలీసు శాఖ పనితీరును ప్రశంసించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు బేషుగ్గా వున్నాయని, ఇందుకు పోలీసుల కృషి కారణమని అభినందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు నిరంతరం మెరుగ్గా వుండాన్నదే సిఎం కెసిఆర్ లక్ష్యమని, ఈ క్రమంలోనే పోలీసు శాఖకు తెలంగాణ ఏర్పడ్డ తొలినాళ్లలోనే అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఆర్తులను రక్షించడంతో పాటు ధూర్తులను శిక్షించాలన్నదే తమ సిద్దాంతమని మంత్రి హరీష్ రావు తెలిపారు. రాష్ట్రంలో మత ఘర్షణలు లేకుండా చేయడంలో తమ సర్కారు విజయం సాధించిందని, ఇదే సమయంలో మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రకటించిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు సవ్యంగా వుండడంతో తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ అంతకంతకూ పెరుగుతుందని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయని హరీష్ రావు తెలిపారు. పోలీసు శాఖను పటిష్టం పరచడంలో భాగంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో మెగాసిటీ పోలీసింగ్‌గా పరిగణించి మరింత బలో పేతం చేయాలని తమ సర్కారు నిర్ణయించిందని హరీష్ రావు తెలిపారు, ఇందు కోసం ఈ మూడు కమిషనరేట్లలో కొత్తగా 56 శాంతి భద్రతల పోలీసు స్టేషన్లు, ఐదు శాంతి భద్రతల డివిజన్లు, 19 ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు, నాలుగు ట్రాఫిక్ ఎసిపి డివిజన్లు, రెండు ట్రాఫిక్ డిసిపి జోన్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.



ఇదే సమయంలో రాష్ట్రంలో మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో, సైబర్ నేరాల భరతం పట్టేందుకు సైబర్ సేఫ్టీ బ్యూరోలను ఏర్పాటు చేశామని హరీష్ రావు వెల్లడించారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన అధునాతన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను గత ఏడాది ఆగస్టు నెలలో ప్రారంభించామని, ఇందులో అధునాతన వ్యవస్థలు వున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో నిఘా వ్యవస్థను పటిష్టం చేసేందుకు 9.80 లక్షల సిసి కెమెరాలను ఏర్పాటు చేశామని, గత ఏడాదితో పోలిస్తే వీటి సంఖ్య మరో లక్ష పెరిగిందని, దేశంలో ఇంతటి స్థాయిలో సిసి కెమెరాలు మరే రాష్ట్రంలోనూ లేవని ఆయన వెల్లడించారు. ఇదే సమయంలో ప్రభుత్వ కొత్తగా 31,198 పోలీసు ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని, పోలీసు నియామకాల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ క్రమంలోనే తెలంగాణ పోలీసు శాఖకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులు అందాయని, రాష్ట్ర పోలీసు శాఖ ప్రస్తుతం దేశానికి రోల్ మాడల్‌గా వుందని హరీష్ రావు తెలిపారు. విపత్తుల సమాయ నిర్వహణ విభాగం (అగ్నిమాపక శాఖ) మరింత పటిష్టంగా వుండేందుకు గత ఏడాది కొత్తగా 18 ఫైర్ స్టేషన్లను ఏర్పాటు చేశామని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఫైర్ స్టేషన్లు వున్నట్లయ్యిందని ఆయన తెలిపారు. అగ్నిమాపక శాఖ జారీచేసే లైసెన్స్‌లను ఆన్‌లైన్ ద్వారానే ఇచ్చేలా వెబ్ పోర్టల్ ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు.

### హోం శాఖ కేటాయింపుల్లో భీముని వాటా పోలీసు శాఖదే

ఇదిలావుండగా ఈసారి బడ్జెట్‌లో హోం శాఖకు జరిగిన కేటాయింపులు 9599 కోట్ల రూపాయలు వున్నాయి. హోం శాఖ పరిధిలోకి వచ్చే పోలీసు, జైళ్లు, అగ్నిమాపక విభాగం, ఎస్‌పిఎఫ్, జువనైల్ హోం విభాగాలకు ఈ నిధులను కేటాయిస్తారు. అయితే మొత్తం బడ్జెట్‌లో భీముని వాటా పోలీసు శాఖకే కేటాయింపులు జరుగు తాయనడం తెలిసిందే. హోం శాఖలో పెద్దదైన విభాగం పోలీసు శాఖ కావడంతో ఈ విభాగానికి కేటాయింపులు కూడా భారీగానే వుంటాయి. ఇక పోలీసు శాఖకు జరిగే కేటాయింపుల్లో ఎక్కువగా హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనరేట్‌కు, ఆ తరువాత సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లకు కేటాయింపులు వుంటాయి.

ఆ తరువాత నిఘా విభాగం, డిజిపి కార్యాలయం తదితర విభాగాలకు కేటాయింపులు వుంటాయి. ఈసారి పోలీసు శాఖలో కొత్తగా డిసిపి, ఎసిపి స్థాయి పోస్టులు, శాంతి భద్రతల పోలీసు స్టేషన్లు, ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు రావడంతో పోలీసు శాఖకు అదనపు కేటాయింపులు జరగడం విశేషం. ఇదే సమయంలో అగ్నిమాపక శాఖకు కూడా ఈసారి కేటాయింపులు గతంతో పోలిస్తే కొంతమేర పెరిగాయని చెబుతున్నారు. కొత్తగా 18 ఫైర్ స్టేషన్లను ఏర్పాటు చేయడంతో కేటాయింపులు పెరిగాయి.

## మండలిలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన మంత్రి ప్రశాంత్‌రెడ్డి

### గంట 45 నిమిషాలపాటు ప్రసంగాన్ని చదివిన మంత్రి

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన 2023-24 సంవత్సర రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను శాసనమండలిలో ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు తరఫున రోడ్లు భవనాలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి



వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రవేశ పెట్టారు. సోమవారం ఉదయం 10.30 గంటలకు సభ ప్రారంభం కాగానే వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మంత్రిని ఆదేశించారు. దీంతో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను మంత్రి ప్రశాంత్‌రెడ్డి సభలో ప్రవేశ పెట్టారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ. 2,90,396 కోట్ల వ్యయాన్ని ప్రతిపాదిస్తున్నట్టు మంత్రి తెలిపారు. అందులో రెవెన్యూ వ్యయం రూ. 2,11,685 కోట్లు కాగా క్యాపిటల్ వ్యయం రూ. 37,525 కోట్లుగా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. గంట 45 నిమిషాల పాటు మంత్రి ప్రశాంత్‌రెడ్డి బడ్జెట్‌లోని వివరాలను సభ్యులకు చదివి వినిపించారు. మంత్రి బడ్జెట్ ప్రసంగం ముగిసిన వెంటనే సభను బుధవారానికి వాయిదా వేస్తున్నట్టు చైర్మన్ సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు.

## రెవెన్యూ రాబడి రూ.2,16,566 కోట్లు

### రెవెన్యూ వ్యయం రూ,2,11,685 కోట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 5:** సాధించిన దానికి సంతృప్తి చెంది అక్కడే ఆగిపోకుండా సరికొత్త లక్ష్యాలతో ముందడుగు వేస్తామని భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి హరీశ్‌రావు.... మొత్తం బడ్జెట్‌లో రెవెన్యూ రాబడి రూ.2,16,566 కోట్లు, మూలధన రాబడి రూ.55,278 కోట్లుగా ప్రతిపాదించారు. రెవెన్యూ రాబడిలో పన్నుల ద్వారా రూ.1,31,028 కోట్లు, పన్నేతర ఆదాయం రూ.22,808 కోట్లు వస్తుందని అంచనా వేశారు. కేంద్ర పన్నుల్లో వాటా రూ.21,470 కోట్లు,గ్రాంట్ల ద్వారా రూ.41,259 కోట్లు వస్తాయని తెలిపారు. రుణాల ద్వారా రూ.46,317 కోట్లు సమకూర్చుకుంటామని స్పష్టం చేశారు.

మొత్తం ఆదాయంలో రెవెన్యూ వ్యయం రూ.2,11,685 కోట్లుగా ఉంటుందన్న సర్కార్... మూలధన వ్యయం రూ.37,525 కోట్లని పేర్కొంది. రుణాలు,అడ్వాన్సుల చెల్లింపులకు రూ.28,479 కోట్లు, మూలధన పంపిణీ రూ.12,606 కోట్లని ప్రతిపాదించారు.

ఖర్చులు పోనూ రెవెన్యూ మిగులు రూ.4881 కోట్లుగా ఉంటుందని ప్రతిపాదించిన సర్కార్,ద్రవ్య లోటు రూ.38,234 కోట్లుగా అంచనా వేసింది. రాష్ట్ర తలసరి ఆదాయం 2022-23లో రూ.3,17,115 ఉండవచ్చన సర్కారు... ఇది జాతీయ సగటు అయిన రూ.1,70,620 కంటే 86శాతం ఎక్కువని స్పష్టం చేసింది.

## ఏ శాఖకు ఎంతెంత!


(రూ. కోట్లలో)

షెడ్యూల్ కులాల ప్రత్యేక ప్రగతినిధి రూ.36,750
రహదారులు రూ.2500
పరిశ్రమల శాఖ రూ.4037
హోం శాఖ రూ.9599
కెసిఆర్ న్యూట్రిషన్ కిట్‌కు రూ.200
పల్లె, పట్టణ ప్రగతికి రూ.4834
డబుల్ బెడ్ రూం ఇళ్ల రూ.12000
ఆరోగ్యశ్రీకి రూ.14063
రుణమాఫీకి రూ.6385
మైనార్టీ సంక్షేమానికి రూ.2200
రైతు భీమా రూ.1589
దళితబంధు రూ.17,700
కొత్త నియమించే ఉద్యోగుల జీతభత్యాలు రూ.1000
మెట్రోరైలు ప్రాజెక్టు కోసం రూ.1500
ఎయిర్‌పోర్టు మెట్రో కనెక్టివిటీ రూ.500
ఓల్ట్ సిటీ మెట్రో కనెక్టివిటీ రూ.500
యాదాద్రి ఆలయ అభివృద్ధికి రూ.500
మూసి రివర్ ఫ్రంట్ అభివృద్ధి రూ.200
మహిళా వర్సిటీ రూ.100

## విద్యకు స్వల్పంగా పెరిగిన బడ్జెట్

- గతేడాది 6.24 % కాగా, ఈసారి 6.57 % కేటాయింపు
- మన ఊరు- మన బడికి పెంచని నిధులు
- మహిళా యూనివర్శిటీకి రూ. 100 కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్య శాఖకు గత ఏడాది కంటే స్వల్పంగా నిధులను పెంచారు. గత ఏడాది రూ. 16,043 కోట్లు కేటాయించగా.. ఈ ఏడాది ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో రూ. 19,093 కోట్లను కేటాయించినట్టు ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రకటించారు. గత ఏడాది బడ్జెట్‌లో 6.24 శాతం నిధులు కేటాయించగా.. ఈ ఏడాది మొత్తం బడ్జెట్‌లో 6.57 శాతం నిధులను కేటాయించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది రూ. 3050 కోట్లు ఎక్కువగా కేటాయించారు. మొత్తం బడ్జెట్ నిధుల్లో శాతంగా చూస్తే గత ఏడాది కంటే స్వల్పంగా పెరిగింది. అయితే విద్యా శాఖకు కేటాయింపులపై విద్యార్థి సంఘాలతోపాటు అధ్యాపక సంఘాలు పెదవి విరుస్తున్నాయి. విద్యారంగానికి కనీసం 20 నుంచి 30 శాతం నిధులను కేటాయించాల్సి ఉండగా.. కనీసం 7 శాతం నిధులను కూడా కేటాయించలేదని సంఘాలు మండిపడు తున్నాయి. గత ఏడాది 2022-23లో విద్యాశాఖకు రూ. 16,043 కోట్లు కేటాయించగా.. ఈ ఏడాది 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 19,093 కోట్లు కేటాయించారు. గత ఏడాది కంటే 0.33 శాతం అదనంగా నిధులు కేటాయించారు. అయితే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా మన ఊరు- మన బడి కార్యక్రమాన్ని ప్రత్యేక పథకంగా ప్రారంభించి కొనసాగస్తున్నారు. గత ఏడాదిలోనే ఇందుకోసం రూ. 3497 కోట్లను కేటాయించారు. రాష్ట్రంలోని 26వేల ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం రూ. 7297 కోట్లను కేటాయిస్తున్నట్టు గత ఏడాది ప్రకటించారు. అయితే ఈ ఏడాది ఎంత మేరకు నిదులను ఖర్చు చేస్తారనే విషయాన్ని బడ్జెట్‌లో స్పష్టం చేయలేదు. గత ఏడాది 9123 పాఠశాలలకు రూ. 3497 కోట్లను కేటాయించారు. మిగిలిన వాటిని వివిధ దశల్లో అభివృద్ధి చేయాలని.. ఇందుకోసం మొత్తంగా 7297 కోట్లను కేటాయించినట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఏడాది మహిళా యూనివర్సిటీ కోసం రూ. 100 కోట్లు కేటాయించారు. గత ఏడాది కూడా కేటాయించినప్పటికీ ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు.ఈ ఏడాది మరోసారి రూ. 100 కోట్లను కేటాయిస్తున్నట్టు బడ్జెట్‌లో ప్రకటించారు. ఈ ఏడాది విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతుల కల్పనకు రూ. 500 కోట్లను ప్రత్యేకంగా కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీకి రూ. 20 కోట్లను కేటాయించారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల భవనాల కోసం రూ. 9 కోట్లను కేటాయించారు. ప్రభుత్వ పరీక్షల నిర్వహణ కోసం రూ. 30 కోట్లను కేటాయించగా.. టెక్స్‌బుక్స్ ప్రెస్‌కు రూ. 73 కోట్లను కేటాయించారు. ఈ ఏడాది విద్యా శాఖకు రూ. 19,093 కోట్లను కేటాయించారు. పాఠశాల విద్యకు 16,092 కోట్లు.. ఉన్నతవిద్యకు రూ.2,541 కోట్లు.. సాంకేతికవిద్యకు రూ. 459 కోట్లు కేటాయించారు. సోమవారం ప్రకటించిన బడ్జెట్‌లో పాఠశాల విద్యకు 5.54 శాతం నిధులను కేటాయించగా.. ఉన్నత విద్యకు 1శాతమే నిధులను కేటాయించారు.



## వైద్య ఆరోగ్య శాఖకు రూ.12,161 కోట్లు

- గత యేడాది కంటే రూ. 1,450 కోట్లు పెంపు
- కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రూ. 1,033 కోట్లు..
- కెసిఆర్ అమ్మఒడికి రూ. 325 కోట్లు కేటాయింపు
- సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలకు రూ. 500 కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రవేశ పెట్టిన 2023-24 వార్షిక బడ్జెట్‌లో వైద్య, ఆరోగ్య శాఖకు గత ఏడాది కంటే నిధులను పెంచారు. ఈ ఏడాది రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలను చేపట్టనున్న నేపథ్యంలో గత ఏడాది కంటే రూ. 1450 కోట్లను అదనంగా కేటాయించారు. గత ఏడాది(2022-23) రూ. 10,711 కోట్లు కేటాయించగా.. ఈ ఏడాది 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 12,161 కోట్లను కేటాయించారు. అయితే గత ఏడాది మొత్తం బడ్జెట్‌లో 4.3 శాతం నిధులను కేటాయించగా..ఈ ఏడాది 4.4 శాతం నిధులను కేటాయించింది. గత ఏడాది మొత్తం రాష్ట్ర బడ్జెట్ రూ. 2,56,958 కోట్లలో వైద్య, ఆరోగ్య శాఖకు రూ. 10,711 కోట్లను కేటాయించగా.. ఈ ఏడాది 2,90, 396 కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెట్టగా.. అందులో వైద్య, ఆరోగ్య శాఖకు రూ. 12,161 కోట్లు కేటాయించారు. అయితే ఈ ఏడాది మొత్తం బడ్జెట్‌లో వైద్య, ఆరోగ్య శాఖకు 4.4 శాతం నిధులు కేటాయించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో గత ఏడాది 8 వైద్య కాలేజీలను ఆసిఫాబాద్, భూపాలపల్లి, వికారాబాద్, సిరిసిల్ల, జనగామ, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ ఏడాది మరో 9 కొత్త మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. వీటి నిర్మాణం కోసం బడ్జెట్‌లో రూ. 1033 కోట్లు కేటాయించింది. వాటితోపాటు రాష్ట్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం కోసం రూ. 500 కోట్లను కేటాయించారు. కేసీఆర్ అమ్మఒడి పథకం కోసం ప్రత్యేకంగా రూ. 325.36 కోట్లను.. కేసీఆర్ కిట్ కోసం రూ. 150.94 కోట్లను కేటాయించారు. ఈ ఏడాది నుంచి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్‌ను రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ అమలు చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం రూ. 200 కోట్లను కేటాయించగా.. రాష్ట్రంలో 4 లక్షల మంది గర్భిణీలకు ప్రయోజనం కలగనుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ముందుల కొనుగోలు కోసం ప్రత్యేకంగా రూ. 377.43 కోట్లను కేటాయించారు. రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్ కాలేజీలను ప్రారంభించనున్నారు. కొత్తగా మరో 100 బస్తీ దవఖానాలను ఏర్పాటు చేయనున్నారు.



## పట్టణ, పల్లె ప్రగతి నిధులు నేరుగా స్థానిక సంస్థల ఖాతాల్లోకి

### పంచాయతీరాజ్ శాఖకు రూ.31,426 కోట్లు

### స్థానిక సంస్థలకు మరో శుభవార్త తెలిపిన ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖకు అత్యధికంగా బడ్జెట్‌ను కేటాయించింది. రూ.31,426కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థలకు మరో శుభవార్తను



తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి నిధులతో పాటు, ఫైనాన్స్ కమిషన్ నిధులను కూడా స్థానిక సంస్థల ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేయాలని సిఎం కెసిఆర్ నిర్ణయించినట్లు ఆర్థిక మంత్రి హరీష్‌రావు వెల్లడించారు. ఈ సంస్కరణ వల్ల స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఫైనాన్స్, ట్రెజరీలు ఆమోదం కోసం వేచి చూడకుండా, స్వతంత్రంగా నిధులు వినియోగించుకునే అవకాశం కలుగుతుంది. 2022-23లో స్వచ్ఛ భారత్ మిషన్‌లో తెలంగాణ గ్రామాలు 13 జాతీయ అవార్డులు దక్కించుకుందన్నారు. తెలంగాణ ఏర్పాటు అయనప్పటి నుంచి రూ.4209కోట్లతో 8160కిలోమీటర్ల మేర రహదారులను అభివృద్ధి చేశామన్నారు. వీటాఇలో 6075 రోడ్లు పంచాయతీరాజ్ శాఖకు సంబంధించినవి . దెబ్బ తిన్న పంచాయతీరాజ్ పాత రోడ్ల మరమత్తులు, నిర్వహణ కోసం రూ.2000కోట్ల కేటాయించారు. మొత్తం పంచాయతీరాజ్‌కు శాఖకు సంబంధించి రూ.31,426కోట్లను ప్రతిపాదించారు.



2023-24 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రతుల బ్యాగ్‌ను సిఎం కెసిఆర్‌కు అందజేస్తున్న మంత్రి హరీశ్‌రావు

## ఆసరా పెన్షన్లకు రూ.272కోట్లు అదనపు కేటాయింపులు

### రూ.12000 కోట్లు కేటాయింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆసరాల పెన్షన్లకు గత యేడాది కంటే రూ.272కోట్లు అధికంగా కేటాయింపులు చేసింది. గత బడ్జెట్‌లో ఆసరా పెన్షన్లకు రూ.11,728కోట్లు కేటాయింపులు చేయగా, ప్రస్తుతం 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.12000కోట్లను కేటాయింపులు చేసింది.

దాదాపు గత బడ్జెట్‌లో కేటాయించిన దానికంటే ప్రస్తుతం సంవత్సరం రూ.272కోట్లు అదనంగా కేటాయింపులు చేసింది. తెలంగాణ ప్రభుత్వం రూ.2016, రూ.3016 రూపాయల పెన్షన్ ఇస్తుంది. 2014లో పెన్షన్ దారుల సంఖ్య 29,21, 828 మందికి రూ.861 కోట్లు ఖర్చు అయ్యేవి. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత 44,12,882 మందికి పెంచారు. దీని కోసం రూ.11,626 కోట్లు కేటాయించిది. ఇక 57సంవత్సరాలు నిండి తరువాత పెన్షన్ ఇస్తున్నారు. 2022లో కొత్తగా 8,96,592 మందికి మంజూరు చేశారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి రూ.54,989 కోట్ల రూపాయలను ఆసరా పెన్షన్ లబ్దిదారులకు అందించారు.

## పురపాలక శాఖకు రూ.11,372 కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రోజురోజుకు పట్టణీకరణ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాల కోసం పట్టణాలను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకుని వెళ్తున్నట్లు, అందులో భాగంగానే పురపాలక శాఖకు రూ.11,372కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు, హైదరాబాద్‌తో సహా ఇతర మున్సిపల్ కార్పోరేషన్‌లకు ఇప్పటి వరకు ప్రభుత్వం రూ.3855కోట్ల రూపాయలను నిధులను ఇచ్చింది. ఈ పథకం ద్వారా పట్టణాల్లో పారిశుధ్య, పచ్చదనం,మెరుగైన పౌరసలు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌లో 144 సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెటల నిర్మాణాల రూ.522 కోట్లతో చేపట్టింది. పనులు శరవేగంగా జరుగుతున్నాయి. శ్మశానాలకు ఆధునిక వసతులను వైకుంఠదామలుగా మార్చేందుకు ఇప్పటికే రూ.346కోట్ల కేటాయించడం జరిగింది.

ఎస్ఆర్‌డిపి పనులలో భాగంగా 42కీలక రహదారులు, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ఆర్‌ఓబిలను అభివృద్ధి చేపట్టింది. రూ.275కోట్ల లింక్ రోడ్డు నిర్మాణాలను పూర్తిచేసింది. విమానశ్రయంలో సంవత్సరానికి 4కోట్ల మంది ప్రయాణం చేసిన సరిపడే విధంగా విమానశ్రయ విస్తరణ పనులు రూ.7500కోట్లు జరుగుతున్నాయన్నారు. రాయదుర్గం నుంచి శంషాబాద్ వరకు 31 కిలోమీటర్ల మేర రూ.6250కోట్లతోపనులు చేపట్టింది. ఈ ప్రాజెక్టు పనులను రాష్ట్ర ప్రభుత్వం సొంత నిధులతో వచ్చే మూడుసంవత్సరాలలో పూర్తిచేయనుందన్నారు.

ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న జనాభాకు తాగునీటి సరఫరా చేసే ప్రాజెక్టు పనులు హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ సంస్థకురూ.1956 కోట్లు పనులు చేపట్టింది. జిహెచ్ఎంసి పరిధిలో ఇండ్లనిర్మాణాలు జరుగుతున్నాయి. జాతీయ స్థాయిలో స్వచ్ఛత లీగ్‌లో కోరుట్ల, ఆలంపూర్, ఫిర్యాదిగూడ అవార్డు గెలుచుకుంది. దేశంలో పట్టణాభివృద్ధిలో అవార్డులు అందుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. పురపాలక శాఖకు ప్రస్తుత బడ్జెట్‌లో రూ.11,372కోట్లను కేటాయింపులు చేసినట్లు తెలిపారు.

## ఐటీ, పరిశ్రమల శాఖకు రూ.4,037 కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు స్వర్గదామంగా మారిందని ఆర్థిక మంత్రి హరీష్‌రావు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన టిఎస్‌ఐపాస్ చట్టం విప్లవాత్మకమైన మార్పులను తీసుకుని వచ్చింది. పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతుల ప్రక్రియ అత్యంత సులభతరంగా మారిందన్నారు. 24గంటల విద్యుత్, మెరుగైన, శాంతి భద్రతలు, స్థిరమైన, సమర్థవంతమైన పరిపాలన నెలకొన్నందున జాతీయ, అంతర్జాతీయ స్థాయి దిగ్గజ సంస్థల తెలంగాణకు తరలివస్తున్నాయి. టిఎస్ ఐపాస్ ద్వారా ఇప్పటి వరకు 22,110 పరిశ్రమలకు అనుమతులు లభించాయి. గత ఎనిమిదిన్నరేండ్లుగా ఐటి, ఇతర పారిశ్రామిక రంగాలలో 40బిలియన్ యుఎస్‌డిపైగా పెట్టుబడులను ఆకర్షించింది. 22లక్షల 35వేల ఉద్యోగాలు కలిగాయన్నారు. ఐటి రంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వరంగల్, కరీంనగర్, ఖమ్మంలలో ఐటి టవర్లను నిర్మించింది. వినూత్న ఆవిష్కరణలో ముందుకు వచ్చే ఔత్సాహికయువ పారిశ్రామిక వేత్తలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. వారి ఆలోచనలను ఆవిష్కరణలుగా మలచుకొనేందుకు, సామాజికంగా ఉపయోగపడే ఉత్పత్తుల రూపలక్పనకు టి హబ్, వీహబ్, టీ వర్క్స్, రీచ్ సంస్థల ద్వారా అండదంలు అందిస్తుంది. సూక్ష్మ, మధ్యతరగతి పరిశ్రమలకు సంబంధించి దండుమల్కాపూర్‌లో గ్రీన్ పార్కును 570 ఎకరాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. పరిశ్రమల శాఖకు ఈ బడ్జెట్‌లో రూ.4037కోట్ల రూపాయలను ప్రతిపాదించినట్లు ఆర్థిక మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు.



# రైతుల రుణమాఫీ కోసం రూ. 6,385 కోట్లు



- రైతు బంధుకు రూ.275 కోట్లు అదనం
- రైతు బీమాకు రూ.123 కోట్లు పెంపు
- రోడ్ల మరమ్మతుకు రూ.4,500 కోట్లు
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు రూ.919 కోట్లు పెంపు
- కెసిఆర్ న్యూట్రిషన్ కిట్‌కు రూ.200 కోట్లు
- కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్‌లకు రూ.460 కోట్లు అదనం
- సొంత జాగాలో ఇళ్లు నిర్మించుకునేవారికి రూ.3లక్షలు
- మీడియాతో మాట్లాడిన మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 6:** రాష్ట్రంలోని రైతులకు ఆర్థిక మంత్రి హరీశ్‌రావు శుభవార్త వినిపించారు. 2023–24 బడ్జెట్‌లో రైతుల రుణమాఫీ కోసం రూ.6,385 కోట్లు కేటాయించామన్నారు. రూ.90వేల వరకు ఉన్న రుణాలను మాఫీ చేయనున్నట్లు ప్రకటించారు. బడ్జెట్ ప్రసంగం ముగిసిన అనంతరం సోషియా ఎకనమిక్ సర్వే విడుదల సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.... ఈ విషయాన్ని వెల్లడించారు. రైతు బంధు పథకానికి కూడా రూ.275 కోట్లు పెరిగాయన్నారు. రైతు బీమా పథకానికి రూ.123 కోట్లు పెంచామన్నారు. ఫీజు రియింబర్స్‌మెంట్,మెస్ నిధులను రూ.4,690 కోట్ల నుంచి రూ.5,609 కోట్లకు పెంచామని తెలిపారు. మొత్తంగా రూ.919 కోట్లు పెరిగిందన్నారు. 33 జిల్లాలో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం అమలు చేయబోతున్నాం... ఇందుకోసం బడ్జెట్‌లో రూ.200 కోట్లు కేటాయించామని తెలిపారు. కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ పథకాలకు ఈ బడ్జెట్‌లో రూ.460 కోట్లు అధికంగా కేటాయించామన్నారు. గతంలో రూ.2750 కోట్లు కేటాయిస్తే, ఈ బడ్జెట్‌లో రూ. 3,210 కోట్లు కేటాయించినట్లు స్పష్టం చేశారు. రహదారుల నిర్వహణ కోసం బడ్జెట్‌లో అతి ఎక్కువగా నిధులు కేటాయించుకున్నామని, ఇందుకోసం రూ.2500 కోట్లు కేటాయించామన్నారు. పంచాయతీరాజ్ శాఖలో కూడా రోడ్ల నిర్వహణ, మరమ్మతుల కోసం రూ.2వేల కోట్లు కేటాయించామని తెలిపారు. మెరుగైన రోడ్లను ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి నిధులను నేరుగా స్థానిక సంస్థలకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని, దీంతో నిధుల చేరిక ఆలస్యం కాదని పేర్కొన్నారు. యూనివర్సిటీల్లో హాస్టల్స్ సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ మేరకు నూతన హాస్టళ్ల నిర్మాణానికి,ఆధునీకరణకు ఈ బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 80వేల ఉద్యోగాల ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని మంత్రి తెలిపారు. ఇప్పటికే ఆరోగ్య శాఖలో 950 మందిని రిక్రూట్ చేశామని, పోలీస్ శాఖలో ఉద్యోగాల భర్తీ చివరి దశలో ఉందని, ఈనేపథ్యంలో రూ.1000 కోట్లు కొత్త ఉద్యోగుల జీతభత్యాల కోసం బడ్జెట్‌లో కేటాయించామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులను ఏప్రిల్ 1 నుంచి క్రమబద్ధీకరిస్తామని, సెర్ప్ ఉద్యోగుల సేస్కేల్‌ను ఏప్రిల్ 1 నుంచి సవరిస్తామని స్పష్టం చేశారు. గృహ నిర్మాణ శాఖ ఆర్ అండ్ బీలో విలీనమైందని మంత్రి తెలిపారు. ఆర్ అండ్ బీలో హౌసింగ్ కోసం రూ.12వేల కోట్లు కేటాయించామని, సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించాలనుకునే వారికి ఈ నిధులు కేటాయిస్తామని తెలిపారు. రూ.12వేల కోట్లకు,డబుల్ బెడ్‌రూం ఇండ్లకు కేటాయించిన నిధులతో ఎలాంటి సంబంధం లేదని, సొంత జాగలో ఇండ్లు నిర్మించుకునేవారికి రూ.3లక్షల చొప్పున మంజూరు చేస్తామని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు.




## శాసనసభ, మండలి రేపటికి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 6:** తెలంగాణ శాసనసభ,శాసనమండలి సమావేశాలు బుధవారానికి వాయిదా పడ్డాయి. అసెంబ్లీలో బడ్జెట్ ప్రసంగం ముగిసిన అనంతరం శాసనసభను బుధవారానికి వాయిద వేస్తున్నట్లు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. శాసనమండలిలోనూ చైర్మన్ ఇదే షెడ్యూల్ ప్రకటించారు. గతంలో ఉన్న సాంప్రదాయాల ప్రకారం శాసనసభ్యుల అధ్యయనానికి వీలు కల్పిస్తూ సభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన మరుసటి రోజు సెలవు ప్రకటిస్తారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఉభయ సభలు తిరిగి ప్రారంభం కానున్నాయి. ఆ రోజు నుంచీ బడ్జెట్ పద్దులపై చర్చ జరగనుంది. 8,9,10,11 తేదీల్లో పద్దులపై చర్చకు అన్ని పార్టీల సభ్యులకు ప్రాధాన్యతా క్రమంలో అవకాశం కల్పిస్తారు. 12వ తేదీన ఉభయ సభల్లో ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించనున్నారు. అనంతరం సమావేశాలు వాయిదా పడనున్నాయి.

## రాజధానికి కేటాయింపులు అంతంతే

### జలమండలికి రూ.1,960.70 కోట్లు

### మెట్రోరైల్ ప్రాజెక్టుకు రూ.1,500 కోట్లు

### మూసి రివర్ ఫ్రంట్‌కి రూ.200 కోట్లు

### జిహెచ్ఎంసికి అంతంత మాత్రమే

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరానికి ఈ సారి బడ్జెట్‌లో అంతంత మాత్రంగానే కేటాయింపులు జరిగాయి. హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్న ప్రభుత్వ ఆ దిశగా భారీగా నిధులను కేటాయించలేదు. జలమండలి,మెట్రో రైల్ మినహాయించి జిహెచ్ఎంసి నిధులను కేటాయింపులు చేయలేదు. మెట్రో రైలు ప్రాజెక్టు కోసం రూ.1500కోట్లు కేటాయింపులు చేసింది. అయితే ఎయిర్‌పోర్టు కనెక్టివిటీ కోసం రూ.500కోట్లు, పాతబస్తీ మెట్రో కనెక్టివిటీ కోసం రూ.500కోట్లు కేటాయింపులు చేసింది. మూసి రివర్ ఫ్రంట్ కోసం రూ.200కోట్లు కేటాయింపులు చేసింది. నగరంలో మెరుగైన రహదారుల నిర్మాణం కోసం ఎస్ఆర్‌డిపి పనులను చేపడుతున్నారు. అయితే ఈ ఎస్ఆర్‌డిపి కోసం భారీగా నిధులను కేటాయించలేదు. జలమండలికి ఉచిత నీటి పథకానికి సంబంధించి రూ.300కోట్లు, లోన్లు, ఇతరాలకు సంబంధించి మొత్తం మీద రూ.జలమండలికి రూ.1960.70కోట్లను కేటాయింపులు చేసింది. ఇందులో సుంకిశాల ప్రాజెక్టు కోసం రూ.725కోట్లు, ఇతర అభివృద్ధి పనులకు రూ.300కోట్లు, లోన్ల కోసం రూ.635కోట్లను కేటాయింపులు చేసింది. కాగా జిహెచ్ఎంసి వృత్తి పున్ను రూ.10కోట్లను కేటాయింపులు చేసింది. ఇక హెచ్ఎండిఎకి మాత్రం నిధులను కేటాయింపులు చేయలేదు. ప్రధానంగా జలమండలి ఉచిత నీటి సరఫరాకు సంబంధించి నిధులను కేటాయింపులు జరిగాయి. మూసి రివర్ ఫ్రంట్ రూ.200కోట్ల అభివృద్ధి ఎలా సాధ్యం అన్నది తేలడం లేదు.

## 23న 'సుప్రీం'లో ఎపి రాజధాని విచారణ

**విజయవాడ,ఫిబ్రవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతిపై దాఖలైన పిటిషన్ల విచారణం అంశం సుప్రీం కోర్టులో సోమవారం ప్రస్తావనకు వచ్చింది.పిటిషన్లను త్వరగా విచారించాలని ఇప్పటికే ఏపీ ప్రభుత్వం తరపున సుప్రీం కోర్టు రిజిస్ట్రార్‌కు లేఖ పంపించారు.విచారణ ఈ నెల 7న జరుగుతుందనుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వ న్యాయవాది నిరంజన్‌రెడ్డి సుప్రీం కోర్టు ధర్మాసనం ఎదుట ఈ కేసును తొందరగా విచారించే అంశాన్ని ప్రస్తావించారు.దీనిపై అమరావతి ప్రాంత రైతులు,ఇతర ప్రతివాదుల న్యాయవాదులు ఈ కేసులో న్యాయస్థానం ఇచ్చిన నోటీసులు జనవరి27న అందినట్లు ధరా ్మసనానికి తెలిపారు.ఆ రోజే తాము ఈ విషయాన్ని ప్రస్తావించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికి విచారణ జరుగనందున తమకు ఇప్పటి నుంచి రెండు వారాల సమయం ఇస్తే కౌంటర్ దాఖలు చేస్తామన్నారు. ఇరు పక్షాల ప్రస్తావించిన అంశాలపై చర్చించిన అనంతరం ఈ కేసు తదపరి విచారణను ఫిబ్రవరి 23 వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ కె.ఎం జోసెఫ్,జస్టిస్ నాగరత్న ధర్మాసనం స్పష్టం చేసింది.ఆ లోపు ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలన్నారు. మరో వైపు ప్రభుత్వం కుడా ఆ లోపుగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది.

## కుటుంబ పాలనలో..

≫ సర్పంచ్ రేగా కళ్యాణం ఆధ్వర్యంలో మహిళా సంఘాలు మంగళ హారతులను పట్టారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క, కాంగ్రెస్ నాయకులు రేవంత్‌రెడ్డిని ఘనంగా స్వాగతించారు. అనంతరం మేడారం సందర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మక్క సారలమ్మ పూజారులు, ఎండోమెంట్ అధికారులు, పోలీసు అధికారులు ఘనస్వాగతం పలికారు. సమ్మక్క సారలమ్మలకు పూజలు చేసి మొక్కులు సమర్పించారు. అనంతరం మేడారం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో భారీగా కదిలివచ్చిన ప్రజలతో పాదయాత్రను ప్రారంభించారు. నార్లాపురం మీదుగా ప్రాజెక్టు నగర్‌కు చేరుకుని తప్పమంచ వద్ద విశ్రాంతి తీసుకుని భోజనం చేశారు. అనంతరం అక్కడి నుండి వేలాదిమంది ప్రజల నడుమ పసరా చేరుకున్నారు. రేవంత్‌రెడ్డి పాదయాత్రలో అడుగు అడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

**దొంగల పాలన రాష్ట్రషంలో నడుస్తుంది**

రాష్ట్రంలో దొంగల పాలన నడుస్తుందని రేవంత్‌రెడ్డి దుమ్మెత్తిపోశారు. పసరా రోడ్డు షోలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పదేండ్ల కాలంలో అన్ని వర్గాల ప్రజలు విసిగి పోయారని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని, అమ్మపోతే అడవి కొనపోతే కొరివి అనే చందంగా మారిందన్నారు. పేద ప్రజలు కూలీ నాలీ చేస్తేనే కుటుంబం గడిచే విధంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రజలు టిఆర్ఎస్ పార్టీ పాలనను తెలుసుకుని గుణపాఠం చెపితేనే కేసిఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడతాయని అన్నారు. అంతేకాకుండా పసరా రోడ్డు షోలో అన్ని వర్గాల ప్రజలు రోడ్లపై గుమి కూడడంతో భవనాలపై ఎక్కి చూడడంతో ప్రజలు తనను హర్షధ్వానాలు వ్యక్తం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల్లో ఎప్పటికి అభిమానం ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకువస్తానే ప్రజలు సుఖశాంతులతో ఉంటారని అన్నారు.

**రాష్ట్రషంలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ రావడం ఖాయం**

ప్రజలు ఆదరించి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అధికారంలోకి రావడం ఖాయమని రేవంత్‌రెడ్డి అన్నారు. పసరాలో నిర్వహించిన రోడ్డు షోలో జాతరను తలపించిన విధంగా ప్రజలు ఆదరించడం తనకు, తమ వెమ్మటి వచ్చిన ములుగు ఎమ్మెల్యే సీతక్కకు, రాష్ట్ర, జిల్లా నాయకులకు పట్టలేని ఆనందం కలిగిందన్నారు. ఇప్పటికైనా ప్రజలు తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ పట్టం కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జాలపు అనంతరెడ్డి, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్‌దొర, సీనియర్ నాయకులు లచ్చు పటేష్, ఎన్‌సీసీ కార్యవర్గ సభ్యులు పైడాకుల అశోక్, జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి, మండల నాయకులు పాక సాంబయ్య, తొలి సంపత్, సాక రాజేందర్, పీరీల వెంకన్న, రంగనబోయిన జగన్, గౌని మధు, సీనియర్ నాయకులు ఎం.డీ ముజాఫర్ హుస్సేన్, ఇందారపు లాలయ్య, సిద్ధిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ కోడి సతీష్‌కుమార్, పాలకుర్తి రవీందర్, బత్తిని రాజు,పుల్లూరి నాగార్జున, ఎల్పీరాము, లంజపల్లి రాంబాబు, మర్రి నరేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.16 లక్షల కోట్ల ఆదాయం.. ప్రభుత్వం అంచనా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 6:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ పద్దుల కింద 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ.2,16,566.97 కోట్లు రాబడి వస్తుందన్న అంచనాతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అయితే 2022–23 ఆర్థిక ఏడాది బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన రూ.1,75,802.18 కోట్లతో పోలిస్తే.... రూ.40,764.79 కోట్లు అధికం.అంటే 2022–23 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కంటే 23.18 శాతం ఎక్కువ. రాబడుల్లో కేంద్ర పన్నుల వాటా కింద రూ.21.470.84 కోట్లు,పన్నుల రాబడి రూ.1,31,028.17 కోట్లు... పన్నేతర ఆదాయం రూ.22,808.31 కోట్లు,గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా రూ.41,259.17 కోట్ల లెక్కన... రూ.2,16,566.97 కోట్లు వస్తుందని ప్రభుత్వం తన బడ్జెట్‌లో స్పష్టం చేసింది. అదే విధంగా మూలధనం ద్వారా రూ.55,277.68 కోట్లు సమకూర్చుకోనున్నట్లు ప్రభుత్వం బడ్జెట్‌లో పేర్కొంది. ఈ మొత్తంలో రుణాలు ద్వారా రూ.40,615.68 కోట్లు, కేంద్ర ప్రభుత్వం నుంచి రుణాల ద్వారా రూ.4102 కోట్లు... డిపాజిట్ల లావాదేవీల ద్వారా రూ.4000 కోట్లు,రుణాలు,అడ్వాన్స్‌ల ద్వారా మరో రూ.5,060 కోట్లు,అంతరాష్ట్ర సెటిల్‌మెంట్ ద్వారా 17,828 కోట్లు వస్తుందని అంచనా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసిన వివిధ రకాల పన్నుల ద్వారా రూ.1,31,028.65 కోట్లు వస్తుందని అంచనా వేసింది. ఏయే పద్దుల కింద ఈ రాబడులు వస్తాయన్నది పరిశీలించినట్లయితే....

కేంద్ర జీఎస్టీ ద్వారా రూ.6,942.66 కోట్లు
రాష్ట్ర జీఎస్టీ ద్వారా రూ.44,000 కోట్లు
మొత్తం కలిసి కేంద్ర,రాష్ట్ర జీఎస్టీల ద్వారా రూ.50,942.66 కోట్లు వస్తుందని అంచనా.
కార్పొరేట్ ట్యాక్స్ ద్వారా రూ.6,872.08 కోట్లు
ఆదాయ పన్ను,ఇతర కార్పొరేట్ ట్యాక్స్ ద్వారా రూ.6,685.61 కోట్లు
ఇతరత్రా ఆదాయం ద్వారా రూ.650 కోట్లు
ఈ లెక్కన మొత్తం రూ.14,207.69 కోట్లు వస్తుందని అంచనా.
ల్యాండ్ రెవెన్యూ ద్వారా రూ.12.05 కోట్లు,
స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా రూ.18,500 కోట్లు
స్థిరాస్థి పన్నుల ద్వారా రూ.175 కోట్లు
మొత్తం రూ.18,686.87 కోట్లు వస్తుందని అంచనా.
కస్టమ్స్ ద్వారా రూ.681.10 కోట్లు
కేంద్ర ఎక్సైజ్ సుంకాల ద్వారా రూ.285 కోట్లు
రాష్ట్ర ఎక్సైజ్ ద్వారా రూ.19,884.90 కోట్లు
అమ్మకపు పన్ను ద్వారా రూ.39,500 కోట్లు
వాహన పన్నుల ద్వారా రూ.7512 కోట్లు
విద్యుత్ పన్నులు,సుంకాల ద్వరా రూ.750 కోట్లు
సేవా పన్ను ద్వారా రూ.4.31 కోట్లు
ఇతర పన్నులు,సేవల ద్వారా రూ.44.20 కోట్లు
జిఎస్టీయేతర రాబడుల కింద మొత్తం రూ.68,662.27 కోట్లు వస్తుందని అంచనా.
వడ్డీ రాబడులు,ఇతరత్రా ద్వారా రూ.386.49 కోట్లు
పోలీస్,జైళ్లు,స్టేషనరీ,ముద్రణ,ప్రజా పనులు,ఇతర పరిపాలన సర్వీసులు,రికవరీలు,వివిధ సాధారణ సర్వీసుల ద్వారా రూ.13,754.62 కోట్లు
ఆర్థిక సేవల ద్వారా రూ.6,482.50 కోట్లు
కేంద్ర ప్రభుత్వ గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా రూ.41,259.17 కోట్లు లెక్కన రాబడులు వస్తాయని అంచనా.

## అసెంబ్లీలో 2014 నుంచి 2023 వరకు

# 11 సార్లు బడ్జెట్ ప్రసంగాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 6:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 నుంచి 2023 వరకు మొత్తం 11 సార్లు అసెంబ్లీలో బడ్జెట్ ప్రతిపాదనల సమర్పణ చేశారు.అయితే ఆర్థిక శాఖలు నిర్వహించిన మంత్రులే బడ్జెట్ ప్రసంగాలు చేయగా, రెండు దఫాలు మాత్రమే సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు బడ్జెట్ ప్రసంగాలు చేశారు. ఈ మేరకు ఈటల రాజేందర్(ప్రస్తుతం బిజెపి ఎమ్మెల్యే) ఐదు దఫాలు బడ్జెట్ ప్రసంగాలు చేయగా, నాలుగు సార్లు హరీశ్‌రావు బడ్జెట్ ప్రసంగాలు చేశారు. ఆర్థిక మంత్రులు ఒకొక్కరు గంటకు పైగానే సమయం తీసు కోగా, సిఎం కెసిఆర్ మాత్రం గంటలోపే ప్రసంగం ముగించారు. సిఎం కెసిఆర్ ఒకసారి ఓట్ ఆన్ అకౌం ట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.ఆ వివరాలుఇలా ఉన్నాయి.

| ఆర్థిక సంవత్సరం | బడ్జెట్ సమర్పణ తేదీ | మంత్రులు | సమయం(గం.ని.) |
|---|---|---|---|
| 2014-15 | 05-11-2014 | ఈటల రాజేందర్ (ఆర్థిక మంత్రి) | 01-05 |
| 2015-16 | 11-03-2015 | ఈటల రాజేందర్ (ఆర్థిక మంత్రి) | 01-01 |
| 2016-17 | 14-03-2016 | ఈటల రాజేందర్ (ఆర్థిక మంత్రి) | 01-03 |
| 2017-18 | 13-03-2017 | ఈటల రాజేందర్ (ఆర్థిక మంత్రి) | 01-08 |
| 2018-19 | 15-03-2018 | ఈటల రాజేందర్ (ఆర్థిక మంత్రి) | 01-22 |
| 2019-20 (ఓట్ ఆన్ అక్కౌంట్) | 22-02-2019 | కె.చంద్రశేఖరరావు(ముఖ్యమంత్రి) | 00-54 |
| 2019-20 | 09-09-2019 | కె.చంద్రశేఖరరావు(ముఖ్యమంత్రి) | 00-37 |
| 2020-21 | 08-03-2020 | టి.హరీశ్‌రావు(ఆర్థిక మంత్రి) | 01-02 |
| 2021-22 | 18-03-2021 | టి.హరీశ్‌రావు(ఆర్థిక మంత్రి) | 01-37 |
| 2022-23 | 07-03-2022 | టి.హరీశ్‌రావు(ఆర్థిక మంత్రి) | 01-51 |
| 2023-24 | 06-02-2023 | టి.హరీశ్‌రావు(ఆర్థిక మంత్రి) | 01-44 |

# ప్రజలను మభ్యపెట్టే బడ్జెట్

### సాహిత్యం ఎక్కువ.. సమాచారం తక్కువ

### కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలను మభ్యపెట్టేలా మరోసారి బడ్జెట్‌ను బిఆర్ఎస్ సర్కార్ ప్రవేశపెట్టిందని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. 2014లో దళితులను ముఖ్యమంత్రి పదవి ఇవ్వకుండా మోసం చేయడాన్ని ప్రారంభించిన కెసిఆర్ అదే మోసపూరిత ధోరణిని కొనసాగిస్తున్నారన్నారు. సోమవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ 2023–24 బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మొత్తం అబద్దాలను, డాంబికాలను ప్రదర్శిస్తుంది. తెలంగాణకు కెసిఆర్ సర్కారు ఏం చేసిందో చెప్పుకోలేక, కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టేందుకే బడ్జెట్ పెట్టేకున్నట్లు అనిపించింది. ఇదే సమయంలో వారి ప్రభుత్వం ప్రజలను ఎలా మోసం చేస్తుంది. ఎలా అవస్తావాలను చెబుతోంది. బడ్జెట్‌లో నిధులు కేటాయించిన వాటికి ఎందుకు ఖర్చు చేయలేకపోతుందన్నారు. దళితబంధు పూర్తిగా ఎందుకు అమలు చేయడం లేదు, డబుల్ బెడ్ రూం ఇళ్ల వాగ్దానం ఎలా పక్కన పెట్టారు. రాష్ట్రంలో అవినీతిని, ప్రభుత్వం వైఫల్యాలను కూడా వివరించి ఉంటే బాగుండేన్నారు.



ఆత్మస్తుతి, పరవింద అన్నట్లుగా బడ్జెట్ ప్రసంగం కొనసాగిందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చదివిన వేలపుస్తకాల్లోని భాషా జ్ఞానాన్ని ఈ బడ్జెట్‌లో కూర్చారన్నారు. ఈ బడ్జెట్‌ను సాహిత్యం ఎక్కువైందన్నారు. కుటుంబ సందేశమే ఆవిష్కృమైందన్నారు. కేంద్రాన్ని విమర్శించడమే టిఆర్ఎస్ ప్రభుత్వానికి, కల్వకుంట్ల కుటుంబానికి పనిగా మారిందన్నారు. 1200 మంది అమరుల బలిదానం, మరెందరో మంది మేధావుల, కార్మికుల, ఉద్యోగుల, కర్షకులు చేసిన త్యాగాలు కల్వకుంట్ల కుటుంబం కోసం కాదన్నారు. బిజెపి తెలంగాణ బిల్లుకు మద్దతు ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకోవడం సాధ్యం కాకపోవడంతోనే కెటిఆర్ ఆత్మరక్షణలో పడి అర్ధరహితమైన విమర్శలు చేస్తున్నారన్నారు. ఫామ్ హౌజ్ ఫైల్ కేసులో హైకోర్టు జోక్యం చేసుకుని కేసును సిబిఐ అప్పగించాలన్న నిర్ణయంపై స్పందిస్తూ, ఈకేసును సంబంధించిన ప్రజలకు వాస్తవాలను తెలియజేయాల్సి అవసరం ఉందన్నారు. ఇకనైనా నిష్పాక్షిక విచారణ కోసం, ఇన్నాళ్లుగా సేకరించిన ఆదారాలతో సిబిఐతో పంచుకోవాలని కిషన్‌రెడ్డి సూచించారు.

# 1200 ఎకరాల్లో ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీలు

≫ సారిగా హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ ఈ నెల 11న జరగనుందన్న కెటిఆర్ పర్యావరణ పరిరక్షణ కోసం ఈవీ రంగాన్నీ మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడ కావల్సినన్ని వనరులు ఉండటం వల్ల ఈవీ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ మొబిలిటీ వ్యాలీని ప్రారంభిస్తున్నామన్న ఆయన.... వికారాబాద్,ఎల్కతాలలో 12 ఎకరాల్లో ఈ మొబిలిటీ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. ఇక్కడ ఎలెక్ట్రిక్ వెహికిల్స్ బెస్ట్ క్లాస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్,మాన్యుఫ్యాచ్ రింగ్,రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ కార్యకలాపాలు జరగనున్నాయని మంత్రి కెటిఆర్ చెప్పారు. ఎలక్ట్రిక్ వెహికిల్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ క్లస్టర్ జహీరాబాద్,సీతారాంపూర్‌లో,ఎనర్జీ స్టోరేజ్ సిస్టం దివిటిపల్లిలో మొత్తం 1200 ఎకరాల్లో తెలంగాణ మొబిలిటీ వ్యాలీ ఇంజనీరింగ్ ఇన్నోవేషన్ క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

ఈ మొబిలిటీ వ్యాలీ ద్వారా రాబోయే 3 సంవత్సరాలలో 50వేల కోట్ల ఇన్వెస్ట్మెంట్,తద్వారా 4లక్షల జాబ్స్ క్రియేట్ చేయాలని కోరారు.తెలంగాణలో నాలుగు ప్రదేశాల్లో మెగా క్లస్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని,ఈవీ కంపెనీల కార్యకలాపాలు కూడా కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. ఇక్కడ లిథియం అయాన్ బ్యాటరీల తయారీతో పాటు బ్యాటరీ పార్ట్స్ కూడా తయారవుతాయని చెప్పారు.

రానున్న రెండు,మూడు వారాల్లో రూ.3వేల కోట్లు పెట్టుబడులు రానున్నాయని మంత్రి కెటిఆర్ తెలిపారు. ఈ మొబిలిటీ వీక్‌లో 100కి పైగా స్టార్టప్స్ స్టార్ ఆప్ ఛాలెంజ్‌లో తమ ఆలోచనలు పంచుకోనున్నామని తెలిపారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహాయ,సహకారాలందిస్తున్నామన్నారు.

## స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకొన్న ఎర్రచందనం

### దుంగల వేలానికి గ్లోబల్ టెండర్లు

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకొన్న ఎర్రచందనం దుంగలను విక్రయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు అంతర్జాతీయ బిడింగ్‌ను ఆహ్వానించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ఎపి ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సోమవారం టెండరు ఉత్తర్వులను జారీ చేసింది. ఎపిఎఫ్‌డిసిఎల్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.రేవతి ఎర్రచందనం విక్రయానికి సంబంధించి టెండరు ప్రక్రియ ఆదేశాలను వెలువడించింది. ఈ ఉత్తర్వుల ప్రకారం మొదటి విడత 417.851 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం దుంగలను ఈ-యాక్షన్ ఈ-టెండరు ద్వారా విక్రయించే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ వేలం పాట ద్వారా ఫిబ్రవరి 23న మొదటి విడత ఎర్రచందనం విక్రయించనున్నారు. మరలా రెండో విడత మార్చి 2న నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎపిఎఫ్‌డిసిఎల్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా గతంలో రాష్ట్రం నుంచి ఎర్రచందనం దుంగలు కొనుగోలు చేసిన ఆయా దేశాల్లోని వ్యాపార సంస్థలకు తెలిసేలా అంతర్జాతీయ బిడింగ్ చేపట్టింది. వివిధ ఏజెన్సీల ద్వారా ఎర్రచందనం వేలం విక్రయ ప్రచారాన్ని చేపట్టింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనంకు విపరీతమైన గిరాకి ఉంది. ప్రధానంగా చైనా, జపాన్ దేశాలతో పాటు ఇంకా పలు దేశాల్లో ఎర్రచందనంకు భలే గిరాకి ఉంది. రాష్ట్రంలోని తిరుపతి, రాజంపేట, పీలేరు, బాకరాపేట, కడప గోడౌన్‌లలో నిల్వ ఉన్న ఎర్రచందనం దుంగలను ఇప్పటికే తిరుపతికి తరలించారు. గ్లోబల్ టెండర్లు పిలిచిన నేపథ్యంలో ఇప్పటికే ఎర్రచందనం దుంగల గ్రేడింగ్ చేస్తున్నారు. ఏ గ్రేడ్ ఎర్రచందనం దుంగలు అంతర్జాతీయ మార్కెట్‌లో కోట్ల విలువ పలుకుతోంది. అటవీశాఖ అధికారులే టన్ను ఏ గ్రేడ్ ఎర్రచందనం దుంగల విలువ 6 నుంచి 10 కోట్లు పలుకుతోందని చెబుతున్నారు. దీన్నిబట్టి చూస్తే రాష్ట్రంలో అందుబాటులో ఉన్న 417 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం దుంగల విక్రయంతో రాష్ట్ర ఖజానాకు వందల కోట్ల ఆదాయం లభించే అవకాశం ఉంది. అసలే రాష్ట్ర ఖజానా నిధులలేమితో నిండుకుని ఉంది. ప్రపంచంలోనే అరుదైన ఎర్రచందనం వృక్ష సంపద కడప, చిత్తూరు, అన్నమయ్య, నెల్లూరు, కర్నూలు జిల్లాల పరిధిలో విస్తరించి ఉంది. ఏగ్రేడ్‌తో పాటు బి, సి గ్రేడ్‌ల ఎర్రచందనాన్ని కూడ అధికారులు విక్రయించనున్నారు. మార్చి నెలాఖరు నాటికి రాష్ట్ర ప్రభుత్వం అన్నీ అనుకున్నట్లు జరిగి బయ్యర్లు తరలివచ్చినట్లయితే వచ్చే నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి కానుంది.

## 2 కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌ను ఎత్తుకెళ్లిన దొంగలు

**పాట్నా, ఫిబ్రవరి 6:** బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లాలో దాదాపు 2 కిలోమీటర్ల పొడవైన రైల్వే ట్రాక్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. పాండౌల్ రైల్వే స్టేషన్ నుంచి లోహాట్ షుగర్ ఫ్యాక్టరీకి అనుసంధానంగా 2 కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌ను ఏర్పాటు చేశారు. అయితే, గత కొంతకాలంగా షుగర్ మిల్లు పనిచేయకపోవడంతో ఈ ట్రాక్ వాడుకలో లేదు. ఇదే అదనుగా భావించిన దొంగలు రైల్వేట్రాక్‌ను ఎత్తుకెళ్లి స్క్రాప్(తుక్కు) కింద అమ్మేశారు. ఈ దొంగతనంలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్) సిబ్బంది ప్రమేయం ఉన్నట్లు అనుమానిస్తున్న రైల్వే అధికారులు ఇద్దరు ఆర్‌పిఎఫ్ ఉద్యోగులను సస్పెండ్ చేశారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు జరుపుతున్నామని, నిందితులపై చర్యలు తీసుకుంటామని రైల్వే అధికారులు తెలిపారు. బీహార్‌లో రైల్వే ఆస్తుల్ని దొంగిలించి తుక్కు కింద అమ్మేసిన ఘటనలు గతంలోనూ జరిగాయి. గతేడాది నవంబర్‌లో పాట్నాలోని యార్పూర్ రాజ్ పుతానా ప్రాంతంలో రూ.19 లక్షల విలువైన మొబైల్ టవర్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు.

# ప్రభుత్వం చెప్పేవన్నీ మాయమాటలే

## ● సిఎల్పీ నేత భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ బడ్జెట్‌లో మంత్రి హరీశ్‌రావు అంకెల గారడి, మాయమాటలు తప్ప ఏమిలేవని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. ప్రజలను మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయం వచ్చేసరికి హామీలతోనే కాలం వెళ్లదీస్తున్నారని చెప్పారు.గత బడ్జెంట్ హామీలే ఇప్పటికీ అమలు కాలేదని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో బలహీన వర్గాలకు ఒరిగిందేమీ లేదన్న భట్టి 8 ఏళ్లుగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పడుతున్నాయని ఆరోపించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రుణమాఫీ ఎక్కడ అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సందర్భంగా వచ్చిన ప్రతిసారి అధికార పార్టీ నేతలు 24 గంటల కరెంట్ ఇస్తున్నామని చెబుతూన్నరని, కానీ 5 గంటలు కూడా కరెంట్ రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో లిక్కర్ ఆదాయం ఒక్కటే భారీగా కనిపిస్తోందని, నిరుద్యోగ భృతి, గిరిజన బంధు ఏమైనాయని భట్టి నిలదీశారు. నీళ్ల, నిధులు, నియామకాలు ఎక్కడ అని ప్రశ్నించారు. కృష్ణా జలాలకు సంబంధించి ప్రాజెక్టుల మాటే లేదని, ఎవరో అధికారులు రాసిస్తే దాన్ని హరీశ్‌రావు చదివారని భట్టి ధ్వజమెత్తారు. విద్యార్థులను గాలికి వదిలేశారన్నారు. ఇక రుణమాఫీ నిధులు ఏమయ్యాయని ప్రభుత్వంపై భట్టి ప్రశ్నల వర్షం కురిపించారు.

### బడ్జెట్‌లో చెప్పేదానికి, వాస్తవానికి పొంతనలేదు:

### ఎమ్మెల్యే ఈటల రాజేందర్



తెలంగాణ బడ్జెట్ కేటాయింపులపై బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ స్పందించారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ..బడ్జెట్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'బడ్జెట్‌లో చెప్పేదానికి వాస్తవానికి పొంతన లేదు. విద్యా, వైద్య రంగానికి సరైన కేటాయింపులు లేవు. విద్యావాలంటీర్లకు జీతాలు ఇవ్వలేని దుస్థితి ఉంది. మన ఊరు-మన బడి రంగులత కల, ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందించలేమని ప్రైవేటు ఆసుపత్రుల యాజ మాన్యాలు చెబుతున్నాయి. ఆరోగ్యశ్రీ డబ్బులను ఆసుపత్రులకు ప్రభుత్వం ఇవ్వడంలేదు. కాంట్రాక్టర్లకు రెండు, మూడేళ్లైనా డబ్బులు రావడంలేదు. తెలంగాణలో ఎక్సైజ్ శాఖ ఆదాయం 10వేల కోట్ల నుంచి 45వేల కోట్లకు పెరిగింది' అంటూ కామెంట్స్ చేశారు. రైతాంగానికి రుణమాఫీ నాలుగేళ్ల అయినా చేయలేదని తెలిపారు. రైతు రుణమాఫీపై ఊసే లేదని..చేస్తారా లేదా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు వేతనాలు మొదటి తేదీ రాకపోవడంతో ఈఎంఐలు సమయానికి చెల్లించలేకపోతున్నారన్నారు. మధ్యాహ్నం భోజనం వండే వారికి వెయ్యి రూపాయలతు ఇస్తున్నారని..అవి కూడా రెండేళ్ళకు ఓసారి ఇస్తున్నారని విమర్శించారు. కెసిఆర్ కిట్‌కు ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదనాన నరు. అంగన్‌వాడీలకు డబ్బు సరిగా ఇవ్వడంలేదన్నారు.బాసర ట్రిబుల్ ఐటీలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. గురుకులలో సరైన వసతులు లేవని.. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విద్యావాలంటరీలకు, విదేశీ విద్యకు వెళ్లే వారికి సరైన సమయానికి స్కాలర్‌షిప్ డబ్బు రావడం లేదని తెలిపారు.కాంట్రాక్టర్‌లకు ఏ శాఖలోనూ సమయానికి బిల్లులు రాక ఆత్మహత్య చేసుకున్నారని ఈటల రాజేందర్ అన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. చివరి బడ్జెట్‌లోనూ సిఎం కెసిఆర్ అన్ని వర్గాలను దారుణంగా మోసం చేసిందని ఫైర్ అయ్యారు. హామీలతోనే కెసిఆర్ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తోందన్నారు.అంతా వట్టిదే..డబ్బా బడ్జెట్ అంటూ వ్యాఖ్యనించారు.

### గత బడ్జెట్‌నే రిపీట్ చేసింది:

### ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

కెసిఆర్ ప్రభుత్వం గత బడ్జెట్‌నే రిపీట్ చేసిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ..రుణమాఫీని ఇప్పటివరకు పూర్తి చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితబంధులో కేటాయింపులు పెంచలేదని, హౌసింగ్ బోర్డును ఎత్తేశారని మండిపడ్డారు. స్వయం ఉపాధిపై భరోసా కల్పించలేకపోయారని పేర్కొన్నారు. ఉద్యోగాలత భర్తీ, నిరుద్యోగ భృతి సరిగ్గా చేయడం లేదన్నారు. ఉత్తర తెలంగాణ గల్ఫ్ బాధితులు పెరుగుతున్నారని, గల్ఫ్ సహాయనిధి పెంచాలని జీవన్‌రెడ్డి సూచించారు. గల్ఫ్‌లో మృతి చెందినవారి కుటుంబాలకు సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.




## వైద్య శాఖకు రికార్డుస్థాయి కేటాయింపులు

సిఎం కెసిఆర్,

మంత్రి హరీశ్‌రావుకు ధన్యవాదాలు

పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర చరిత్రలోనే వైద్య, ఆరోగ్య శాఖకు రికార్డు స్థాయిలో రూ. 12,161 కోట్లను కేటాయించి



నందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్ రావుకు పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ఏడాదితో పోల్చితే రూ. 721 కోట్లు అధికంగా కేటాయింపులు జరిగాయ న్నారు. తాజా బడ్జెట్‌లో కేటాయిం పులు ఆరోగ్య తెలంగాణ సాధన దిశగా మరింత దోహదం చేయనున్నాయని చెప్పారు. వైద్య రంగంలో మరిన్ని విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నాయని జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో వాటికి అనుబంధంగా నర్సింగ్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించడం హర్షణీయమన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో వైద్య విద్యను మెరుగుపరచడంతోపాటు తెలంగాణ బిడ్డలకు ఉపాధి కల్పనకు బాటలు వేస్తుందన్నారు. గర్భిణుల్లో ఎనీమియా నివా రణకు 9 జిల్లాల్లో ప్రారంభించిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిం చడం గొప్ప విషయమన్నారు. దీని ద్వారా గర్భిణీలోలన రక్తహీనతను నివారిం చడంతోపాటు .. మాతాశిశు మరణాలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుం దన్నారు. ఇందుకోసం రూ. 200 కోట్లను కేటాయించడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మరో 100 బస్తీ దవఖానాలను ప్రారంభించనున్నట్టు ప్రకటించడంతో బస్తీ ప్రజలకు వైద్యం మరింత చేరువ కానుందన్నారు. సీఎం కేసీఆర్ ఆశయానికి అనుగుణంగా కృషి చేసి ఆరోగ్య తెలంగాణ లక్ష్యం సాకారం చేస్తామని శ్రీనివాసరావు ప్రకటించారు.

## దేశ ఆర్థిక వ్యవస్థకు పునాదుల్లా కేంద్ర బడ్జెట్

### అవగాహన సదస్సులో ప్రొఫెసర్ కృష్ణారెడ్డి



**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** దేశ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ఉందని హెచ్‌ఎస్‌యు అసిస్టెంట్ ప్రొఫెసర్ చిట్టేడి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కొత్తపేట డివిజన్ కుశాల్ కన్వెన్షన్ సెంటర్లో 2023-24 యూనియన్ బడ్జెట్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంతో పాటు ప్రపంచంలోనే అనేక దేశాలు అనుసరించే విధంగా ఉందన్నారు. విద్యా, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు గ్రీన్ బడ్జెట్‌కు పునాదులు వేసే విధంగా బడ్జెట్ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, ప్రేమ్‌మహేశ్వర్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, పలువురు మేధావులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు ఘనం : సిపిఎం

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ఆ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో ఘనంగా ఉందని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ విమర్శించింది. ఖర్చులు మాత్రం నామ మాత్రంగా ఉన్నాయని పేర్కొంది. సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం సోమవారం జరగగా.. అందులో బడ్జెట్‌పై చర్చించినట్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు.

2023-24 బడ్జెట్‌ను రూ. 2,90,396 కోట్లతో ప్రవేశ పెట్టారని తెలిపారు. బడ్జెట్‌లో వడ్డీ మాఫీ క్రింద రూ. 22,407 కోట్లఉ, అప్పు చెల్లింపుల కింద రూ. 28,480 కోట్ల చెల్లింపులు ఉన్నాయన్నారు. ఈ చెల్లింపుల మొత్తం బడ్జెట్‌లో 18 శాతానికి పైగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

గృహ నిర్మాణానికి కేటాయించినట్టు ప్రకటించిన రూ. 12వేల కోట్లఉ బడ్జెట్‌లో చూపలేదనానరు. రాష్ట్రంలో విద్యారంగానికి రూ. 19,093 కోట్లు మాత్రమే కేటాయించారని గుర్తు చేశారు. వైద్య, ఆరోగ్య రంగానికి రూ. 12,161 కోట్లు చూపించినప్పటికీ నేటికీ అనేక మంది ఆరోగ్యానికి దూరంగా ఉన్నారని తెలిపారు. విద్య, వైద్యానికి అదనపు నిధులు కేటాయించాలని.. కేటాయించిన నిధులను పూర్తిగా అభివృద్ధికి ఖర్చు చేయాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో చేసిన కేటాయింపులను పూర్తి ఖర్చు చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

### కేటాయింపులను పూర్తిగా అమలు చేయాలి: సిపిఐ

కోరారు. నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వా లనానరు. గిరిజనులకు గిరిజన బంధు అమలు చేయాలన్నారు. 80వేల ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయడం సంతోషమే కానీ.. నియామక ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం నిరుద్యోగులకు రూ. 3000 నిరుద్యోగ భృతిని ఇవ్వాలన్నారు. వ్యక్తి కేంద్రీకరణగా నిదులు కేటాయించాలన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, మరుగుదొడ్ల నిర్మాణంకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు.

## శుష్క వాగ్దానాలు - శూన్య హస్తాలు

### ● బడ్జెట్ అంతా డొల్ల.. ఎలక్షన్ స్టంట్‌ను తలపిస్తుంది

### ● బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా డొల్ల అని, ఎలక్షన్ స్టంట్‌ను తలపిస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు బడ్జెట్‌పై బండి సంజయ్ ఒక ప్రకటన విడుదలచేశారు. శుష్కవాగ్దా నాలు, శూన్య హస్తాలే, ఆత్మస్తుతి-పరనింద అన్నట్లుగా ఉందన్నారు. కేంద్రాన్ని తిట్టడం,కెసిఆర్ ప్రభుత్వాన్ని పొగడటం తప్ప ఏమీలేదన్నారు.ఎస్సీ, ఎస్టీ,బిసి, ఈబిసి సహా అన్ని వర్గాలను పూర్తిగా వంచించేలా బడ్జెట్ రూపొందించారన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో వివిధ సందర్భాల్లో కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామిలన్నింటినీ చివరి యేడాదైన నెరవేరుస్తారని ఆశించిన ప్రజలకు ఈ సారి కూడా ప్రభుత్వం మొండిచేయి చూపించిందన్నారు. బడ్జెట్‌లో 50శాతం నిధులను ఖర్చుచేయని కెసిఆర్ ప్రభుత్వ తీరును చూస్తుంటే మాటలు కోటలు దాటుతున్నాయ్, చేతలు గడప దాటం లేదనే సామెతకు అద్దంపడుతుందన్నారు. రూ.లక్షలోపు రైతులకు రుణామాఫీకి రూ.19,700కోట్లు నిధులు అవసరం ఉందని, కానీ ఈ సారి బడ్జెట్‌లో రూ.6285కోట్లు కేటాయింపులు చేశారు. దళితబంధు విషయంలో దగా చేశారని, గత యేడాది రూ.17,700కోట్లు కేటాయిస్తే సగం కేటాయించలేదన్నారు. విద్యా, వైద్య రంగాలను ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. బడ్జెట్‌లో విద్యను ఏడు శాతం, వైదానికి నాలుగు శాతం లోపు మాత్రం నిధులు కేటాయించడాన్ని చూస్తుంటే పేద, మధ్య తరగతి ప్రజలపై మరింత భారం మోపేలా బడ్జెట్ కేటాయింపులు ఉండటం దారుణం అన్నారు. రాష్ట్ర ఆదాయానికి, కేటాయింపులకు, ఖర్చులకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్, ఉద్యోగులకు ప్రతినెల ఏ రోజు జీతాలిస్తారో చెప్పలేని ప్రభుత్వం బడ్జెట్ పేరుతో చేస్తున్న అంకెల గారడినీ చూపి జనం నవ్వుకుంటున్నారన్నారు.

రూ.2,90,396 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఆదాయం మాత్రం రూ.1.31లక్షల కోట్లుగానే చూపింది. మిగిలిన రూ.1.60లక్షల కోట్లు ఎక్కడి నుంచి సమకూరుస్తారో చెప్పకపోవడం సిగ్గుచేటు అన్నారు. గ్రాంట్లు, పన్నుల వాటా రూపేణా ఈ బడ్జెట్‌లో రూ.62వేల కోట్లకు పైగా చెల్లిస్తోందన్నారు. ఇవిపోగా మిగిలిన ఆదాయాన్ని కెసిఆర్ ప్రభుత్వం, మద్యం, భూముల అమ్మకంతోపాటు అప్పుల ద్వారా, ప్రజలపై భారత మోపడం ద్వారా మాత్రమే సకూర్చుకునేందుకు కుట్ర చేస్తుందన్నారు. కెసిఆర్ సర్కారు డొల్ల బడ్జెట్‌ను బిజెపి పక్షాన ప్రజల్లో ఎండగడతామన్నారు.

## ఎంఐఎం నేత అక్బరుద్దీన్‌తో కాంగ్రెస్ నేతల భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ఎంఐఎం నేత అక్బరుద్దిన్ ఓవైసితో కాంగ్రెస్ నేతలు భేటి అయ్యారు. రాష్ట్రంలోని 50 నియోజకవర్గాలలో నిజంగా పోటీచేస్తారా? అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అడిగగా, ఖచ్చితంగా పోటీచేస్తామంటూ అక్బరుద్దన్ చెప్పారు. బిజెపి బి టీమ్ అని ప్రచారం చేస్తున్నారని, కానీ మేము ప్రజాస్వామ్య యుతంగా ముందుకు వెళ్తున్నామన్నారు. దేశం, రాష్ట్రంలో బిజెపి చేసే అరాచకాలు పెరిగిపోతున్నాయన్నారు. బిజెపి పూర్తిగా ఓటు బ్యాంక్ పోలరైజ్ చేస్తుందన్నారు. మేము తమ వర్గానికి అండగా ఉంటామన్నారు. ఇలా అయితే ఎంఐఎం చేస్తుంది ఏమిటని శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. మీ వర్గానికి అంటే బిజెపి ఏజెండా కూడా అదే కదా అన్ని ప్రశ్నించారు. ఎవరు ఏమనుకున్న వచ్చేఎన్నికల్లో ఎంఐఎం విస్తరిస్తుందన్నారు.



## వ్యవసాయానికి ప్రాధాన్యత ఏమీ లేదు

### కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వలేదని కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట అన్నారు.గత బడ్జెట్‌కి ఇప్పుడు పెంచి చూపిన, ఇది అంకెల గారడి అన్నారు.కేటాయింపులకు మాత్రమే పరిమితం అవుతున్నా, ప్రభుత్వం ఖర్చుపెట్టడంలో ఏమాత్రం శ్రద్ద చూపలేదన్నారు.గత నాలుగు బడ్జెట్‌లలో రుణమాఫీకి రూ.20వేల కోట్లపై కోట్లు కేటాయించిన కేవలం రూ.1200కోట్ల లోపుఖర్చుచేసిందన్నారు. ఇది అంకెల గారడి బడ్జెట్ అని, తెలంగాణలో ఎంతో ప్రాముఖ్యమైన వాణిజ్య పంట పసుపును పూర్తిగా విస్మరించారన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే ఇది వరకు కేటాయించిన బడ్జెట్‌లో ఎంత ఖర్చుచేశారో చెప్పాలన్నారు.

# కేంద్రం ఆంక్షలు విధిస్తున్నా ముందుకే

≫ పెడుతున్న అంక్షలు,తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం శాసనసభలో రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలు ప్రవేశపెడుతున్న సందర్భంగా కేంద్రం తీరుపై విమర్శలు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక సామర్థ్యం మేరకు రుణ పరిమితిని రూ.53,970 కోట్లుగా బడ్జెట్‌లో పొందుపరిచి, సభలో ఆమోదించుకున్నామని,కానీ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా రూ.15,033 కోట్లు కోత పెట్టి ఈ పరిమితిని రూ.38,937 కోట్లకు తగ్గించిందని, ఈ నిర్ణయం పూర్తిగా అసంబద్దమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం చేసే సిఫార్సులను యథాతథంగా అమలుపరిచే సత్సంప్రదాయానికి తిలోదకాలిచ్చిందని పేర్కొన్నారు. పన్నుల వాటాలో తెలంగాణకు209-20 సంవత్సరంలో ఇచ్చిన మొత్తానికి తగ్గకుండా రూ.723 కోట్లు స్పెషల్ గ్రాంట్ ఇవ్వాలని 15వ ఆర్థిక సంఘం చెప్పినప్పటికీ కేంద్రం ఇవ్వకుండా మొండి చెయ్యి చూపిందన్నారు. 2021-26 సంవత్సరాలకు గానూ 15వ ఆర్థిక సంఘం తెలంగాణ రాష్ట్రానికి రూ.5,374 కోట్లు గ్రాంటుగా వ్వాలని సిఫారసు చేస్తే ఇవి కూడా ఇవ్వకుండా కేంద్రం తెలంగాణకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వమూ ఈ విధంగా ఆర్థిక సంఘం సిఫార్సులను బేఖాతరు చేయలేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ పునర్వవస్థీకరణ చట్టంలోని 94(1) సెక్షన్ ప్రకారం తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లోనూ కేంద్ర పన్నులలో రాయితీలు ప్రకటించి తద్వారా ఆర్థిక,పారిశ్రామిక,అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, కానీ కేంద్ర ప్రభుత్వం నామ మాత్రపు రాయితీలతో ఉభయ రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బతీసిందన్నారు. విభజన చట్టంలోని 94(2)సెక్షన్ ప్రకారం వెనుకబడిన జిల్లాల అభివృద్ధి కోసం కేంద్రం నిధులు కేటాయించాలని, ఇందుకోసం కేంద్రం ఏడాదికి రూ.450 కోట్లు చొప్పున తెలంగాణకు ఇవ్వాల్సి ఉండగా మూడు సంవత్సరాలకు సంబంధించి రూ.1350 కోట్లు ఇవ్వనేలేదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకానికి రూ.19,205 కోట్లు,మిషన్ కాకతీయ పథకానికి రూ.5000 కోట్లు ఇవ్వాలని నీతి అయోగ్ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసినప్పటికీ కేంద్ర సర్కార్ ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు.

రాష్ట్రంలో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,బయ్యారం స్టీల్ ప్లాంట్,గిరిజన యూనివర్సిటీని స్థాపించాలని విభజన చట్ట స్పష్టంగా పేర్కొన్నదని, కానీ ఎమిమిదిన్నరేండ్లయినా ఈ హామీలు నెరవేరలేదన్నారు. పైగా మంజూరైన ఐటిఐఆర్ ప్రాజెక్టును రాష్ట్రానికి రాకుండా చేసిందన్నారు. నదీజలాల చట్టం సెక్షన్ 3ను అనుసరించి నూతన రాష్ట్రమైన తెలంగాణకు రావాల్సిన కృష్ణా జలాల వాటాను నిర్ణయించాలని బ్రజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు కేంద్రం సూచించాల్సి ఉండగా, కేంద్రం అకారణమైన కాలయాపన చేస్తుందని, దీంతో తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతున్నదన్నారు. కృష్ణా నదిపై తలపెట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి వంటి ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం ఆటంకం కలిగిస్తుందన్నారు. 2022 ఆగస్టులో కేంద్ర విద్యుత్ శాఖ బకాయిల చెల్లింపు పేరిట ఇచ్చిన ఉత్తర్వు తెలంగాణ పట్ల కేంద్రం ప్రదర్శిస్తున్న వివక్షకు మరో నిదర్శమన్నారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి రూ. 3,441.78 కోట్లను అసలు కింద రూ.3,315.14 కోట్లను వడ్డీ కింద లెక్క వేసి మొత్తంగా రూ,6,756.92 కోట్లను తెలంగాణ డిస్కంలు ఏపీ జెన్‌కోకు 30రోజుల్లోగా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర విద్యుత్ శాఖ ఆదేశాలిచ్చిందని, విద్యుత్ వినియోగానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ నుంచి మన రాష్ట్రానికి రావాల్సిన రూ.17,828 కోట్ల బకాయిలు ఇప్పించాలని కేంద్ర ప్రభుత్వానికి,కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. చివరకు కోర్టును ఆశ్రయించడం తప్ప తెలంగాణకు మరో మార్గం లేకపోయిందన్నారు. 2014-15 రాష్ట్రం ఏర్పడిన కొత్తలో కేంద్ర పథకాల కింద ఇవ్వాల్సిన రూ.495 కోట్లను కేంద్ర మంత్రిత్వ శాఖలు బాధ్యతా రహితంగా ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేశాయని ఉద్దేశ్య పూర్వకంగానో లేక పొరపాటుననే జరిగిన ఈ అన్యాయాన్ని సవరించమని తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న విజ్ఞప్తులను కేంద్రం పెడ చెవిన పెడుతున్నదన్నారు.


ఆంధ్రప్రదేశ్ ఖాతాలో వేసిన నిధులను తెలంగాణకు తిరిగి సర్దుబాటు చేయడంలో కేంద్రం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదన్నారు. సాక్షాత్తు పార్లమెంట్ ఆమోదించిన పునర్వ్యవస్థీకరణ చట్టంలో పేర్కన్న అంశాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం పూర్తిగా అప్రజాస్వామికమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం సహకారం లేకపోయినా,గత ఎనిమిదిన్నరేండ్లలో తెలంగాణ రాష్ట్రం సాధించిన గణనీయమైన ప్రగతి వివరాలను సంక్షిప్తంగా సభ ముందుంచుతున్నట్లు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై కక్షనూ,వివక్షనూ ప్రదర్శిస్తున్నా, అనేక ఆర్థిక ఆంక్షలు విధిస్తున్నా సంక్షేమం,అభివృద్ధిలో ఏనాడూ కొరత రానివ్వకుండా తెలంగాణ ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను కాపాడుతున్నదని పేర్కొన్నారు. దేశంలో ప్రతీఘాతక శక్తులు సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న సందర్భంలో తెలంగాణ గంగా జమునా తెహజీబ్‌ను పరిరక్షిస్తూ శాంతి,సామరస్యాలను కంటికి రెప్పలా కాపాడుతున్నదని, ఎవెరెన్ని కుట్రలు చేసినా మా మనోబలం గానీ, మాకున్న ప్రజాబలం గానీ చెక్కుచెదరన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై కక్షను, వివక్షనూ ప్రదర్శిస్తున్నా, అనేక ఆర్థిక ఆంక్షలు విధిస్తున్నా సంక్షేమం, అభివృద్ధిలో ఏరోజు కొరత రానివ్వకుండా తెలంగాణ ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను కాపాడుతుందన్నారు.రానున్న రోజుల్లోనూ జాతి నిర్మాణంలో తెలంగాణ మరింత ఉజ్వల పాత్రను నిర్వహించే విదంగా పురోగతిమిస్తుందన్నారు.

దళితులు, గిరిజనులు, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు, అగ్రవర్ణ పేదలు అందరి జీవితాల్లో సంపూర్ణమైన వికాసాన్ని సాధించేంత వరకు విశ్రాంతి, విరామం ఎరుగక పరిశ్రమిస్తూ ఉంటామని, ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగిస్తూ ఉంటామన్నారు. దీని కోసం రాజీలేని మార్గాన్ని అనుసరిస్తామని, ఈ మహా సంకల్పానికి సంపూర్ణమైన అండదండలు అదించాలని తెలంగాణ ప్రజానీకాన్ని సవినయంగా కోరుతున్నట్లు తెలిపారు.

## బడ్జెట్ అంకెల గారడీ

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశా ఎ ట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడి మాత్రమేనని బిజెపి ఎంపి లక్ష్మణ్ ఆరోపించారు. ఆడ లేక మద్యలో ఓడినట్లు కేంద్రంపై ఆరోపణలు చేశారన్నారు. అసెంబ్లీ సమావేశాలు కేవలం మోడిని తిట్టడదనికి, బిజెపిపై నిందులు వేయడానికి మాత్రమే పెట్టు కున్నారన్నారు. అసెంబ్లీలో విపక్షాలకు అధికార పార్టీ సమయమివ్వడం లేదన్నారు. తొమ్మిది సంవత్సరాల వార్షిక బడ్జెట్‌లు ఏనుగు తొం డంలా, కేటాయింపులు మాత్ర ఎలుకంతా ఉన్నా యన్నారు. ప్రజలను భ్రమల్లోకి నెట్టే శాయన్నారు. తెలంగాణలో మహిళా సంఘాల పొదుపు చేసుకున్న సొమ్ముకు వడ్డీలేదన్నారు. రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ నాల్గవ స్థానంలో ఉందన్నారు. కానీ ప్రభుత్వం మాత్రం ఆబ్ కి బార్ కిసాన్ సర్కార్ అంటోందన్నారు. కెటిఆర్ తమది నాలుగు కోట్ల కుటుంబ పాలన అంటున్నారని, అయితే నాలుగుకోట్ల కుటుంబంలో నలుగురికి మాత్రం మంత్రి పదవులు ఎందుకంటూ విమర్శించారు.

# 'రావణాసుర' నుంచి థీమ్ సాంగ్

మాస్ మహారాజా రవితేజ , క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ హై-ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ రావణాసుర.. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టీ టీమ్‌వర్క్స్‌తో కలిసి ఈచిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. అభిషేక్ నామా , రవితేజ నిర్మాతలు.. సోమవారం ఈచిత్రం నుంచి థీమ్‌సాంగ్‌ను విడుదల చేశారు. హర్షవర్ధన్ రామశ్వర్ ఈ థీమ్‌సాంగ్‌ను హైలీ



ఎనర్జిటిక్‌గా కంపోజ్‌చేశారు. ఇప్పటికే గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. సుధీర్‌వర్మ ఈసినిమాలో రవితేజను లాయర్ పాత్రలో మునుపెన్నడూ లేనివిధంగా హై యాక్షన్‌లోప్రజెంట్ చేస్తున్నారు.. సుశాంత్ కీలకపాత్రలోకన్పించనున్నారు.. అను ఇమ్మాను యేల్, మేఘా ఆకాష్, ఫిరియా అబ్దుల్లా, దీక్షానగార్కర్,పూజితపొన్నాడ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్‌కానుంది..

# నా మనసుకి ఎంతో దగ్గరైన మూవీ 'శ్రీదేవి శోభన్‌బాబు': సుస్మిత కొణిదెల

సంతోష్‌శోభన్, గౌరి జి.కిషన్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం శ్రీదేవి శోభన్ బాబు.. ప్రశాంత్‌కుమార్ దిమ్మల దర్శకత్వం వహిస్తున్నారు. గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని సుస్మిత కొణిదెల, విష్ణుప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈసినిమాను ఈనెల 18న



విడుదల చేస్తున్నారు. ఈసందరభ్ంగా హైదరాబాద్‌లోమీడియాతోమాట్లాడారు.. నిర్మాత సుస్మిత కొణిదెల మాట్లాడుతూ, ఈచిత్రం నామనసుకు దగ్గరైన సినిమా అన్నారు. సంతోష్, ప్రశాంత్‌ని అనుకోకుండా ఓ కాఫీ షాప్‌లో కలిశానని, అలా స్టార్ట్ అయిన మా ప్రయాణం ఇక్కడిదాకా వచ్చిందన్నారు. చిన్న ఆలోచనతో ప్రారంబమైన ఈసినిమా కోసం అందరం మనసుపెట్టి పనిచే శామని తెలిపారు. సిటీలోపుట్టిపెరిగిన సంతోష్‌లాంటి హీరో ఇలాంటి విలేజ్ బ్యాక్‌డ్రాప్ పాత్రను అద్భుతంగా చేశాడని అన్నారు. గౌరికి తెలుగు రాకపోయినా, నాతో కూర్చుని తమిళంలో అర్థం తెలుసుకుని దాన్నితెలుగులో నేర్చుకుని నటించిందన్నారు.. కమ్రాన్ అద్భుతమైన సంగీతం అందించారని తెలిపారు. నిర్మాత విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 18న రిలీజ్ అవుతుంద న్నారు. ఆడియెన్స్ సరదాగా ఎంజాయ్ చేస్తారన్నారు. కార్యక్రమంలో సంతోష్ శోభన్, దర్శకుడు ప్రశాంత్ కుమార్ దిమ్మల , ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శరణ్య పొట్ల , గౌరి జి.కిషన్, ఎడిన్ శశి, మహబూబ్ బాషా, మెయిన్, డాలీ, సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.నారాయణమూర్తి 'యూనివర్సిటీ' టైటిల్ లోగో ఆవిష్కరణ

ఆర్.నారాయణమూర్తి నటించిన తాజాచిత్రం టైటిల్ లోగోను తాజాగా పద్మశ్రీ బ్రహ్మానందం విడుదల చేశారు.అసంతరం ఆయన మాట్లాడారు.. నారాయణమూర్తిగారు గత 35 సంవత్సరాల అపుడు ఎలా ఉన్నారో ఇపుడూ అలాగేఉన్నారన్నారు.. స్నేహచిత్ర పిక్చర్స బ్యానర్ పెట్టి ఎన్నో అద్భుతమైన సినిమాలు నిర్మించారని అభినందించారు.. ఎపుడూ సినిమా సినిమానే



ప్రాణం ఆయనకుఅన్నారు. కళా దర్శకుడు అని పేర్కొన్నారు. నారాయణమూర్తి నిజంగా అరుదైన వ్యక్తి అన్నారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం పాటుపడే వ్యక్తి అన్నారు. ఆర్,నారాయణమూర్తి మాట్లాడుతూ, 40 ఏళ్లుగా సినిమాలు తీస్తున్నానని, యూనివర్సిటీ అనే ఈసినిమా తనకు 30వ సినిమా అన్నారు. ఒక జ్ఞాని, ఒక ప్రొఫెసర్ అయిన బ్రహ్మానందం వారు రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎడ్యుకేషన్ పై ఈసినిమాను తీయటం జరిగిందన్నారు.. విజయనగరం పార్లకిమిడి పరిసరప్రాంతాల్లో షూటింగ్ చేశామని, సహకరించిన ఎపి మంత్రం బొత్స సత్యనారా యణకు ధన్యవాదాలు అన్నారు. భారతదేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈచిత్రాన్ని తీయటం జరిగిందన్నారు.

# 'ఊ అంటావా మావా ఊఊ అంటావా మావ'



యశ్వంత్, రాకింగ్ రాకేష్, అనన్య, హిందోలా చక్రవర్తి, పూజ, సిమ్రాన్ ముఖ్యతారలుగా రేలంగి నరసింహారావు దర్శకత్వంలో తెరకెక్కుతున్న కామెడీ హారర్ మూవీ ఊ అంటావా మావా ఊఊ అంటావా మావ... తుమ్మల ప్రసన్నకుమార్‌నిర్మిస్తున్నారు. ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 18న విడుదలకానుంది.. నిర్మాత తుమ్మల మాట్లాడుతూ, ఈసినిమాను కాశ్మీర్ , హైదరాబాద్ పలుచోట్ల షూటింగ్ జరిపామన్నారు. ఫస్ట్ కాపీ చూశామని మంచి అద్భుతమైన కంటెంట్ వచ్చిందన్నారు. రేలంగి నరసింహారావు గురించి చెప్పాల్సిన అవసరం లేదన్నారు. తను ఇప ్పటి వరకు సినిమా ఇండస్ట్రీకి 76 సూపర్ హిట్స్ ఇచ్చారన్నారు. అలాంటి ఆయన దర్శకత్వంలో వస్తున్న ఈచిత్రం కూడ బిగ్ హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 18న రిలీజ్ చేస్తున్నామని తెలిపారు.

# మెగాస్టార్‌చే 'వసంత కోకిల' ట్రైలర్



మధుర ఫిలింస్ ఫ్యాక్టరీ, ఎస్‌ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై జాతీయ అవార్డు గ్రహీత, విలక్షణ నటుడు బాబీ సింహా హీరోగా రమణన్ దర్శకత్వంలోవస్తున్న చిత్రం వసంత కోకిల.. ఇందులో బాబీ సింహా సరసన కశ్మీర హీరోయిన్‌గా నటిస్తోంది. నలభై ఏళ్ల క్రితం కమల్‌హాసన్, శ్రీదేవి నటించిన సూపర్‌హిట్ మూవీ వసంతకోకిల టైటిల్‌లో ఈసినిమారూపొందుతోంది.. ఈ సినిమాను తెలుగులో రామ్ తల్లూరి నిర్మిస్తున్నారు. తెలుగు, తమిల, కన్నడ భాషల్లో రూపొందుతోంది.. ఈచిత్రం ట్రైలర్‌ను అధికారికంగా విడుదల చేశారు. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటోంది.. బాబీ సింహా, కశ్మీర పరదేశి లవ్‌ట్రాక్‌తోపాటు వారి చుట్టూ జరిగే సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో సినిమా సాగనున్నట్టు ట్రైలర్‌ను చూస్తే చెబుతోంది.. మిస్టరీ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతోంది.. ఈచిత్రంలో బాబీ సింహా రుద్రపాత్రలోకన్పించనున్నారు. ప్రముఖ నటుడు ఆర్య కూడ కీలకపాత్రలోనటిస్తున్నారు. రమణన్ పురుషోత్తమ్ దర్శకత్వం వహిస్తున్నారు. రేష్మి సిన్హా, రజనీ తల్లూరి , రామ్ తల్లూరి నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# 'రైటర్ పద్మభూషణ్' యూనిట్‌కు సూపర్‌స్టార్ అభినందన

రైటర్ పద్మభూషణ్ చిత్రాన్ని సూపర్‌స్టార్ మహేష్ బాబు వీక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, హార్ట్‌చార్మింగ్ ఫిల్మ్ అన్నారు.. చాలా బాగా ఎంజాయ్ చేశానని తెలిపారు. ఫ్యామిలీస్



తప్పనిసరిగా చూడాల్సిన సినిమా అన్నారు. సినిమాలో సుహాస్ నటన నచ్చిందన్నారు. ఘనవిజయం సాధించిన శరత్ , అనురాగ్‌రెడ్డి, షణ్ముఖ ప్రశాంత్, టీంకు అభినందనలు అని అన్నారు. అలాగే సుహాస్, దర్శకుడు, నిర్మాతలతో కలిసి ఉన్న ఫొటోను ఆయన షేర్ చేశారు. ఈచిత్రం బాక్సాఫీసువద్ద అద్భుతాలు చేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటోంది.

# పాన్‌ఇండియా కాదు. గ్లోబల్ 'కబ్జా' చేస్తున్నాం: ఉపేంద్ర

ఇండియన్ రియల్ స్టార్ ఉపేంద్ర హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కబ్జ'... పాన్‌ఇండియా రేంజ్‌లో కన్నడ, తెలుగు, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ఈచిత్రం మార్చి 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఆర్ చంద్రు దర్శక, నిర్మాణంలో రూపొందిన ఈచిత్రం తెలుగులో ప్రముఖ నిర్మాత ఎస్.సుధాకర్ రెడ్డి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు.. హీరో నితిన్ సొంత బ్యానర్స్ రుచిలా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్‌సినిమాస్ పతాకాలపై తెలుగులో రిలీజ్ అవుతోంది.. ఈసినిమా టైటిల్ సాంగ్‌ను తాజాగా హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఉపేంద్ర, శ్రియాశరణ్, ఆర్. చంద్రు తోపాటు యూనిట్ సభ్యులు పాల్గొ న్నారు.. ఉపేంద్ర మాట్లాడుతూ, కబ్జ చిత్రం తర్వాత నా టీం గురించి నేను మాట్లాడు తానని అన్నారు. ఇపుడు చంద్రు గురించి మాత్రమే మాట్లాడగలనని అన్నారు. ఈసినిమా స్టార్ట్ అయిన తర్వాత కరోనా కూడ వచ్చిందని, అయితే చంద్రు వెనక్కి తగ్గలేద న్నారు.. మూడే ళ్లు ఇష్టపడి భగీరథుడిలా సినిమాను ఇక్కడి దాకా తీసుకొచ్చా రన్నారు.. శ్రియశరణ్ ఇపుడు తనతో యాక్ట్ చేయటం ఆనందంగా ఉందన్నారు. అలాగే జానీమాస్టర్, నేను తెలుగు ఇండస్ట్రీని చూసి నేర్చుకుని, రాసుకుని సినిమాలు చేశానని అన్నారు. అందరి సహకారానికి ధన్యవాదాలు అన్నా రు. మార్చి 17న ఇండియానే కాదు గ్లోబల్‌ను కబ్జ చేయబోతు న్నామని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, నా కెరీర్‌లో పాన్‌ఇండియా మూవీని ఉపేంద్రగారితో చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇంత పెద్ద సినిమా చేస్తానని ఊహించలేదన్నారు. కార్యక్రమంలో



నిర్మాత సాయినాథ్ మాట్లాడుతూ, థియేటర్లలో అందరి అంచనాలకు మించి సిని మా ఉంటుందన్నారు. ఉపేంద్రగారు అద్భుతంగా నటించార న్నారు. దర్శకుడు చక్కగా తెరకెక్కించారని అన్నారు. కార్యక్రమం లో నిర్మాత హనుమంతారెడ్డి, అలంకార్, శ్రియాశరణ్, విశ్వక్‌సేన్, డివివి దానయ్య, వరదరాజులు, రైటర్ చంద్రబోస్, లగడపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




# 'సంగీత శిఖరం కృంగిపోయింది'

సంప్రదాయ కళలైన సంగీతాన్ని, నృత్యాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చిన మహానుభావుడు కె. విశ్వనాథ్ అని తెలంగాణ రాష్ట్రటూరిజమ్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. తాజాగా వనస్థలిపురంలోని హిల్ కాలనీలో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలోప్రముఖ దర్శకుడు కె.విశ్వనాథ్, ప్రముఖ గాయనీమణి వాణీజయరామ్‌సంస్మరణ సభను నిర్వహించారు.. ముఖ్యఅతిగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడారు.. తొలుత విశ్వనాథ్,



వాణీజయరామ్‌చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.. విశ్వనాథ్‌గారి సినిమాల్లో మానవ సంబంధాలకు పెద్దపీట వేసేవారన్నారు. జాతీయస్థాయిలో ఆయన ప్రతి చిత్రం ఏదో ఒక అవార్డును పొందిందని అనానరు.. మరో సంప్రదాయ గాయనీ వాణీ జయరామ్ మనల్ని విడిచి వెళ్లిపోవటం బాధాకరమని అన్నారు. విశ్వనాథ్, వాణీజయరామ్ నిష్క్రమణతో సంగీత శిఖరం క్రుంగిపోయిందన్నారు.. కార్యక్రమంలో కేంద్ర ఫిల్మ్ సెన్సార్‌బోర్డు సభ్యుడు సిరిపురం అప్పారావు మాట్లాడారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షత వహించారు.. శంకర్, శివ , షిప్పింగ్ కార్పొరేషన్ మాజీ అధికారి సుబ్రహ్మణ్యంతోపాటు పలువురు సంగీతాభిమానులు పాల్గొన్నారు.

# ట్విన్స్ హీరోలుగా కొత్త సినిమా

కవలలు హీరోలుగా ఓ కొత్త సినిమా రాబోతోంది.. టిఎస్‌ఆర్ మూవీ మేకర్స్ బ్యానర్ ప్రారంభోత్సవం సందర్భంగా తిరుపతి శ్రీనివాసరావు నిర్మాణంలో ప్రొడక్షన్ నెం1 చిత్రానికి శ్రీకారం చుట్టారు.. ఈసందరభ్ంగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. నిజజీవితంలోని కవలలు రామకృష్ణ, హరికృష్ణ హీరోలుగా నటిస్తున్నారు.. ఈసంరదభ్ంగా నిర్మాత మాట్లాడుతూ, టాలీవుడ్ ఇండస్ట్రీలో



మా కంటూ ఓస్థానం ఏర్పరచుకునేందుకు టిఎస్‌ఆర్ మూవీ మేకర్స్ సంస్థను ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈసందర్భంగా ప్రొడక్షన్ నెం1కు శ్రీకారంచుట్టినట్టు తెలిపారు. మా పిల్లలు రామకృష్ణ, హరికృష్ణ ఇద్దరినీ ఈసినిమాద్వారా ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నామని తెలిపారు. అందరూ వీరిద్దరినీ ఆదరించాలని కోరుతున్నానని అన్నారు. కార్యక్రమంలో స్టంట్ మాన్ బద్రీ, బస్‌స్టాప్ కోటేశ్వరరావు, హీరోలు రామకృష్ణ, హరికృష్ణ, ప్రముఖ నిర్మాత కుప్పిలి శ్రీనివాస్ ప్రసంగించారు. మీలో ఒక్కడు సినిమా నిర్మాత కుప్పిలి శ్రీనివాసరావు, అశోక్‌కమార్, బస్టాప్ కోటేశ్వరరావు, రచ్చరవి, అరుందతి శ్రీనివాస్, టివి5 వి.వెంకటేశ్వర్లు, నటుడు విజయభాస్కర్, గబ్బర్‌సింగ్ బ్యాచ్ పాల్గొన్నారు.

# 'ఐపిఎల్' ప్రీరిలీజ్ ఈవెంట్

బీరం వరలక్ష్మీ సమర్పణలో అంకిత మీడియా హౌస్ బ్యానర్‌పై విశ్వకార్తికేయ, శరణ్, అవంతిక, అర్చన గౌతమ్ హీరోహీరోయిన్లుగా , సురేష్ లంకపల్లి దర్శకత్వంలో బీరం శ్రీనివాస్ నిర్మిస్తున్న చిత్రం ఐపిఎల్. ఫిబ్రవరి 10న విడుదల కానుంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ప్రసాద్




ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు,. హీరో విశ్వకార్తికేయ మాట్లాడుతూ, నేనెపుడూ మా అమ్మ నాన్నలకు కృతజ్ఞతలు చెప్పుకుంటానని, ఒక మూవీ పూర్తిచేయటం ఒక టాస్క్ అన్నారు. అది 200 థియేటర్లలో రిలీజ్ చేస్తున్నారని అన్నారు. సంగీత దర్శకుడు వేంగి అందించారన్నారు. క్రికెట్‌ను, ఉగ్రవాదాన్ని మిక్స్‌చేసి దర్శకుడు బాగా తెరకెక్కించారన్నారు.. కార్యక్రమంలో నిర్మాత డిఎస్‌రావు, కొరియోగ్రాఫర్ గణేష్‌మాస్టర్, ఉదయ భాస్కర్., విక్రమాదిత్య , నిర్మాత బెక్కం వేణుగోపాల్, రచ్చ రవి, నిర్మాత బీరం శ్రీనివాస్, రాహుల్‌సిప్లిగంజ్, సంగీత దర్శకుడు వేంగి సుధాకర్, దర్శకుడు సురేష్ లంకలపల్లి, హీరోయిన్ అవంతిక, హీరో నితిన్ నాష్ తదితరులు ప్రసంగించారు.

# ఎసిబికి చిక్కిన చిన్నశంకరంపేట ఆర్ఐ

## లక్ష రూపాయల లంచం తీసుకుంటుండగా పట్టివేత





చిన్నశంకరంపేటలో వివరాలను వెల్లడిస్తున్న ఏసీబీ డీఎస్పీ ఆనంద్. ఆర్ఐ శ్రీహరి వద్ద స్వాధీనం చేసుకున్న లక్ష రుపాయల నగదు, ఆర్ఐ శ్రీహరి

**చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** ఓ రైతు తన పట్టా పాస్ పుస్తకంలో తన భూమి వివరాలను పొందు పర్చాలని మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం ఆర్ఐ వద్దకు వెళ్లాడు. పోలం పట్టా పాస్ పుస్తకంలో వివరాలను నమోదు చేయాలంటే ఆ ఆర్ఐ డబ్బులను డిమాండ్ చేశాడు. చేసేది ఏమి లేక ఆ రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఉమ్మడి మెదక్ జిల్లా ఏసీబీ డిఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... చిన్నశంకరంపేట మండల పరిధిలోని సంగాయపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ 1313 సర్వే నంబర్‌లో 22 గుంటల పొలం కలదు. పాత పట్టా పాస్ పుస్తకంలో 22 గుంటల పొలాల వివరాలు కనిపించగా కొత్త పట్టా పాస్ పుస్తకంలో ఆ పొలం వివరాలు ఏక్కడా నమోదు కాలేదు. గమనించిన రైతు శ్రీనివాస్ ఆర్ఐ శ్రీహరిని సంప్రదించి తన పొలాన్ని పాస్ పుస్తకంలో నమోదు చేయాలని కోరారు. పొలం వివరాలు నమోదు చేయాలంటే రూ. 2లక్షల రుపాయలు వరకు ఖర్చు అవుతుందని, డబ్బులను అందించిన వెంటనే పని పూర్తి చేస్తానని ఆ రైతుకు తెలిపాడు. అన్ని డబ్బులు తన వద్ద లేవని తెలపడంతో నీ పొలం ప్రక్కనే నా స్థలం కూడా ఉందని, నీ పొలం నుండి నాకు 18 గజాల స్థలం కావాలని అతనికి చెప్పాడు. అ స్థలం ఖరీదును తిసివేసి మిగతా డబ్బులు ఇవ్వాలని బేరసారాలు సాగించి చివరకు లక్ష రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. పాస్ పుస్తకంలో పొలం వివరాలు నమోదు అయ్యాకే తనకు డబ్బులను ఇవ్వాలని ఆర్ఐ సూచించారు. అనుకున్నట్లుగానే ఆర్ఐ శ్రీహరి తన పంట పొలాన్ని పట్టాపాస్ పుస్తకంలో నమోదుచేశాడు. చందంపేట గ్రామానికి చెందిన విఆర్ఏ సురేష్ బాబు సహాయంతో రైతు శ్రీనివాస్ పై డబ్బులను ఇవ్వాలని ఒత్తిడి పెంచాడు. చేసేది ఏమి లేక విసిగిపోయిన ఆ రైతు జనవరి 5న ఉమ్మడి మెదక్ జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్‌ను సంప్రదించాడు. ఈ మేరకు సోమవారం ఏసీబీ అధికారులు వలపన్ని మండల పరిధి రుద్రారం గ్రామ శివారులో రైతు శ్రీనివాస్, ఆర్ఐ శ్రీహరి, విఆర్ఏ సురేష్ బాబులకు డబ్బులను అందించాడు. వారు ఏసీబీ అధికారులను గమనించి ద్విచక్ర వాహనంపై పారిపోతుండగా డీఎస్పీ ఆనంద్ తన సిబ్బంది సహాయంతో వారిని వెంబడించి పట్టుకున్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి తరలించి వారి వద్ద ఉన్న లక్ష రుపాయలను స్వాధినం చేసుకోని అదుపులోకి తిసుకున్నారు. చందంపేట గ్రామానికి చెందిన సురేష్ బాబు ఇంటి వద్ద ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. విచారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు. ఆయన వెంట ఏసీబీ సిఐలు వెంకట్‌రాజ్ గౌడ్, రమేష్‌లు పాల్గొన్నారు.

## విద్యా శాఖ కేటాయింపులపై విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల పెదవి విరుపు

### కనీసం 7 శాతం కూడా కేటాయించ లేదని మండిపాటు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమ వారం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన నిధులు సంతృప్తికరంగా లేవని ఇటు విద్యార్థి సంఘాలతోపాటు.. అటు ఉపాధ్యాయ సంఘాలు విమర్శిస్తున్నాయి. విద్యా రంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 7 శాతం నిధులను కూడా కేటాయించలేదని విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు సంతృప్తికరంగా లేవని టీఎస్ యూటీఎఫ్ అభిప్రాయపడింది. విద్యా రంగాన్ని అభివృద్ధి చేయడానికి ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవన్నారు. ఇంగ్లీష్ మీడియం కోసం ప్రత్యేకంగా ఉపాధ్యాయ నియామకాలు, మౌలిక వసతుల కోసం కేటాయింపులు లేవని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భారీ బడ్జెట్‌లో మరోసారి విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ విమర్శించింది. మొత్తం బడ్జెట్‌లో విద్య రంగానికి కేవలం 6.57 శాతం(రూ. 19,093 కోట్లు) మాత్రమే కేటాయించిందని సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగరాజు తెలిపారు. విద్యారంగానికి కనీసం 10 శాతం కూడా నిధులను కేటాయించలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ విమర్శించింది. విద్యారంగానికి బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా.. కేవలం 6.57 శాతం నిధులనే కేటాయిస్తే ప్రభుత్వ విద్యారంగం ఎలా మనగలుగుతుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం పరశురామ్ ప్రశ్నించారు. బడ్జెట్‌లో సవరణలు చేసి నిధులను పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) మండిపడింది. విద్యారంగానికి బడ్జెట్‌లో రూ. 19,093 కోట్లను కేటాయించడం పట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠరెడ్డి, ప్రధానకార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యారంగానికి బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 6.57 శాతం నిధులను కేటాయిస్తే విద్యా రంగం అభివృద్ధి అవుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం పునరాలోచించి నిధులను పెంచాలని డిమాండ్ చేశారు.

## టిఎఫ్ఆర్‌సి చైర్మన్‌గా జస్టిస్ గోపాల్‌రెడ్డి

### సభ్యులను నియమిస్తూ ఉత్తర్వులిచ్చిన ప్రభుత్వం

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజ్ రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సీ) ఛైర్మన్‌గాహైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ ఏ గోపాల్‌రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వంఉత్తర్వులు జారీ చేసింది. ఏఎఫ్ఆర్‌సీ ఛైర్మన్‌తోపాటు సభ్యులను నియమిస్తూ విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ జీవో ఆర్‌టీ నంబర్ 16ను జారీ చేశారు. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ ఇతర వృత్తి విద్య కాలేజీల్లోని ఇంజనీరింగ్‌తోపాటు ఇతర వృత్తి విద్య కోర్సులకు సంబంధించిన ఫీజులనునిర్ణయించడం కోసం ప్రభుత్వం ఏఎఫ్ఆర్‌సీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఏఎఫ్ఆర్‌సీ ఛైర్మన్‌గా జస్టిస్ ఏ గోపాల్‌రెడ్డిని నియమిస్తూ సభ్యులుగా జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూర్ హుస్సేన్(అకడమిక్ ఎక్స్‌పర్ట్ ఆన్ టెక్నికల్ ఎడ్యుకేషన్), డాక్టర్ విమలా థామస్ డైరక్టర్ సిద్ధిపేట మెడికల్ కాలేజ్(అకడమిక్ ఎక్స్‌ఫర్ట్ ఆన్ మెడికల్ ఎడ్యుకేషన్) జీవిలక్ష్మణ్‌రావు(ఫైనాన్స్ ఎక్స్‌ఫర్ట్),పి సుధీర్‌రెడ్డి(లీగల్ ఎక్స్‌ఫర్ట్),వీసీఓయూ(ఫర్ ఇంజనీరింగ్ కోర్సెస్), వీసీ- కాళోజీ నారాయణరావుహెల్త్ యూనివర్సిటీ(ఫర్ మెడికల్ కోర్సెస్), వీసీ-ఎంజీయూ(ఫర్ బీఈడీ అదర్ కోర్సెస్), ఆర్థిక శాఖ నుంచి ఒక ప్రభుత్వ ప్రతినిది, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, ఏఐసీటీఈ నుంచి ఒక ప్రతినిధి, ఏఎఫ్ఆర్‌సీ ఛైర్మన్ ఒక స్పెషల్ ఇన్వైటీని ఆహ్వానించవచ్చు, వారితోపాటు ప్రిన్సిపాల్ సెక్రటరీ, సెక్రటరీ విద్యాశాఖ, హెల్త్ అండ్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ వారు మెంబర్ సెక్రటరీగా కొనసాగుతారని ఉత్తర్వులో పేర్కొన్నారు. అయితే వీరి పదవీకాలం ఎప్పటి వరకు కొనసాగుతుందనేది మాత్రం ఉత్తర్వులో స్పష్టంగా పేర్కొనలేదు.

## ఇలవైకుంఠపురం గంగాపూర్

### భక్తుని కొరకు గంగాపూర్ తరలి వచ్చిన తిరుమలేశుడు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా కొనసాగుతున్న గంగాపూర్ తిరుమలేశుని జాతర వైభవంగా, కన్నుల పండుగగా, కోరి వచ్చిన భక్తులకు కొంగుబంగారమై విలసిల్లుతోంది. మూడు రోజులు సాగే ఈ జాతరలో మొదటి రోజు శ్రీనివాసుని కల్యాణం ఎంతో వైభవంగా



జన సంద్రమైన గంగాపూర్

జరిపించారు. రెండవ రోజు రథోత్సవం పద్మావతి శ్రీనివాసులను రథాలపై మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశాడు. మూడవ రోజు అయిన సోమవారం శ్రీనివాసుడికి వైభవోపేతంగా నాగవల్లిని జరిపించారు. ఈరోజు సాయంత్రంతో ఈ ఉత్సవాలకు ముగింపు కానుంది. మూడు రోజులుగా జనసందోహం నెలకొని ఉంది. భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణం సందడిగా నెలకొంది, వేకువజాము నుంచి భక్తులు దర్శనం కోసం క్యూలైన్‌లో బారులు తీరిన విధంచూస్తే గంగాపూర్ మరోతిరుమలలా గోచరిస్తుంది.

**ముగిసిన గంగాపూర్ జాతర నెవేరని పర్యాటక కేంద్రం హామీ**


అ క్షేత్ర ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా ప్రకటించాలని ప్రజలు పాలకులను వెడుకుం టున్నారు. ఇక్కడ ఉన్న సమస్యలను పరిష్కరించాలని భక్తులు కోరుకుంటున్నారు. రెబ్బన నుండి గంగాపూర్ వరకు డబుల్ రోడ్డు వేయించాలని, దేవాలయంలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. సంవత్సరానికి దేవాలయ ఆదాయం గణనీయంగా పెరిగినప్పటికీ కొన్ని సమస్యలు ఇప్పటికి అలాగే ఉన్నాయని, దేవాలయానికి ఎంతో పురాతనమైన చరిత్ర ఉన్న దాని పైన దృష్టి సారించడం లేదని, అభివృద్ది చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని భక్తులు, ప్రజలు కోరుకుంటున్నారు.

## చంద్రాయిన్‌పల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం

### ముగ్గురు మృతి, మరో ఇద్దరి పరిస్థితి విషమం

**మాడ్గుల,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలంలోని చంద్రాయిన్‌పల్లి సమీపంలో ఘోరరోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో ముగురు అక్కడికక్కడే మృతి చెందగా ఒక్కరు తీవ్రగాయాల పాలయ్యారు. సిఐ కృష్ణమోహన్ కథనం ప్రకారం సంద్రాలగడ్డతాండ గ్రామ పంచాయితీ చెందినవారు ఆమన్‌గల్లు లో ఓశుభకార్యంలో పాల్గోని తిరుగు ఆటో ప్రయాణంలో చంద్రాయిన్‌పల్లి సమీపంలో ట్రాక్టర్ అటోను ఢీకొంకని ఆమన్‌గల్లు మండలంలోని నుచ్చుగుట్టకు చెందిన విదిత్య శాంతి(45) సంద్రాలగడ్డ తాండకు చెందిన నేనవత్ పత్య (35) నేనవత్ అభి(6) అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన శాంతి భర్త బిక్కు సంద్రాలగడ్డ తాండకు చెందిన శారధల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. మృత దేహాలను కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పుతికి తరలిచినట్లు తెలిపారు. గాయపడిన వారిన హైదరాబాద్‌కు తరలిచారు.

## హైకోర్టు తీర్పుపై సుప్రీంను ఆశ్రయిస్తాం: ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



**హైదరాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** అధికార పార్టీ ఎమ్మెల్యేల కొనుగోలు యత్నం కేసులో తెలంగాణ సర్కార్‌కు మళ్లీ చెక్కెదురైంది. సిబిఐ విచారణకే మొగ్గు చూపిస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్ గ్రీన్ సిగ్నల్ ఇస్తూ తీర్పు వెలువరించింది. దీనిపై ఎమ్మెల్యే గువ్వల బాలరాజు స్పందిస్తూ..ఎమ్మెల్యేల ఎర కేసులో సిబిఐ విచారణకు సహకరిస్తామని, కేంద్ర దర్యాప్తు సంస్థలకు భయపడం అన్నారు. న్యాయ వ్యవస్థపై తమకు నమ్మకం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకొని ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను, ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్నారని గువ్వల ఆరోపించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని..తమ పోరాటాన్ని కొనసాగి స్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సిబిఐ, ఈడీలను జేబు సంస్థలుగా వాడుతోందని ఆయన ఆరోపించారు. విచారణ సంస్థలతో తమను ఇబ్బంది పెట్టాలని కేంద్రం చూస్తోందన్నారు. తెలంగాణ సర్కారును కూల్చే కుట్ర ఎవరు చేశారో అందరికీ తెలిసిందేనని చెప్పారు. కంఎద్రంలోని బిజెపి సర్కారు తమను ఇబ్బంది పెడితే సహించేది లేదన్నారు.

## సికింద్రాబాద్ హాకీ గ్రౌండ్స్‌లో నిరంకారీ భక్తుల సమ్మేళనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: హైదరాబాద్,ఫిబ్రవరి6:** నిరంకారీ భక్తులతో పాటు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రజలు సికింద్రాబాద్‌లోని హాకీ గ్రౌండ్స్ లో పెద్ద ఎత్తున జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరయ్యారు. సద్గురు మాతా సుదీక్షా జీ మహారాజ్ భక్తులకు ఆధ్యాత్మిక సందేశాన్ని అందజేశారు. భగవంతున్ని సంతు సాధులను పూజించాలని, వారి బోధనలను ఆచరించాలని పేర్కొన్నారు. దైవ జ్ఞానం పొందేందుకు ప్రతి మానవుడు లక్ష్యంగా జీవించాలని బోధించారు.

## ముషార్రఫ్‌పై థరూర్ ట్వీట్: బిజెపి తీవ్ర అభ్యంతరం!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు జనరల్ పర్వేజ్ ముషారఫ్ మరణంపై కాంగ్రెస్ నేత శశి థరూర్ చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగింది. శాంతికోసం గట్టిగా ప్రయత్నించిన వ్యక్తిగా ముషారఫ్‌ను అభివర్ణించడంపై అధికార బిజెపి నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మన దేశ సైనికులను చిత్ర హింసలకు గురిచేసిన వ్యక్తిని శాంతి కోసం ప్రయత్నించిన వ్యక్తంగా ఎలా అభివర్ణిస్తారని ప్రశ్నించారు. దీనికి థరూర్ తిరిగి కౌంటర్ ఇవ్వడంతో వివాదం పెద్దదైపోయింది. భారత్‌తో కార్గిల్ యుద్ధానికి ప్రధాన కారకుడు ముషారఫ్ అరుదైన రుగ్మతతో బాధపడుతున్న ఆయన దుబాయిలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించారు. ఆయన మరణంపై శశి థరూర్ ట్వీట్ చేశారు. ‘ఒకప్పుడు భారతదేశానికి శత్రువు. ఆయనే 2002-2007 మధ్య శాంతి స్థాపనకు నిజమైన శక్తిగా మారారు. ఆ రోజుల్లో ఆయన్ని యేటా ఐక్యరాజ్యసమితిలో కలిసేవాణ్ని, వ్యూహాత్మక ఆలోచనలతో తెలివిగా, ఆకర్షణీయంగా, స్పష్టంగా కనిపించేవారు” అంటూ ముషారఫ్ మరణంపై సంతాపం వ్యక్తం చేస్తూ థరూర్ ట్వీట్ చేశారు. దీనిపై అధికార పార్టీ బిజెపి తీవ్రస్థాయిలో మండిపడింది. థరూర్ ట్వీట్ కాంగ్రెస్ వైఖరిని ప్రతిబింబిస్తోందంటూ కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ విమర్శించారు. ‘మన దేశంలోకి ఉగ్రవాదాన్ని చొప్పించి అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధంగా మన సైనికులను హింసించిన వ్యక్తిలో మీరు శాంతిని వెతుకుతున్నారా?’ అని ప్రశ్నించారు. దీనికి థరూర్ బదులిస్తూ, చనిపోయిన వ్యక్తి గురించి మంచి మాటలు మాట్లాడే భారత్‌లో తాను పెరిగానన్నారు. ముషారఫ్ భారత్‌కు శత్రువే.

కార్గిల్ యుద్ధానికి బాధ్యుడే. కానీ 2002-2007 మధ్య తన స్వప్రయోజనాల కోసం భారత్‌తో శాంతిని బలంగా కోరుకున్నారు. భారత్‌కు మిత్రుడు కాకపోయినప్పటికీ, మనలాగే శాంతిలోనే ఆయన తన వ్యూహాత్మక ప్రయోజనాలను వెతుకున్నారు అని థరూర్ ట్వీట్‌చేశారు.



## గిరిజన ఉపాధ్యాయులకే ఏజెన్సీ ప్రాంతాల్లో పదోన్నతులు కల్పించాలి

### మంత్రి కెటిఆర్‌కు టిటియు జెఎసి విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ఉపాధ్యాయులకు మాత్రమే పదోన్నతులు, నియామకాలు చేపట్టాలని ట్రైబల్ టీచర్స్ యూనియన్ జేఏసీ(టీటీయూ జేఏసీ) నేతలు ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావుకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విప్ రేగకాంతారావు, ఎమ్మెల్యే ఆత్రం సక్కు అధ్వర్యంలో టీటీయు జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు ఇస్లావత్ లోక్యా నాయక్, కల్తూరి జయబాబు, మోకాళ్ల శ్రీనివాసరావు, మాలోతు రామారావు సోమవారం మంత్రి కేటీఆర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్‌కు తమ సమస్యలను వివరించినట్టు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ఉపాధ్యాయులకు మాత్రమే పదోన్నతులు, నియామకాలు చేపట్టాలని మరియు ఏజెన్సీ, మైదాన ప్రాంతాలకు వేరు వేరుగా బదలీలు పదోన్నతులు చేపట్టాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు జీవో నంబర్ 3పై ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రివ్యూ పిటిషన్ వేసిందని.. దానికి లోబడి ఏజెన్సీలో ఉన్న పదోన్నతులను స్థానిక గిరిజన ఉపాధ్యాయులకు ఇచ్చేలా కండిషనల్‌బేస్ మీద పదోన్నతులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు జేఏసీ నేతలు తెలిపారు. ఇదే విషయాన్ని చరవాణిలో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ క్రిస్టియానా జెడ్ చోంగ్తుతో మాట్లాడి గిరిజన ఉపాధ్యాయులకు అనుకూలంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు జేఏసీ నాయకులు తెలిపారు. శాసనసభ సమావేశాల్లో జీవో నంబర్3ని పకడ్బందీగా అమలు చేయడానికి అసెంబ్లీలో రెసెల్యూషన్ తీసుకొచ్చి ఎజెన్సీ జీవోలపై చట్టబద్ధత తీసుకొచ్చి ఆదివాసీ, గిరిజనులకు న్యాయం చేస్తామని అందుకు రాష్ట్రప్రభుత్వం సిద్ధంగాఉందని మంత్రి కేటీఆర్ స్పష్టమైన హామీ ఇచ్చారని జేఏసీ నేతలు లక్ష్మణ్ నాయక్, జయబాబు తెలిపారు.

## ప్రధాన్‌మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కింద

# 1000మందికి పోషకాహారం అందించనున్న ఎస్‌బిఐ

### రూ.37.29లక్షల చెక్కును అందించిన ఎస్‌బిఐ చైర్మన్ దినేష్‌కుమార్



**హైదరాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కంద 1000 మంది టిబి రోగులను ఎస్‌బిఐ దత్తత తీసుకుంది. వారికి పోషకాహారం అందించాలని నిర్ణయించింది. కనెక్ట్ టూ ఆంధ్రాలో భాగంగా ఎస్‌బిఐ వారికి సహాయం అందించనుంది. సిఎస్ఆర్ కింద వారికి రూ. 37.29లక్షలను అందివ్వాలని నిర్ణయించింది. అందులో భాగంగానే ఎస్‌బిఐ చైర్మన్ దినేష్‌కుమార్ ఖరా చెక్కును విజయవాడలో ఏపి స్టేట్ టిబి అధికారి నాగరాజు, సీనియర్ కన్సల్టెంట్ నాగరాజులకు అందించారు. టిబి రోగులకు ఆరు నెలల పాటు పోషకాహారాన్ని అందివ్వాలన్న లక్ష్యంతో ఎస్‌బిఐ ఈ మెత్తాన్ని వారికి అందించింది. ఈ సందర్భంగా చెక్కును అందించిన వారిలో ఎల్‌హెచ్‌ఓ అమరావి నవీన్ చంద్ర, గుండురావు, కృష్ణ వర్మ, ఓం నారాయణ శర్మలు పాల్గొన్నారు.



సోమవారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేస్తున్న జర్నలిస్టులు

## జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం అమలులోకి తేవాలి

### తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్‌మాదిగ

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** జర్నలిస్టులపై జరుగుతున్న బెదిరింపులు, దాడుల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాన్ని రూపొందించి అమలులోకి తేవాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ ఫోరం రాష్ట్రఅధ్యక్షుడు బూర్గుల నారేందర్‌మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం న్యూడిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. అవినీతి, అక్రమాలు, భూకబ్జాలపై వార్తలు రాసే వర్కింగ్ జర్నలిస్టులపై అక్రమార్కులు దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి తెలుగు రాష్ట్రాలలో జర్నలిస్టులు నిత్యం బెదిరింపులకు దాడులకు గురవుతున్నారని పేర్కొన్నారు. సమాజంలో నెలకొన్న దూర్మార్గమైన కుల వ్యవస్థ మూలంగా మాదిగ జర్నలిస్టులు వివక్షతకు గురవుతున్నారని వాపోయారు. జర్నలిస్టుల రక్షణ కోసం మహారాష్ట్ర ప్రభుత్వం 2017లోనే చట్టాన్ని రూపొందించి అమలు చేస్తుందని అలాంటి చట్టాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేసి వర్కింగ్ జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల రక్షణ కోసం ప్రజా ప్రతినిధులు పార్లమెంట్‌లో మాట్లాడాలని కోరారు. అపరిస్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యేంతరకు తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం పోరాడుతుందని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహా దారులు రఘుపతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి రాజేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి సురేందర్, రాష్ట్ర కార్యదర్శి అంకగళ్ల కరుణాకర్, రాష్ట్ర కోశాధికారి మంకాల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఆశోక్, సీనయ్య, రవికుమార్, నరసింహా, ఉపేందర్, రాములు, సుమన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన్యంకొండలో ఘనంగా వెంకటేశ్వరస్వామి రథోత్సవం

## స్వామివారిని దర్శించుకొన్న లక్షమంది భక్తులు: హాజరైన రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్




సోమవారం మన్యంకొండలో రథోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం, స్వామివారికి హారతిని చూయిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**దేవరకద్ర,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి రథోత్సవం సోమవారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పవిత్రఘట్టానికి జిల్లా నుండే గాక వివిధ రాష్ట్రాలనుండి కొన్ని వేల మంది భక్తులు మన్యంకొండకు తరలివచ్చారు. దాదాపు లక్షమంది భక్తులు ఈ ఉత్సవానికి వచ్చారని దేవస్థానం అధికారుల అంచనా. దీంతో దేవస్థానం భక్తజనసందోహంతో పులకించి పోయింది. రథోత్సవం సందర్భంగా మన్యంకొండ గిరులు హరినామశ్చరణతో మారుమోగిపోయాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలు గతనెల 31న అంగరంగా వైభవంగా ప్రారంభమ య్యాయి. అందులోని ప్రధానఘట్టమైన రథోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా స్వామివారిని మెట్లమార్గం గూండా శోహాయమానంగా అలంకరించిన గరుధవాహనంపై స్వామివారిని తేరుమైదానానికి పెద్దఊరేగింపుతో కాడగాల వెలుతురు, మిరుమిట్లు గొలిపే టపాసుల మధ్య స్వామివారిని భ్యాండు, సన్నాయి వాయిద్యాల మధ్య హరినామస్మరనల మధ్య తేరుమైదానానికి తీసుకవచ్చారు. అనంతరం వివిధ రకాలపూలు, రంగు రంగు విధ్యుత్‌బల్బులతో సర్వాంగసుందరాంగా అలంకరించిన రథంపై ఉంచి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ సాంప్రదాయం ప్రకారం ముందుగా రథం ముందు కుంభం పోసి ప్రత్యేక పూజల అనంతరం రథోత్సవానికి శ్రీకారం చుట్టారు. జిల్లా నలుమూలలనుండి తరలివచ్చిన భక్తులు స్వామివారి రథాన్ని లాగడానికి పోటీపడ్డారు. దీంతో దేవస్థానం పరిసరాలు జనసంద్రాన్ని తలపించాయి. ఈ కార్యక్రమాన్ని కన్నుల పండువలా నిర్వహించారు.

**హాజరైన మంత్రి శ్రీనివాస్‌గౌడ్:** మన్యంకొండలో జరిగిన రథోత్సవానికి జిల్లాకు చెందిన రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవం ప్రారంభానికి ముందు స్వామివారి మహామంగళ హారతిని మంత్రి స్వయంగా దర్శనం కోసం భక్తులకు చూయించారు. అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించారు. మంత్రి వెంట జిల్లా గ్రంధాలయసంస్థ చైర్మెన్ రాజేశ్వర్‌గౌడ్, ఆయా గ్రామాల ప్రజాప్రథినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. రథోత్సవం సందర్భంగా సర్ణాభరణ అలంరణలో స్వామివారు రథంపై ఊరేగుతూ భక్తకోటికి దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారిని వివిధ బంగారు ఆభరణాలు, గులాబిపూలమాలల మధ్య మెరసిపోయారు. ఈ నయనానందకర సుందరదృశ్యాన్ని చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకించి పోయారు. ఈ సందర్భంగా భక్తులు చేసిన దైవనామస్మరణతో మన్యంకొండ తేరుమైదానం మారుమొగింది. అనంతరం స్వామివారిని మళ్ళి గరుధవాహనంపైగర్భగుడిలోకి తీసుకెళ్ళి అక్కడ వివిద పూజలతో పాటు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. స్వామివారికి ప్రతీపాత్రమైన దాసంగాలను సమర్పించారు.

# రోహిత్ శర్మకు అగ్ని పరీక్ష

## అయిదు టెస్ట్‌లతో తేలనున్న భవితవ్యం!



**న్యూఢిల్లీ:** విరాట్ కోహ్లి వారసత్వాన్ని కొనసాగిస్తూ టీమిండియా పగ్గాలు అందుకున్న రోహిత్ శర్మకు అసలు సిసలు పరీక్ష ఎదురైంది. ప్రతిష్టాత్మక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ అతని కెప్టెన్సీ భవితవ్యానికి పరీక్షగా మారింది. ఆసియాకప్ 2022, టీ20 ప్రపంచకప్ వైఫల్యంతో ఇప్పటికే టీ20 సారథ్య బాధ్యతలను కోల్పోయిన రోహిత్ శర్మ టెస్ట్ కెప్టెన్సీ కూడా కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. ఓ వైపు టీమిండియా ప్రతిష్టాత్మక బోర్డర్, గవాస్కర్ ట్రోఫీ కోసం రెడీ అవుతుంటే మరోవైపు రోహిత్ శర్మ టెస్ట్ కెప్టెన్సీపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఈ నెల 9 నుంచి మొదలయ్యే ఈ మెగా సిరీస్‌ను గెలవడంతో పాటు ఐసిసి వరల్డ్ టెస్ట్ చాంపిన్‌షిప్ ఫైనల్లోనూ టీమిండియా విజయం సాధించి తీరాలి. అలా జరిగితేనే హిట్‌మ్యాన్ టెస్ట్ కెప్టెన్‌గా మరికొన్ని రోజులు ముందుకు సాగుతాడు. లేదంటే అతని ప్లేస్‌లో మరెవరైనా రావచ్చనే సంకేతాలు బలంగా కనిపిస్తున్నాయి. ఈ విషయాన్ని బిసిసిఐ ఇప్పటికే రోహిత్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. నాయకత్వంతో పాటు రోహిత్ బ్యాటింగ్‌తోనూ ఈ సిరీస్‌లో మెప్పించాల్సి ఉంది. కెరీర్ ప్రారంభంలో టెస్ట్‌ల్లో మిడిలార్డర్‌లో ఆడిన రోహిత్ మొదట్లో అదరగొట్టినా ఆ తర్వాత విఫలమయ్యాడు. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి శతకాలు సాధించాడు. కానీ ఆ తర్వాత మూడో శతకం కోసం మరో 19 మ్యాచ్‌ల వరకు ఎదురు చూడాల్సి వచ్చింది. ముఖ్యంగా విదేశాల్లో పేలవ ప్రదర్శన చేశాడు. స్వదేశంలో 2019 సౌతాఫ్రికాతో సిరీస్‌లో టెస్టుల్లోనూ ఓపెనర్‌గా మారడంతో అతని దశ తిరిగింది. విశాఖలో ఓపెనర్‌గా తొలి టెస్టులోనే రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీలు చేశాడు. మూడో మ్యాచ్‌లో ఏకంగా ద్విశతకం బాదేశాడు. 2021 ఇంగ్లాండ్ సిరీస్‌లోనూ రాణించాడు. కానీ గాయాల కారణంగా ఇటీవల అతని టెస్టు కెరీర్ సజావుగా సాగడంలేదు. టీమిండియా ఆడిన గత 10 టెస్టుల్లో 8 మ్యాచ్‌లకు దూరంగానే ఉన్నాడు. చివరగా నిరుడు మార్చిలో శ్రీలంకతో రెండు టెస్టుల్లో కలిపి 90 పరుగులు మాత్రమే చేశాడు. ఈ నేపథ్యంలో అతను బ్యాట్‌తోనూ రాణించి సహచరుల్లో స్ఫూర్తి నింపాల్సిన అవసరం ఉంది. డబ్ల్యుటిసి ఫైనల్‌తో 2021,23 సైకిల్ పూర్తవుతున్న నేపథ్యంలో కొత్త కెప్టెన్ హయాంలో 2023,25 సైకిల్‌ను మొదలుపెట్టాలని బిసిసిఐ భావిస్తోంది. కెప్టెన్సీ మార్పు గురించి చర్చించలేదు. కానీ కొత్త సైకిల్‌లోనూ కెప్టెన్‌గా కొనసాగాలంటే ఖచ్చితంగా ఫలితాలు చూపెట్టాలి. ఆ రిజల్ట్స్‌ను బట్టే సారథిని కొనసాగించాలా? వద్దా? అనేది డిసైడ్ అవుతుంది అని బిసిసిఐ అధికారి పేర్కొన్నాడు. 2013కు ముందు భారత్ చివరిసారి ఐసిసి ట్రోఫీని నెగ్గింది. ఆ తర్వాత 2018లో ఆసియా కప్‌ను సొంతం చేసుకుంది. రోహిత్ కెప్టెన్ అయ్యాక టీమిండియా వన్డే, టి20ల్లో నంబర్‌వన్ ర్యాంక్‌ను సాధించింది. టెస్ట్‌ల్లోనూ టాప్ ర్యాంక్‌కు చేరువవుతోంది. కానీ రోహిత్ ఒక్క ఐసిసి ట్రోఫీని మాత్రం సాధించిపెట్టలేకపోతున్నాడు. అందుకే బిసిసిఐ కూడా ఐసిసి ట్రోఫీ కోసం ఆతృతగా వెయిట్ చేస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో మరో ఐసిసి ట్రోఫీని కోల్పోలేం. ఈ విషయాన్ని రోహిత్‌కు తెలిపాం. మనం వరల్డ్‌కప్ గెలవకపోతే ద్వైపాక్షిక సిరీస్‌లో ఎన్ని విజయాలు సాధించినా వృథాయే. అందుకే ఈ సారి ఆ కరువు నుంచి బయటపడాలని భావిస్తున్నాం అని బిసిసిఐ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు.



## బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ అంటే కోహ్లీకి పూనకాలే

**న్యూఢిల్లీ:** భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్న ప్రతిష్టాత్మక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి మరో మూడు రోజుల్లో తెరలేవనుంది. నాగ్‌పూర్ వేదికగా గురువారం ప్రారంభం కానున్న ఈ ట్రోఫీలో పరుగుల వరద పారించడానికి ఇరు జట్ల బ్యాటర్లు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. విజయం కోసం తమ వ్యూహాలను సైతం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ సిరీస్‌లో వరల్డ్ బెస్ట్ టీమ్స్ తలపడుతుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈ సిరీస్‌కు సంబంధించిన చర్చలు జోరుగా జరుగుతుండగా మాజీ క్రికెటర్లు తమ అంచనాలను వెల్లడిస్తున్నారు. అభిమానులు గత రికార్డులను పరిశీలిస్తూ పరుగుల వరద పారించిన ఆటగాళ్ల వివరాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ నిలిచాడు. ఈ ట్రోఫీలో మొత్తం 34 మ్యాచ్‌ల్లో 65 ఇన్నింగ్స్‌లు ఆడిన సచిన్ 56.24 సగటుతో 3262 పరుగులు చేశాడు. ఇందులో 9 సెంచరీలు, 16 హాఫ్‌సెంచరీలున్నాయి. సచిన్ రిటైర్మెంట్ ప్రకటించి 9 ఏళ్లు అవుతున్నా ఈ రికార్డు చెక్కు చెదరలేదు. ఆ తర్వాత రికీ పాంటింగ్, వివిఎస్ లక్ష్మణ్, రాహుల్ ద్రావిడ్, మైకేల్ క్లార్క్ ఉన్నారు. ప్రస్తుతం క్రికెట్ ఆడుతున్న ఆటగాళ్లలో చతేశ్వర్ పుజారా అగ్రస్థానంలో ఉండగా స్టీవ్ స్మిత్, విరాట్ కోహ్లి తర్వాతి స్థానంలో ఉన్నారు. 2010,21 వరకు 20 మ్యాచ్‌ల్లో 37 ఇన్నింగ్స్‌లు ఆడిన చతేశ్వర్ పుజారా 54.08 సగటుతో 1893 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలతో పాటు 10 హాఫ్ సెంచరీలు ఉండగా అత్యధిక స్కోర్ 2.4. ఇక 2013,2021 వరకు 14 మ్యాచ్‌ల్లో 28 ఇన్నింగ్స్‌లు ఆడిన స్మిత్ 72.58 సగటుతో 1742 పరుగులు చేశాడు. ఇందులో 8 సెంచరీలు, 5 హాఫ్ సెంచరీలు ఉండగా 192 అత్యధిక స్కోర్. విరాట్ కోహ్లి 20మ్యాచ్‌ల్లో 36 ఇన్నింగ్స్‌లో 48.5 సగటుతో 1682 రన్స్ చేశాడు. ఇందులో ఏడు సెంచరీలు, 5 హాఫ్ సెంచరీలు ఉండగా, అత్యధిక స్కోర్ 169. ఆసీస్‌పై ఇప్పటికే ఏడు సెంచరీలు బాదిన విరాట్ కోహ్లి తాజా సిరీస్‌లో చుక్కలుచూపిస్తాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. ఆస్ట్రేలియా అంటే విరాట్ కోహ్లికి పూనకాలే వస్తాయని, బౌలర్లకు చుక్కలు కనిపించడం ఖాయమని జోస్యం చెబుతున్నారు. అభిమానులే కాదు సంజయ్ బంగర్, ఆకాశ్ చోప్రా వంటి మాజీ క్రికెటర్లుసైతం ఆసీస్‌పై కోహ్లి చెలరేగుతాడని బంగర్ తెలిపాడు. టెస్ట్ ఫార్మాట్‌తో విరాట్ కోహ్లి అసలు సిసలు సత్తా బయట పడుతోంది. గత రెండున్నరేళ్లుగా అతను ఇబ్బందిపడ్డాడు. ప్రస్తుతం తనబ్యాటింగ్ అప్రోచ్ చాలా ఫ్రెష్‌గా ఉంది. టీ20, వన్డేల్లో తన బ్యాటింగ్‌ను ఆస్వాదించాడు. టెస్ట్ క్రికెట్‌లోనూ అదే ఫామ్‌ను కొనసాగించగలడు. తన బ్యాటింగ్‌తో ఈ సిరీస్‌పై ప్రభావం చూపగలడు అని సంజయ్ బంగర్ పేర్కొన్నాడు.

## సూర్యను ఆడించడం కరెక్ట్ కాదు : బిసిసిఐ



**ముంబయి:** టీమిండియాకు కీలకమైన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి సమయం దగ్గర పడింది. రెండు జట్లు ఈ ట్రోఫీ కోసమే కాదు వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ చేరాలన్నా ఈ సిరీస్ గెలవాల్సిందే. పలువురు కీలక ఆటగాళ్లు ఈ సిరీస్‌కు దూరమవడంతో సూర్యకుమార్ యాదవ్ టెస్టు అరంగేట్రం చేస్తాడని వార్తలు వస్తున్నాయి. కానీ సూర్యను టెస్టులు ఆడించడం అంత మంచి నిర్ణయం కాదని నిపుణులు అంటున్నారు. దానికి కారణాలు ఏంటంటే సూర్యకుమార్ యాదవ్‌కు టెస్టు క్రికెట్‌లో ఎలాంటి అనుభవం లేదు. అసలు ఆడితే కదా అనుభవం వచ్చేది అనే వాదన సరైందే కానీ ఇలాంటి కీలకమైన సిరీస్‌లో చాలా ముఖ్యమైన స్థానంలో సూర్యకు అవకాశం ఇవ్వడం అంత సబబు కాదు. టీ20ల్లో అద్భుతంగా రాణించే సూర్య వన్డేల్లోపే ఆ ఫలితాలను పునరావృతం చేయలేకపోయాడు. అలాంటి వాడు టెస్టు క్రికెట్‌లో కష్టమైన స్థానంలో బ్యాటింగ్ చేస్తూ రాణించడం చాలా కష్టమనే చెప్పాలి. ఎందుకంటే ఇతర ఫార్మాట్లలో అద్భుతంగా రాణించిన చాలా మంది టెస్టుల్లో చేతులెత్తేసిన ఘట నలు చాలానే ఉన్నాయి కాబట్టి. సాధారణంగా టీమిండియాలో అరంగేట్రం చేసే ఆటగాళ్ల దేశవాళీ రికార్డులు చాలా మెరుగ్గా ఉంటాయి. అయితే సూర్యకుమార్ ఫస్ట్‌క్లాస్ రికార్డులు అంత గొప్పగా ఏం లేవు. టీమిండియాలో టెస్టు క్రికెట్ ఆడే బ్యాటర్లందరూ కూడా దేశవాళీల్లో 50పైగా సగటుతో పరుగులు చేసిన వాళ్లే. దీనికితోడు సర్ఫరాజ్ వంటి వాళ్లు కూడా భారీ సగటుతో టీమిండియాలో చోటు కోసం చూస్తున్నారు. ఇక సూర్య రికార్డు చూస్తే మొత్తం 79 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అతను 44.75 సగటుతో 5549 పరుగులు మాత్రమే చేశాడు. వీటిలో 14 సెంచరీలు, 28 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ప్రస్తుతం టీమిండియాలో ఉన్న వాళ్లందరిలో ఫస్ట్‌క్లాస్ రికార్డు ఇంత ఘోరంగా ఉన్న ఆటగాడు సూర్య ఒక్కటే కావడం గమ నార్హం. అంటే అతను తనకు దక్కిన ఆరంభాలను ఉపయోగించు కోవడంలో ఏ మాత్రం సక్సెస్ కాలేకపోతున్నాడన్న మాట. శ్రేయాస్ అయ్యర్ లేకపోయినా సూర్యను జట్టులోకి తీసుకో కుండా మరొకరికి అవకాశం ఇచ్చే ఛాన్స్ కూడా టీమిండియా వద్ద ఉంది. టీమిండియాకు యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం సూపర్ ఫామ్‌లోఉన్నాడు. అతన్ని మిడిలార్డర్‌లో ఆడించాలని ఎప్పటినుంచో నిపుణులు సూచిస్తున్నారు. అయినా టీం మేనేజ్‌మెంట్ ఎప్పుడూ అతనితో ఈ ప్రయోగం చేయలేదు. అలా చేయడానికి ఇదే మంచి సమయంకూడా. ఎందుకంటే ప్రస్తుతం గిల్ ఉన్న ఫామ్‌కు ఇప్పుడయితే అతను ఏ స్థానంలో అయినా రాణించడం గ్యారంటీగా కనిపిస్తోంది. లేదంటే గిల్‌ను ఓపెనర్‌గా పంపి కెఎల్ రాహుల్‌ను మిడిలార్డర్‌లో పంపొచ్చు.

## వాళ్లు వస్తే ఎంత?
## రాకుంటే ఎంత?

### పాక్ మాజీ ప్లేయర్ సంచలన వ్యాఖ్యలు

**ఇస్లామాబాద్:** ఆసియా కప్ 2023 నిర్వహణ, వేదిక తదితర అంశాలపై చిక్కుముడి వీడలేదు. బహ్రెయిన్ వేదికగా జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో ఈవిషయంపై మండలి ఓ నిర్ణయానికి వస్తుందని భావించినా అలాజరగలేదు. దీంతో వచ్చే నెలలో మరోసారి సమావేశమైన తర్వాత ఈ మెగా టోర్నీ ఎక్కడ జరుగుతుందన్న అంశంపై స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ ఈవెంట్ ఆడేందుకు భారత జట్టు పాక్‌కు వెళ్లదని బిసిసిఐ కార్యదర్శి, ఎసిసి అధ్యక్షుడు జైషా వ్యాఖ్యానించగా పాక్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ మాజీ కెప్టెన్ జావేద్ మియాందాద్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. భారత్ మద్దతు తమకేమీ అవసరం లేదని వాళ్లు పాకిస్తాన్‌లో ఆడకపోయినా ఫర్వాలేదని పేర్కొన్నాడు. పాక్ మీడియాతో మాట్లాడుతూ ఇండియా తనకు ఇష్టం వచ్చినట్లు చేసుకోనివ్వండి వాళ్లు వస్తే ఏంటి? రాకపోతే ఏంటి? వాళ్లతో మాకేం పనిలేదు. నిజానికి ఇక్కడ తప్పు బట్టాల్సింది ఐసిసిని. ప్రతి జట్టుకు ఒకే రకమైన నిబంధనలు ఉండాలి కదా. టీమిండియా పటిష్ట జట్టే కావచ్చు. అయినంత మాత్రాన వాళ్లొక్కటే క్రికెట్ ప్రపంచాన్ని నడిపించడం లేదు కదా. ప్రపంచం మొత్తం మీద వాళ్ల మాటే నెగ్గాటంలే కుదరదు. అయినా పాకిస్తాన్‌కు వచ్చి మీరెందుకు ఆడరు? ఒకవేళ ఇక్కడికి వచ్చి ఓడిపోతే ఆ దేశ ప్రజలు సహించరు. అందుకేనా అంటూ కవ్వింపు మాటలు మాట్లాడాడు.

## తండ్రిని మించిన కొడుకు
### డబుల్ సెంచరీ బాదిన విండీస్ క్రికెటర్!



**హైదరాబాద్:** వెస్టిండీస్ యువ ప్లేయర్, దిగ్గజ క్రికెటర్ శివ్ నరేన్ చంద్రపాల్‌తనయుడు తేజ్‌నరేన్ చంద్రపాల్ అరుదైన ఘనతను సాధించాడు. జింబాబ్వేతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో తేజ్‌నరేన్ చంద్రపాల్ డబుల్ సెంచరీతో చెల రేగాడు. తేజ్‌నరేన్‌కు ఇది తొలి డబుల్ సెంచరీ కాగా ఈ ఇన్నింగ్స్‌తో అరుదైన ఘనతఖాతాలో వేసుకున్నాడు. క్రికెట్ చరిత్రలోనే డబుల్ సెంచరీలు బాదిన తండ్రీ కొడుకులుగా ఈ ఇద్దరూ నిలిచారు. క్రికెట్ చరిత్రలోనే ఏ తండ్రీ కొడుకులుకూడా ఈ ఘనతను అందుకోలేదు. భారత్‌కు చెందిన తండ్రికొడుకులు లాలా అమర్నాథ్, మొహిందర్ అమర్నాథ్, విజయ్ మంజ్రేకర్, సంజయ్‌మంజ్రేకర్, ఇఫ్తికార్, మన్సూర్ అలీఖాన్ పటౌడీ టెస్ట్‌ల్లో సెంచరీలు చేసినప్పటికీ తండ్రి కొడుకుల ఇద్దరూ డబుల్ సెంచరీలు చేయడం ఇదే తొలిసారి. అంతేకాకుండా అత్యుత్తమ వ్యక్తిగత స్కోర్ విభాగంలో తేజ్‌నరేన్ తండ్రి శివ్ నరేన్‌ను మించిపోయాడు.

# వాణిజ్యం

## 6,650 ఉద్యోగులకు డెల్ ఉద్వాసన



**ముంబై, ఫిబ్రవరి 6:** టెక్ ఉద్యోగులకు మరో చేదు వార్త. గ్లోబల్ ఆర్థిక మాంద్యం భయాలు, ఆదాయాల క్షీణత పలు టెక్ కంపెనీ వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. దీంతో ఖర్చుల నియంత్రణలో భాగంగా వేలాది ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తాజాగా ఈ జాబితాలో కంప్యూటర్ల సంస్థ డెల్ నిలిచింది. పిసి అమ్మకాలు పడిపోవడంతో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 6,650 ఉద్యోగాలను తొలగించనుంది. ఈ మేరకు కంపెనీ ఉద్యోగులను ఇ-మెయిల్ సమాచారం అందించింది. బ్లూమ్‌బెర్గ్ కథనం ప్రకారం, మొత్తం సిబ్బందిలో 5శాతం ఉద్యోగులను ఉద్వాసన పలుకుతోంది. కంపెనీ మార్కెట్ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోందనీ ఈ అనిశ్చితి భవిష్యత్తులో కూడా కొనసాగుతుందని కో-చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జెఫ్ క్లార్క్ ఉద్యోగులకు తెలిపారు. కొవిడ్ సంక్షోభం తర్వాత, కంప్యూటర్లు ఇతర హార్డ్‌వేర్ ఉత్పత్తుల డిమాండ్ పెరిగినప్పటికీ, 2022 నాల్గవ త్రైమాసికంలో వ్యక్తిగత కంప్యూటర్ షిప్‌మెంట్‌లు బాగా పడిపోయాయని పరిశ్రమ విశ్లేషకులు అంటున్నారు. ప్రధానంగా డెల్ కంపెనీ అమ్మకాలు భారీగా క్షీణించాయని ఐడిసి పేర్కొంది. తొలగింపుల తర్వాత డెల్ ఉద్యోగుల సంఖ్య కనీసం ఆరేళ్లలో కనిష్ఠంగా 1,26,300గా ఉంటుందని బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. కాగా 2021లో ఇదే కాలంతో పోలిస్తే డెల్ తన పర్సనల్ కంప్యూటర్ షిప్‌మెంట్‌లలో 37శాతంతో అతిపెద్ద క్షీణతను నమోదు చేసింది. డెల్ ఆదాయం దాదాపు 55శాతం పిసిల నుంచే వస్తుంది. ప్రఖ్యాత అకౌంటింగ్ సేవల సంస్థ ప్రైస్‌వాటర్‌హౌస్‌కూపర్స్ తన సేవలను భారీగా విస్తరించాలని నిర్ణయించింది. రానున్న 5యేళ్ల కాలంలో 30వేల కోట్ల ఉద్యోగాలను కల్పించాలని నిర్ణయించింది. ప్రస్తుతం కంపెనీ తన ఉద్యోగుల సంఖ్యను 50వేల నుంచి ఈ చర్య ద్వారా 80వేలకు పెంచుకోవాలని చూస్తోంది. అనేక సంవత్సరాలుగా కంపెనీ ఇండియాలో తన వ్యాపారాన్ని క్రమంగా విస్తరిస్తూ పోతోంది.

## భారత్‌లోకి రష్యా ముడిచమురు



**బెంగళూరు, ఫిబ్రవరి 6:** రష్యా నుంచి మన దేశానికి క్రూడాయిల్ దిగుమతులు అంతకంతకూ పెరుగుతున్నాయి. తక్కువ ధరకే లభిస్తుండడంతో భారత్ భారీస్థాయిలో ముడి చమురును కొనుగోలు చేస్తోంది. కొన్ని నెలలుగా ఈ పరిస్థితి కొనసాగుతుండగా, జనవరి నెలలో ఎప్పుడూ లేని స్థాయికి చేరింది. ఒకప్పుడు ఒక శాతం కూడా లేని దిగుమతులు ఇప్పుడు ఏకంగా 28శాతానికి చేరినట్లు ఎనర్జీ కార్గో ట్రాకర్ వోర్టెక్సా వెల్లడించింది. ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు ముందు రష్యా నుంచి మన క్రూడాయిల్ దిగుమతులు కేవలం 0.2శాతం మాత్రమే. ఉక్రెయిన్‌పై దాడి తర్వాత పశ్చిమ దేశాలు ఆ దేశంపై ఆంక్షలు విధించాయి. దీంతో ఆదాయం కోసం ముడి చమురును డిస్కౌంట్ ధరకే ఆ దేశం అందిస్తోంది. దీంతో చైనా, భారత్ ఆ దేశం నుంచి తక్కువ ధరకే క్రూడాయిల్‌ను దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే జనవరిలో రష్యా ముడి చమురు వాటా 28శాతానికి చేరింది. డిసెంబర్‌లో ఈ వాటా 26 శాతంగా ఉంది. రష్యా తర్వాత ఇరాక్ 20శాతం, సౌదీ అరేబియా 17శాతం, అమెరికా 9శాతం, యుఎఇ 8శాతం అత్యధికంగా మన దేశానికి క్రూడాయిల్‌ను ఎగుమతి చేస్తున్నాయి. దేశీయ అవసరాలు తీర్చుకోవడానికి ప్రపంచంలో ఎక్కడి నుంచైనా ముడి చమురును దిగుమతి చేసుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందని ఇండియా ఎనర్జీ వీక్ కార్యక్రమానికి హాజరైన అధికారులు తెలిపారు. ఇరాన్, వెనిజులా మినహాస్తే రష్యా ఆయిల్‌ను దిగుమతి చేసుకున్న విషయంలో భారత్‌పై ఎలాంటి ఆంక్షలూ లేవని పేర్కొన్నారు. మరోవైపు రష్యా ఆయిల్‌పై బ్యారెల్‌కు 60డాలర్ల పరిమితిని జీ7 దేశాలు విధించగా, భారత్ అంతకంటే తక్కువకే కొనుగోలు చేస్తోందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. రష్యా ఆయిల్‌ను చైనా, భారత్ ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నాయి.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, ఫిబ్రవరి 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం ప్రతికూలంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదే ధోరణిలో కొనసాగాయి. దీంతో సెన్సెక్స్‌లో ఐదు సెషన్ల వరుస లాభాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావంచూపాయి. చివరికి సెన్సెక్స్ 334.98 పాయింట్లు క్షీణించి 60,506.90 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 89.45 పాయింట్లు క్షీణించి 17,764.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.72 వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, ఇన్ఫోసిస్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, విప్రో, రిలయన్స్, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ మినహా అదానీ గ్రూప్‌నకు చెందిన మిగిలిన అన్ని షేర్లు క్షీణించాయి.

## రిటైల్ వాహనాల అమ్మకాలు రయ్..రయ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ప్రస్తుత యేడాది జనవరి నెలలో భారత వాహన పరిశ్రమలో మెరుగైన అమ్మకాలు నమోదయ్యాయి. ముఖ్యంగా ప్యాసింజర్, ద్విచక్ర, ట్రాక్టర్ విభాగాల్లో విక్రయాలు గణనీయంగా పుంజుకోవడంతో గత నెలలో 14శాతం వృద్ధి నమోదైనట్లు ఆటోమొబైల్స్ డీలర్స్ అసోసియేషన్స్ (ఫాడా) సోమవారం ప్రకటనలో వెల్లడించింది. 2022, జనవరిలో మొత్తం 16.08 లక్షల యూనిట్లతో పోలిస్తే గత నెలలో మొత్తం 18.27 లక్షల యూనిట్ల విక్రయాలు జరిగాయి. ఇక మొత్తం అమ్మకాల్లో ప్యాసింజర్ వాహనాల విభాగం 22శాతం పెరిగి 3.40 లక్షల యూనిట్లు, ద్విచక్ర వాహనాలు 10శాతం పెరిగి 12.65 లక్షలు,త్రీ-వీలర్ రిటైల్ అమ్మకాలు 59శాతం పెరిగి 65,796 యూనిట్లకు పెరిగాయి. కమర్షియల్ వాహనాల విభాగంలో అమ్మకాలు 16శాతం వృద్ధితో 70,853 యూనిట్లుగా పెరిగాయి. ట్రాక్టర్ అమ్మకాలు గత నెలలో 8శాతం పెరిగి 73,156 యూనిట్లకు చేరాయి. గతేడాది జనరిలో మొత్తం 67,764 యూనిట్ల ట్రాక్టర్లు విక్రయించబడ్డాయి. సమీక్షించిన నెలలో మొత్తం రిటైల్ వాహనాల అమ్మకాలు గతేడాది కంటే ఎక్కువగా నమోదయ్యాయి. అయితే 2020, జనవరికి ముందు కొవిడ్ సమయంతో పోలిస్తే ఇంకా 8 శాతం తక్కువగానే ఉన్నాయని ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా అన్నారు. మెరుగైన డిమాండ్, బుకింగ్‌లు, సానుకూల సరఫరా కారణంగా అమ్మకాలు పుంజుకున్నప్పటికీ, ఎంట్రీ-లెవల్ వాహనాలపై కొంత ప్రభావం ఉందని ఆయన తెలిపారు. ఇక ద్విచక్ర వాహనాల అమ్మకాల్లో ఇంకా ఒత్తిడి ఉందని, కానీ గతేడాది కంటే మెరుగైన అమ్మకాలు కొంత ఉత్సాహాన్నిస్తున్నాయని మనీష్ రాజ్ పేర్కొన్నారు.



## అదానీ డాలర్ బాండ్లకు షాక్

**ముంబై, ఫిబ్రవరి 6:** క్రెడిట్ సూయిస్, సిటీ గ్రూప్ బాటలోనే మరో అంతర్జాతీయ బ్యాంకు అదానీ బాండ్లను అంగీకరించేందుకు విముఖత చూపింది. హిండెన్ బర్గ్ నివేదిక సృష్టిస్తున్న అల్లకల్లోలం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్యాంకు సీనియర్ ఉద్యోగి వెల్లడించారు. బ్రిటన్‌కు చెందిన ప్రఖ్యాత స్టాండర్డ్ చార్టెడ్ బ్యాంకు తాజాగా సంచలన నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం అదానీ గ్రూప్‌కు చెందిన డాలర్ బాండ్లను అంగీకరించడాన్ని నిలిపివేసింది. అయితే ప్రస్తుతం బ్యాంకు తకునకవ ఎక్స్పోజర్ కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. బ్యాంకు అదానీ బాండ్లను కొలెటరల్ సెక్యూరిటీలుగా అంగీకరించడాన్ని నిలిపివేయడం తాత్కాలిక నిర్ణయంగా తెలుస్తోంది. ప్రస్తుతం బ్యాంకు తీసుకున్న ఈ చర్యలు కేవలం రక్షణ చర్యల్ల భాగమని, దీని ద్వారా తమ బ్యాంకుతో పాటు ఖాతాదారుల ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయంగా తెలుస్తోంది. పరిస్థితులు ప్రస్తుతానికి ప్రతికూలంగా ఉండడంతో విదేశీ బాండ్ల ద్వారా ఫండ్స్ సేకరించాలని ఇటీవల అదానీ గ్రూప్ ఆలోచించినప్పటికీ వెనక్కి తగ్గింది. దీనికి ముందు రూ.20వేల కోట్లతో ఎఫ్‌పిఓ నిర్వహించి పూర్తిచేసినప్పటికీ, నైతిక బాధ్యతగా వెనక్కి తీసుకుంటున్నట్లు ఇటీవల అదానీ ఒక విడియో విడుదల చేస్తూ వెల్లడించారు. షేర్లను తాకట్టు పెట్టి తీసుకున్న రుణాల విషయంలో గౌతమ్ అదానీ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే వీటికి సంబంధించి రూ.7000-రూ.8000 కోట్లను ముందుగానే చెల్లించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇది నిజంగా చాలా పెద్ద నిర్ణయంగా చెప్పుకోవచ్చు. రానున్న 30-45 రోజుల్లో షేర్ల తాకట్టు ద్వారా తీసుకున్న అప్పులను సున్నాకు తీసుకురావాలని అదానీ నిర్ణయించినట్లు సమాచారం. రేటింగ్ ఏజెన్సీలతో సహా అదానీ గ్రూప్ కంపెనీల్లోని పెట్టుబడిదారులు, గవర్నెన్స్ కారణాలపై ఒత్తిడి తీవ్రమవుతుందని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో మార్కెట్లో షేర్ల ధరల స్థిరీకరణ, అధిక ఒలటాలిటీని తగ్గించేందుకు అదానీ గ్రూప్ చర్యలు చేపడుతోంది. అయితే ఈ ఒలటాలిటీకి సంబంధించిన వ్యవహారాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు ఇటీవల ఆర్‌బిఐ కూడా వెల్లడించింది. సోమవారం కూడా అదానీ కంపెనీ షేర్లు నష్టాల్లోనే కొనసాగాయి.



## 'దమానీ' 28 లగ్జరీ హౌసింగ్ యూనిట్ల కొనుగోలు

**ముంబై, ఫిబ్రవరి 6:** ప్రముఖ ఇన్వెస్టర్ రాకేష్ ఝున్‌ఝున్ వాలా గురువు డీమార్ట్ వ్యవస్థాపకుడు రాధాకిషన్ దమానీ. ఆయన ఏం చేసినా అందుకు వెనక పెద్ద కారణమే ఉంటుంది. పైగా ఈయన ప్రఖ్యాత స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ కూడా. తాజాగా ముంబైలో దమానీ 28 లగ్జరీ హౌసింగ్ యూనిట్లను కొనుగోలు చేశారు. సమాచారం ప్రకారం ఇది దేశంలోనే అతిపెద్ద ఆస్తి ఒప్పందాల్లో ఒకటిగా నిలుస్తోంది. కొన్ని రోజుల కిందట కేంద్ర ప్రభుత్వం తన వార్షిక బడ్జెట్ ప్రవేశపెడుతూ లాంగ్ టర్మ్ కేపిటల్ గెయిన్స్ టాక్స్ విషయంలో మార్పులను ప్రకటించింది. దీని ప్రకారం ఏప్రిల్ 1 నుంచి లగ్జరీ ప్రాపర్టీల విక్రయం ద్వారా వచ్చే మూలధన ఆదాయాన్ని తిరిగి పెట్టుబడిగా పెట్టేందుకు గరిష్ట పరిమితిని రూ.10 కోట్లకు పరిమితం చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బయటకు వచ్చిన వివరాల ప్రకారం అదానీ కుటుంబసభ్యులతో పాటు కంపెనీల పేరుపై ఈ ప్రాపర్టీలను కొనుగోలు చేసినట్లు తెలిసింది.



ఈ డీల్ ద్వారా 1,82,084 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాను దాదాపుగా రూ.1,238 కోట్లు ఖర్చు చేసి కొనుగోలుచేసినట్లు తెలిసింది. మార్చి 31, 2023 నాటికి ఇలాంటి మరిన్ని డీల్స్ వెలుగులోకి రావొచ్చని రియాల్టీ నిపుణులు అంచనా వేస్తున్నాయి. ఇంతకుముందు కూడా రూ.400 కోట్ల విలువైన 7 ఆస్తులను దమానీ కొనుగోలు చేశారు. దమానీ నిర్వహిస్తున్న రిటైల్ వ్యాపారం డీ-మార్ట్ దేశంలోని 11 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో 11 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో సొంత స్టోర్లను కలిగి ఉంది. దమానీ సొంత ప్రాపర్టీల్లో స్టోర్లను ఏర్పాటు చేస్తుంటారు. ఈ క్రమంలో ఆయన బెంగళూరు, హైదరాబాద్, పుణె, ముంబై వంటి నగరాల్లో రియాల్టీ ప్రాపర్టీలను కూడా కొనుగోలు చేసినట్లు తెలిసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.